
www.jagritiweekly.com
సంపుటి : 76 సంచిక : 49 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి ఆశ్వీయుజ శుద్ధ ద్వాదశి
14-20 అక్టోబర్ 2024
వెల : ₹20/-





# ఇరాన్-ఇజ్రాయెల్ పోరు ముసురుకొస్తున్న ముప్పు

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక



# ‘దేశమే దేవాలయం’

## జాగృతి దీపావళి ప్రత్యేక సంచిక







- ఈ దేశమే వేదభూమి. అందుకే అడుగడుగునా గుడి ఉంది.
- ఏ గుడిని దర్శించినా విశేషాలు గంటల వలె పలుకుతాయి. ఆ విశేషాలనే ఎందరో మహనీయులు విశ్లేషించారు.
- జీర్ణోద్ధరణ ఆవశ్యకత ఏమిటో చెబుతున్నారు కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతీ స్వామి. అమ్మవార్ల కరుణా కటాక్షాల గురించి ఆవిష్కరిస్తున్న బ్రహ్మశ్రీ సామవేదం. గ్రామదేవతల చల్లని దీవెనలను పరిచయం చేస్తున్నారు ఆచార్య కసిరెడ్డి ‘హిందూ దేవస్థానాల మీద ప్రభుత్వ అజమాయిషీ ఎందుకు’ అని నిలదీస్తున్నారు చిలుకూరు బాలాజీ అర్చకులు రంగరాజన్.
- గుడి నిర్మాణ రహస్యాలు అందిస్తున్నారు స్థపతి ఆనందసాయి.
- ప్రతిష్ఠ, దీపం, ప్రసాదం, ఆలయ సంపద, ఆధ్యాత్మిక పర్యాటకం వంటి ఎన్నో అంశాల వ్యాసావళితో వస్తున్నది ఈ దీపావళి జాగృతి.
- ఈ దేశమే ఒక దేవాలయం అని నిరూపిస్తూ ఆ సేతుహిమాచల పర్యంతం ఉన్న ముఖ్య క్షేత్రాలు కూడా
- ఈ ప్రత్యేక సంచికలో కొండ అద్దమందు కొంచెమై ఉన్నట్టు దర్శనమివ్వబోతున్నాయి.
- ఇంకా భండారు సదాశివరావు కథల పోటీ వివరాలు, కార్టూన్లు కూడా అలరించనున్నాయి.

**త్వరపడండి!**

**సంచిక తేదీ : 28 అక్టోబర్ 2024**


అదనపు కాపీల కోసం పాఠకులు, ఏజెంట్లు అక్టోబర్ 16లోగా జాగృతి కార్యాలయానికి 9959997013 నంబరుకు ఫోన్ చేసి లేదా వాట్సప్‌లో సంప్రదించవచ్చు.

**పేజీలు : 250**
**వెల : 125/-**

- ➡ 25 నుంచి 50 కాపీలు ఆర్డరు చేసిన వారికి 30 శాతం
- ➡ 51 నుంచి 99 కాపీలు ఆర్డరు పెట్టుకున్న వారికి 35 శాతం
- ➡ 100, ఆ పైన కాపీలకు 40 శాతం డిస్కౌంట్ లభిస్తుంది.
- ✿ పార్శిల్ ఖర్చులు అదనం

jagritiweekly.com | facebook.com Jagriti Telugu Weekly | youtube.com/@Jagrititv | 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

జాగృతి




# ప్రత్యేక తగ్గింపు

**దీపావళి నుండి సంక్రాంతి వరకు**
**(2024 నవంబర్ 1 నుంచి 2025 జనవరి 15 వరకు)**
**జాగృతి వార్షిక చందాలో రూ.100/-.లు,**
**5 సం॥రాల చందాలో రూ.500/- తగ్గింపు కలదు.**

**త్వరపడండి..**

సంఘ శతాబ్దిలో ఇంటింటా జాగృతి పత్రికను పంపి
హిందుత్వ జాగరణ చేయడం ద్వారా
జాతీయ భావనను బలోపేతం చేద్దాం!
జాగృతి చందాదారులుగా చేర్పించడంలో మనవంతు కృషి చేద్దాం!!

సంవత్సర చందా **రూ. 750/-**
http://payit.cc/S18970

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో
మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే
గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

5 సం.ల చందా **రూ. 3500/-**
http://payit.cc/S18973

రిజిస్టర్డ్ పార్సిల్ ద్వారా
అందుకోవడానికి
పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను
ఉపయోగించాలి.

వెల : రూ.1374/-
(750+624)
https://payit.cc/S32796

**Jagriti Bank A/c details**
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch,
Hyderabad IFSC : UTIB0002157,

వివరాలకు సంప్రదించండి - సర్క్యులేషన్ మేనేజర్ : 040-2756 1453 / 9959997013

jagritiweekly.com facebook.com Jagriti Telugu Weekly youtube.com/@Jagrititv 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - 9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 | సంవత్సర చందా రూ.850

**బ్యాంకు ఖాతా వివరాలు**

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L


– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

అభివృద్ధి, ఐక్యతా మంత్రాలే తమ ప్రచారాస్త్రాలుగా ఎన్నికల బరిలోకి దిగిన భారతీయ జనతా పార్టీ ముచ్చటగా మూడవసారి హరియాణాలో అధికారాన్ని చేజిక్కించుకోగా, జమ్ముకశ్మీర్‌లో 25.66 శాతం ఓట్లతో, 29 స్థానాలతో రెండవ అతిపెద్ద పార్టీగా అవతరించడం ఆహ్వానించదగిన పరిణామం. ముఖ్యంగా తీవ్రవాదులు లక్ష్యంగా చేసుకున్న రెయిసీ నుంచి, ముస్లిం జనాభా అధికంగా ఉన్న కిష్త్వార్ నుంచి బీజేపీ అభ్యర్థులు గెలుపు సాధించడం శుభ పరిణామం, శుభారంభం. హరియాణా విషయానికి వస్తే, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తన ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇచ్చిన 'బటేంగే తో కటేంగే' అన్న నినాదాన్ని అక్కడి ప్రజలు వంటపట్టించుకుని మరొక్కసారి బీజేపీ వెంట నడవాలన్న నిర్ణయంతో ఏకంగా 49 స్థానాలు ఇచ్చి గెలిపించారు. ఎగ్జిట్ పోల్స్ ఓటర్ల నాడిని పట్టడంలో ఎంతగా విఫలమవుతున్నాయో హరి యాణా ఫలితాలు పట్టి చూపుతున్నాయి. ఈసారి బీజేపీ భంగపడి తీరుతుందన్న ఆశతో వీటిని నమ్మి కూచున్న కాంగ్రెసే మరొక్కసారి ఆ అవమానాన్ని ఎదుర్కొన వలసి వచ్చింది.

ఈ సరళులను, ఫలితాలను జీర్ణం చేసుకోలేక కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ వంటి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమిషన్‌పై చేస్తున్న ఆరోపణలు విని ప్రజలు నవ్వుకుంటున్నారు. కాంగ్రెస్ ఇంతగా వేదన చెందడం వెనుక కారణం లేకపోలేదు. హరియాణాకు సంబంధించి చేపట్టిన ప్రతి ఎగ్జిట్ పోలూ కాంగ్రెస్ పార్టీకి 44 నుంచి 62 స్థానాల వరకూ వస్తాయని, బీజేపీ 19 నుంచి 32 స్థానాలకు పరిమితం అవుతుందని జోస్యం చెప్పాయి. అందులో కాంగ్రెస్‌కు అనుకూలురు, సామాజిక కార్యకర్తలుగా చెప్పుకునే యోగేంద్ర యాదవ్ వంటివారు అయితే, హరియాణాలో కాంగ్రెస్ సునామీలా ఉవ్వెత్తున ఎగసి వస్తుందంటూ ప్రకటించి పాపం శతాధిక సంవత్సరాల పార్టీని నట్టేట ముంచినట్టు కనిపిస్తోంది. అంతర్గత కుమ్ములాటలను పరిగణనలోకి తీసుకోకుండా వాస్తవ దృష్టిని కోల్పోయి ఎగ్జిట్ పోల్ ఫలితాలను గుడ్డిగా నమ్మకపోయి ఉండి ఉంటే, జైరామ్ రమేష్ వంటి సీనియర్ నాయకులు ఇవాళ అంత అక్కసు వెళ్లగక్కవలసిన ఆవశ్యకత ఉండేది కాదు. అంతేనా?

**శాలివాహన 1946 శ్రీ క్రోధి ఆశ్వీయుజ శుద్ధ ద్వాదశి**

## లోపలి పేజీలలో...




6లో

ముఖపత్ర కథనం

ఇరాన్-ఇజ్రాయెల్ పోరు
**ముసురుకొస్తున్న ముప్పు**

కథ
**కృష్ణపక్షం**
– జొన్నలగడ్డ రామలక్ష్మి
20లో



కథ
**అగ్నిపథం**
– హైమాభార్గవ్
40లో



# జాగృతి

## సంపాదకీయం

ఎప్పుడూ దళితులకు, బలహీనవర్గాలకూ అన్యాయం జరుగుతోందంటూ గొంతు చించుకునే కాంగ్రెస్ పార్టీ–దళిత నేత కుమారి శెల్జాను కీలక సమయంలో పక్కన పెట్టడమే వారి పతనానికి కారణమైందనే విశ్లేషకులు చెబుతున్నారు. చెప్పేటందుకే నీతులు అంటే సాధ్యం కాదన్నదే హరియాణా తీర్పు.

జమ్ముకశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హోదాను ఇచ్చే ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత జరిగిన ఈ అసెంబ్లీ ఎన్నికలలో ఫలితాలు అత్యంత కీలకమే. ఎందుకంటే, ఎటువంటి బాయ్‌కాట్ పిలుపులు, బెదిరింపులూ లేకుండా ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా ఎన్నికలలో పాల్గొని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ప్రత్యేక హోదాను

# అభివృద్ధి మంత్రంతో ముందడుగు

రద్దు చేసిన తర్వాత బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఐదేళ్లలో గత ఏడు దశాబ్దాల కన్నా ఎక్కువ అభివృద్ధి పనులను అక్కడ చేపట్టింది. ఆ ప్రాంతంలో గతంలో ఎన్నడూ లేనన్ని సౌకర్యాలను కల్పించడమే కాదు, ఎటువంటి వివక్షా లేకుండా అన్ని పథకాలనూ అమలు చేస్తూ, వారిని కలుపుకుపోతూ వారు కూడా భారత్‌లో భాగమేనన్న భావనను కల్పించడంలో కొంతమేరకు సఫలమైంది. లోయలో కమల వికాసం లేని లోటు కనిపించక మానదు.

అయినప్పటికీ, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ కశ్మీర్ లోయను వేర్పాటు వాదమన్న అంధకారంలో ఉంచిన అబ్దుల్లాలకు చెందిన నేషనల్ కాన్ఫరెన్స్‌ను ప్రజలు ఎంచుకున్నారంటే అక్కడ ముస్లింల మానసిక స్థితిలో పెద్దగా మార్పు లేదన్న విషయం స్పష్టమవుతోంది. "ఇస్లాంలో సౌభ్రాతృత్వం అన్నది సార్వత్రిక సోదరభావం కాదు. కేవలం ముస్లింల పట్ల ముస్లింలకు ఉండే భావన మాత్రమే. వారి మధ్య సోదరభావం అన్న ప్రయోజనం ఆ కార్పొరేషన్‌లోని వారికి మాత్రమే పరిమితం. ఒక ముస్లిం తాను నివసిస్తున్న దేశం పట్ల విధేయంగా ఉండడు, తన విశ్వాసానికే విధేయుడు. మరొక మాటలో చెప్పాలంటే, ఒక నిజమైన ముస్లిం భారతదేశాన్ని తన మాతృదేశంగా భావించేందుకు ఇస్లాం అనుమతించదు," అంటూ అంబేద్కర్ అన్న మాటలను కశ్మీర్‌లోని ఇస్లామిస్టులు నిజం చేస్తున్నారనే భావన కలగడం సహజమే. ఇక కాంగ్రెస్ పార్టీ విషయం చెప్పనే అవసరం లేదు. విభజనను మినహా ఐక్యతను ఎన్నడూ కోరుకోని కాంగ్రెస్, దాని అధినాయకుడు రాహుల్ గాంధీ తమ ముందు తరాలవారిలానే వేర్పాటువాదాన్ని సమర్థించే నేషనల్ కాన్ఫరెన్స్‌కు మద్దతు పలికి, తాము కూడా పది సీట్లు సంపాదించుకోవాలని భావించారు. కానీ, కశ్మీరీలు పూర్తిగా నమ్మకపోవడంతో ఆ పార్టీ ఏకసంఖ్యతో సరిపెట్టు కోవలసి వచ్చింది. అంతకన్నా విచిత్రమైన విషయం, మెహబూబా ముఫ్తీ నాయకత్వంలోని పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ (పీడీపీ) మూడు స్థానాలతో సరిపెట్టుకోవలసి వచ్చింది. పీడీపీ అధినేత్రి కుమార్తె ఇల్తిజా ముఫ్తీ కూడా ఓటమిపాలు కావడం ఆ పార్టీ దుస్థితిని పట్టి చూపుతోంది. అంతకన్నా దారుణమైన విషయం, దాని ఓట్ల శాతం సుమారు 9 శాతానికి పడిపోవడం.

ఏమైనా, హిందుత్వ పార్టీగా ముద్రవేసి, బూచిగా చూపించినా, బీజేపీ 25 శాతానికి పైగా ఓట్లు సాధించిందంటే, సాధారణ విషయం కాదు. ఇంత మతపరమైన వైరుధ్యాల మధ్యన కూడా కేవలం తన అభివృద్ధి ప్రక్రియ ఫలితంగా బీజేపీ సాధించిన ఈ ఓట్ల శాతం అపురూపమైంది. కశ్మీర్ లోయ ప్రాంతంలో కన్నా, జమ్ము ప్రాంతంలో బీజేపీ మంచి ఫలితాలను సాధి ంచింది. ఏమైనప్పటికీ, జమ్ము కశ్మీర్ రాష్ట్ర భవిష్యత్తుకు సూచికగా ఈ ఎన్నికల ఫలితాలు ఉండనున్నాయి. కానీ, గతంలోలా వేర్పాటువాదాన్ని పెంచి పోషించే అవకాశాలు స్వల్పంగానే అయినా, ఉంటాయన్నది నిర్వివాదం. ★

14 అక్టోబర్ 2024, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్

**పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటన కర్తలకు విన్నపం**

జాగృతి దీపావళి ప్రత్యేక సంచిక – 2024, అక్టోబర్ 28న వెలువడుతుంది. కాబట్టి 21-27 నవంబర్ సంచిక వెలువడదు. పునర్దర్శనం దీపావళి సంచికతోనే..

– అసోసియేట్ ఎడిటర్


ధర్'హాసం





విలువలకు వలువలూడ్చి.. (తెలంగాణ) – 12
రాష్ట్రంలో రైల్వే వసతుల మెరుగుకు... (ఆంధ్రప్రదేశ్) – 14
శబ్ద కాలుష్యంలోనూ వివక్షేనా! (జాతీయం) – 16
రాణి దుర్గావతి – నారీశక్తికి ప్రతీక (ప్రత్యేకవ్యాసం) – 26
సోదరీ! నివేదితా! (మహిళ) – 28
కుక్కల బండి (కథ) – ఆర్. పుల్లాచారి – 30
హిందూ ఐక్యతే ఆయుధం (పిడికిలి) – 34
భారతీయ జ్ఞానసంపద మానవాళికి ఆదర్శం (గోష్ఠి) – 39
భారత మహిళలకు ప్రపంచ కప్ చిక్కేనా? (క్రీడ) – 43
రొటీన్ ఫార్ములా స్టోరీతో సాగిన విశ్వం (సినిమా) – 50

పశ్చిమాసియాలో ఎంతో కాలంగా రాజుకుంటున్న అగ్ని ఇప్పుడు భగ్గుమ నడంతో ప్రపంచం ఉలిక్కిపడింది. ఒకవైపు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఏర్పడుతున్న దుష్పరిణామాలకు తోడుగా, కొత్త దిశలో మరొక ప్రాంతం యుద్ధ క్షేత్రంగా మారుతుందేమోనన్న భయంతో వణుకుతోంది. సెప్టెంబర్ 27వ తేదీన భూమిలో 14 అంతస్తుల కింద దాక్కున్న హిజ్బుల్లా అధిపతి హస్సన్ నస్రల్లాను బంకర్ బస్టర్ బాంబులను ఉపయోగించి, ఇజ్రాయెల్ హతం చేయడంతో ప్రపంచం నిర్ఘాంతపోయింది.దశాబ్దాల అనంతరం ఇంత తీవ్రమైన అనుభ వాన్ని పశ్చిమాసియా ఎదుర్కొంటోంది. హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసి ఏడాది పూర్తి కావ స్తున్న తరుణంలో హమాస్‌పై, దానికి మద్దతుగా ఉన్న హిజ్బుల్లాపై దాడులతో ప్రారంభమైన ఈ ఘర్షణ ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య అధికారికంగా పోరుగా మారుతున్న తరుణంలో వారి మధ్య సంధి చేసేందుకు ఎవరున్నారని ప్రపంచం వెతుకుతోంది. అన్ని దేశాలతోనూ స్నేహ సంబంధాలు కొనసాగిస్తూ, నిక్కచ్చిగా ఉంటున్న భారతదేశం ఆ పాత్రను పోషించగలదని ఆశిస్తోంది. కానీ, భారత్‌కు అటు ఇరాన్, ఇటు ఇజ్రాయెల్ ఇద్దరూ వ్యూహాత్మకంగా మంచి మిత్రులు. అంతకుమించి, తలపెట్టిన అంతర్జాతీయ వాణిజ్య కారిడార్‌ల అభివృద్ధిలో ఎవరినీ దూరం చేసుకోవడానికి లేని పరిస్థితి. అందుకే, నస్రల్లా మరణంపై వ్యాఖ్యానించేందుకు భారత్ తిరస్కరించింది.



# ఇరాన్-ఇజ్రాయెల్ పోరు

# ముసురుకొస్తున్న ముప్పు

చైనా బెల్ట్ అండ్ రోడ్ చొరవకు ప్రత్యామ్నాయంగా పశ్చిమాసియా మీదుగా యూరోప్ వరకూ తలపెట్టిన వాణిజ్య కారిడార్‌లు (ఐఎన్ఎస్‌టిసి, ఐఎంఇసి) పశ్చిమాసియా ప్రాంతం నుంచే పయని స్తాయి. ఈ ప్రాంతం మొత్తానికే మేలు చేయగల ఈ కారిడార్‌ల నిర్మాణంలో భారత్ కూడా కీలకపాత్ర పోషిస్తోంది. అందుకే ఈ సందర్భంలో భారత్ దౌత్య పరంగా తప్పించుకొని తిరగకపోయినా, 'తానొవ్వక, ఇతరుల నొప్పింపక' అన్న చందంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంటుంది. ఏ మాత్రం తప్పటడుగు వేసినా అది దౌత్యపరమైన విస్ఫోటనానికి దారి తీయడమే కాదు, ఆర్థిక స్థిరత్వం దెబ్బతినడంతో పాటుగా అంతర్జాతీయ స్నేహాలు డోలాయమానంగా మారతాయి. ఇటీవలే ఐక్యరాజ్య సమితి సమావేశంలో ఇజ్రాయెల్ అధ్యక్షుడు రెండు మ్యాపులను చూపి, ఒకటి వరం, మరొకటి శాపం అంటూ వ్యాఖ్యానించారు. వరం అని చూపిన మ్యాపులో వాణిజ్య కారిడార్లతో, భారత్, సౌదీ అరేబియా వంటి దేశాలు ఉండగా, శాపంగా చూపిన మ్యాపులో ఇస్లామిస్టు తీవ్రవాదులు అధికంగా ఉన్న ఇరాన్, ఇరాక్, సిరియా, యెమన్‌లతో కూడిన ప్రాంతాన్ని చూపారు. అలా చూపడం ద్వారా, ఆయన ప్రపంచానికి భవిష్యత్తును చూపారు. ఇక్కడ పెద్దగా వెలుగులోకి రాని ముఖ్య విషయం ఏమిటంటే, ఈ మ్యాపులో గాజా ప్రాంతాన్ని ఇజ్రాయెల్‌లో భాగంగా చూపడం.

### కాల్పుల విరమణ సాధ్యమేనా?

దాడులు శ్రుతిమించుతున్న తరుణంలో పూర్తి కాల్పుల విరమణ జరగాలని భారత్ కోరింది. కానీ, ఈ భారీ దాడులు, ప్రతిదాడుల కారణంగా పశ్చిమాసియాలో ప్రస్తుతానికి కాల్పుల విరమణను సాధించడం దాదాపుగా అసాధ్యంలా కనిపిస్తోంది. ఈ ప్రాంతంలో తీవ్రవాదాన్ని అణచివేసేందుకు ఇజ్రాయెల్ సెప్టెంబర్ 27న లెబనాన్‌లో దాక్కున్న హిజ్బుల్లా అధిపతి హస్సన్ నస్రల్లాను, మరురోజే నూతన అధిపతిగా నియమితుడైన కొద్ది గంటల్లోనే హస్సన్ ఖలీల్ యాసన్‌ను అంతమొందించింది. అలాగే, ఒకటవ తేదీన నియమితుడైన హసన్ సఫియుద్దీన్‌ను రెండురోజుల్లోనే అంతమొందించిన తీరు గమనించిన వారెవరికైనా, ఇజ్రాయెల్ ఎవరు ఆపినా ఆగేలా లేదనే విషయం తెలుస్తుంది. నిజానికి వీటికి ఇరాన్ తక్షణమే స్పందించకపోవడం పలు దేశాలను ఆశ్చర్యంలో ముంచెత్తింది. కానీ ప్రస్తుతం అది ప్రత్యక్షంగా దాడి చేస్తున్న తీరు ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలను పెంచడమే కాకుండా, విస్తృతమైన ప్రాంతీయ సంక్షోభానికి నాంది పలికే అవకాశం కనిపిస్తోంది.

ఇప్పటికే, పెరుగుతున్న అంతరాలు, విభేదాలతో పశ్చిమాసియా కుంగుతోంది. హింసా వలయానికి ఆజ్యం పోసే అంశంగా గాజా సంఘర్షణ నాటి నుంచి ఆ ప్రాంతం అట్టుడుకుతోంది. ముఖ్యంగా, గతంలో ఎన్నడూ లేని స్థాయిలో ఇరాన్ సైనిక సామర్థ్యాలను, అణు లక్ష్యాలను పెంపొందించుకోవడంతో ప్రస్తుత పరిస్థితి గతంలోకన్నా సంక్లిష్టంగా మారనుంది. ఈ క్రమంలో, ఇరు పక్షాలలో ఏ ఒక్కరి చేతైనాకాల్పుల విరమణ చేయించడం అన్నది అంత తేలికైన విషయం కాదు.

### తీవ్రవాదులను నిర్మూలించేందుకు పోరాటం

యూదు రాజ్యమైన ఇజ్రాయెల్‌ను ధ్వంసం చేసే వరకూ ఇస్లాంకు విముక్తి లేదన్న మూఢ నమ్మకమున్న నేపథ్యంలో అందుకు కంకణం కట్టుకున్న తీవ్రవాద సంస్థలు హమాస్, పాలెస్తీనియన్ ఇస్లామిక్ జిహాద్, పాపులర్ ఫ్రంట్ ఫర్ ది లిబరేషన్ ఆఫ్ పాలెస్తీన్, హెజ్బుల్లా సహా అనేక చిన్నా పొన్నా గ్రూపులతో ఇజ్రాయెల్ చేస్తున్న పోరాటంలో భాగంగా మొస్సాద్ చేపడుతున్న కార్యకలాపాలు కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. పేజర్లు, వాకీ టాకీలు సహా అనేక ఎలక్ట్రానిక్ పరికరాల పేలుళ్లకు శ్రీకారం చుట్టకముందే, 2010లో అమెరికా, ఇజ్రాయెల్ కలిసి సృష్టించాయని భావిస్తున్న స్టక్స్‌నెట్ కంప్యూటర్ వైరస్ ఇరాన్ అణు సెంట్రిఫ్యూజ్ (పరాజ్ముఖి)లను ఆటంక పరిచి, విధ్వంసం చేసింది.

అంతేకాదు, హిజ్బుల్లా, ఇరాన్ నిఘావర్గాల్లోకి తమ వేగులను ప్రవేశపెట్టి, వారి రహస్యాలన్నింటినీ తన గుప్పిట్లో పెట్టుకుంది. కనుకనే, ప్రస్తుతం

డి. అరుణ



లెబనాన్ వ్యాప్తంగా ఉన్న హిజ్బుల్లా నాయకులను, ఆయుధాగారాలను ఈగలను ఏరివేసినట్టు ఏరేస్తోంది. తమ దేశంపైకి ఇరాన్ క్షిపణులను పంపుతున్నా, ఏకోన్ముఖంగా పని చేస్తున్న ఇజ్రాయెలీ రక్షణ దళాలు లెబనాన్‌లో హిజ్బుల్లాను లక్ష్యం చేసుకున్నాయి. ఏ మాత్రం విరామం లేకుండా తాను పెంచి పోషించిన తీవ్రవాదులను ఇజ్రాయెల్ ఏరివేస్తుండడంతో ఇరాన్ ప్రతిస్పందించక తప్పడం లేదు. ఈ దాడుల దెబ్బతో ఒకరి తర్వాత ఒకరుగా హిజ్బుల్లా నాయకులు ఒరిగిపోతుండడంతో, ప్రస్తుతం దానికి నాయకత్వం వహించేందుకు ముందుకు రావడం లేదని వార్తలు వస్తున్నాయి.

## వాణిజ్య కారిడార్ల పై యుద్ధ ప్రభావం


ఈ సంక్షోభం భారతదేశ కీలక వాణిజ్య మార్గాలకు ముప్పు కానుంది. భారతీయ ఎగుమతులకు, ముఖ్యంగా యూరోప్ దేశాలకు చేసే ఎగుమతులకు ఒక కీలకమైన ట్రాన్సిట్ (రవాణా) కేంద్రం పశ్చిమాసియా ప్రాంతం. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న కారణంగా, కీలకమైన స్ట్రెయిట్ ఆఫ్ హర్మూజ్ (హర్మూజ్ జల సంధి) వంటి సముద్ర మార్గాలలో అవాంతరాలు ఏర్పడే అవకాశం ఉంది. ఈ జలమార్గం ప్రపంచానికి సంబంధించి 20 శాతం పెట్రోలియం రవాణాను నిర్వహిస్తోంది. ప్రత్యామ్నాయంగా ఇంధనాన్ని రష్యా నుంచి కొనుగోలు చేద్దామనుకున్నా, ముడి చమురు దిగుమతుల కోసం ఈ ప్రాంతంపై భారీగా ఆధారపడిన భారత్‌కు ఇది కీలక సమస్య కానుంది. ఈ సంఘర్షణ కారణంగా ఏదైనా అడ్డంకి ఏర్పడితే, అది సరఫరాల లోటును పెంచుతుంది. కనుక, ఈ ప్రాంతంలో సుదీర్ఘకాలిక ఘర్షణలు అన్నవి వాణిజ్యానికి ఆటంకాలను కల్పించడమే కాదు, భారతీయ ఎగుమతిదారులు జాప్యాలను, పెరిగిన వ్యయాలను ఎదుర్కోవలసి వస్తుంది. పెరిగే షిప్పింగ్ వ్యయాలు, సరఫరా లంకెలలో అవాంతరాలు భారతీయ వాణిజ్య సమతుల్యతను ప్రభావితం చేసి, అసలే సున్నితంగా ఉన్న ప్రపంచ ఆర్థిక వాతావరణాన్ని మరింతగా




అస్థిరం చేస్తుందని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. ఇప్పటికే సరుకు రవాణాకంటైనర్ ధరలు పెరగడంతో అసలే అస్థిరంగా ఉన్న అంతర్జాతీయ మార్కెట్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న వ్యాపారాలపై భారం పెడుతోంది.

**పశ్చిమాసియాలో భారత్ ప్రభావంపై నీడలు?**

ఈ పరిస్థితుల్లో మధ్య ఆసియా ప్రాంతంలో ప్రభావం పెంచుకోవాలని ఆశిస్తున్న భారత్ ఆశయాలను ఈ పరిస్థితి భగ్నం చేసే అవకాశం ఉంది. ఈ సుసంపన్నమైన వనరులు కలిగిన ప్రాంతంలో తన వాణిజ్య, ఆర్థిక ప్రభావాన్ని పెంచుకోవాలన్న కృషికి ఈ అస్థిరత అడ్డంకిగా మారనుంది. ఆర్థిక అస్థిరత, మందగించిన ప్రపంచ ఆర్థికరంగం కారణంగా అంతర్జాతీయ డిమాండ్ తగ్గి ఇప్పటికే సవాళ్లను ఎదుర్కొంటున్న చిన్న, మధ్య తరహా వ్యాపారసంస్థలు నడిపే భారతీయ ఎగుమతిదారులు మరిన్ని చిక్కులను ఎదుర్కోనున్నారు.



నస్రల్లాను మట్టుపెట్టిన ప్రదేశం
ఇన్‌సెట్‌లో హెజ్బొల్ నేత

అటు ఇరాన్‌తోనూ, ఇటు ఇజ్రాయెల్‌తోనూ, వ్యూహాత్మక సంబంధాలను పెంపొందించుకున్న నేపథ్యంలో భారత్ దౌత్యపరంగా ఒక సున్నితమైన స్థితిలో ఉంది. ఆ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలను కొనసాగాలన్న వైఖరితో భారత్ ఎంతో ఆచితూచి అడుగులు వేస్తూ రెండు దేశాలతోనూ సంబంధాలను నెరపాలి. భారత విదేశాంగ విధానం ముందు చూపుతో, భారతీయ ఆర్థిక వ్యవస్థను పరిరక్షించేలా ఉండటం కీలకం. ఒక్క 2023లోనే ఇజ్రాయెల్‌తో నిర్వహిస్తున్న వాణిజ్యం ఇరు దేశాల మధ్య లోతైన ఆర్థిక సంబంధాలను పట్టి చూపింది. ఇక పశ్చిమాసియాలో అస్థిరత కారణంగా ఏర్పడే విస్తృతమైన పరిణామాలు ఇంధనం, వాణిజ్యం ఆవల ఉంటాయి. ప్రాంతీయ సంక్షోభాలు అంతర్జాతీయ శాంతికి ముప్పుగా పరిణమిస్తాయి. భారత్ విషయానికి వస్తే, ఈ ప్రాంతంలో స్థిరత్వాన్ని కొనసాగించడం అన్నది ఆర్థిక ప్రయోజనాల కోసమే కాదు, జాతీయ భద్రత కోసం కూడా అత్యవసరం.

**యుద్ధ కారణంగా భారత ఆర్థిక స్థిరత్వం దెబ్బతింటుందా?**

భారతదేశ ఆర్థిక స్థిరత్వం పశ్చిమాసియాపై అధికంగా ఆధారపడి ఉందని విశ్లేషకులు చెప్తున్నారు. ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతూ ఈ ప్రాంతంలో సంక్షోభం కొనసాగుతున్న నేపథ్యంలో భారత్‌కు ఇబ్బందులు వస్తాయి. ఎందుకంటే, భారత్ తన అవసరాల కోసం ముడి చమురులో అధిక శాతం ఈ ప్రాంతం నుంచే దిగుమతి చేసుకుంటోంది. కనుక, ఆ చమురు దిగుమతులకు ఏ మాత్రం ఆటంకం ఏర్పడినా భారతీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం పడుతుంది. దిగుమతులలో ఏ మాత్రం అవరోధాలు ఏర్పడినా పెరిగే చమురు ధరలు ప్రభుత్వ వనరులపై భారం వేయడమే కాదు ద్రవ్యోల్బణానికి దారి తీసి, కోట్లాది మంది జీవన వ్యయాలను పెంచడంతో పాటుగా ఆర్థిక వృద్ధిని మందగింప చేస్తుంది.

**భౌగోళిక రాజకీయ సవాళ్లు**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో కీలకమైన ఇంధన భద్రత, రక్షణ భాగస్వామ్యాలు, ప్రాంతీయ స్థిరత్వానికి అది ముప్పుగా పరిణమించే అవకాశం ఉంది. భారత్ ప్రస్తుతం ఇజ్రాయెల్, ఇరాన్‌తో గల చారిత్రిక సంబంధాల కారణంగా సున్నితమైన స్థితిలో ఉంది. ఒకవైపు ఇజ్రాయెల్ అత్యాధునిక సైనిక సాంకేతికత, సైబర్‌భద్రతా నైపుణ్యాన్ని సరఫరా చేయడమే కాక, నిఘా సహకారం అందిస్తూ కీలకమైన రక్షణ భాగస్వామిగా అవతరిస్తోంది. మరోవైపు, భారత ఇంధన అవసరాలను తీర్చడంలో ఇరాన్ అనివార్యమైనది కావడమే కాదు, మధ్య ఆసియాలో వాణిజ్యానికి, వ్యూహాత్మక ప్రభావానికి ప్రధాన ద్వారంగా నిలవనున్న అక్కడి చాబహార్ రేవును భారత్ అభివృద్ధి చేస్తోంది. ఈ క్రమంలో ఇరు దేశాలలో ఎవరినీ దూరం చేసుకోకుండా సంబంధాలను కొనసాగించాల్సి ఉంటుంది.

**భారత్‌పై ఇతర ప్రభావాలు**

మధ్య ప్రాచ్యంలో ఈ సంఘర్షణ కారణంగా ఏర్పడిన విస్తృతమైన అస్థిరత భారత విదేశాంగ విధానాన్ని మరింత సంక్లిష్టం చేయనుంది. ఈ అశాంతి దీర్ఘ కాలం కొనసాగితే అది భారత్, దాని పొరుగు దేశాలపై ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా, చెప్పుకోదగిన సంఖ్యలో ముస్లిం జనాభా కలిగిన భారత్‌లో మతపరమైన ఉద్రిక్తతలు పెరగడమే కాదు, పొరుగు ప్రాంతాలు కూడా అస్థిరం అవుతాయి. అదనంగా, పశ్చిమాసియా ప్రాంతంలో, ముఖ్యంగా గల్ఫ్ రాజ్యాలలో పనిచేస్తూ జీవిస్తున్న భారతీయ సంతతి రక్షణ అన్నది ఆందోళనగా మారుతుంది. ఎందుకంటే, వారిని అక్కడి నుంచి వెనక్కి తీసుకువచ్చేందుకు ఆకస్మిక, అత్యవసర ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరాన్ని కల్పిస్తాయి.

వీటితో పాటుగా, ప్రపంచ శక్తుల బహిర్గత ఒత్తిడిని భారత్ ఎదుర్కోవలసి వస్తుంది. యునైటెడ్ స్టేట్స్‌కు వ్యూహాత్మక భాగస్వామిగా, ఇజ్రాయెల్‌కు మిత్ర దేశంగా ఉన్న భారత్ పాశ్చాత్య ప్రయోజనాలకు అనుగుణంగా ఉండాలని వారు ఆశించే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా, ఈ ప్రాంతంలో వాటాలు కలిగిన రష్యా, చైనాలు మాత్రం భారత్ మరింత తటస్థ లేదా ప్రత్యామ్నాయ వైఖరి అవలంబించాలని కోరే అవకాశం ఉంది.

**పశ్చిమాసియాలో దేశాలు ఎలా స్పందిస్తున్నాయి?**

ఇజ్రాయెల్‌ను ఎలా అయినా కట్టడి చేయాలన్న పట్టుదలతో ఆ దేశం చుట్టూ అనేక తీవ్రవాద గ్రూపులను ఇరాన్ ప్రోత్సహిస్తూ వచ్చింది. నలువైపుల నుంచీ 'యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్' (నిరోధక అక్షం) పేరిట ఏర్పడిన ఈ గ్రూపులను ఇరాన్ దశాబ్దాల తరబడి ఓపికగా నిర్మిస్తూ వచ్చింది. వీరి ప్రకారం, హిజ్బుల్లాపై కానీ, హౌతీలపై కానీ, ఇరాకీ తీవ్రవాదులు, హమాస్, సిరియా లేదా స్వయంగా ఇరాన్– ఇలా వీరిలో ఎవరి పైనా దాడి జరిగినా, మిగిలిన వారంతా అది తమపై జరిగినట్టుగా భావించి, స్పందించాలి.

పశ్చిమ ఆసియాలో ఉన్న దేశాలలో మెజారిటీ ముస్లిం దేశాలే. ఈ నేపథ్యంలో ఏ దేశం ఎవరిని సమర్థిస్తోందనే సందేహం రావడం సహజమే. గత ఏడాది అక్టోబర్ 7న హమాస్– ఇజ్రాయెల్ మధ్య ప్రారంభమైన పోరు క్రమంలో ముందెన్నడూ లేని విధంగా ఇరాన్ ప్రత్యక్షంగా ఇజ్రాయెల్ పై దాడులు చేసి తన శక్తిని ప్రదర్శించింది. ఇక తుర్కీ, పాలస్తీనియన్లను సమర్థిస్తూ ఇజ్రాయెల్‌పై విమర్శల వర్షం కురిపించింది. ఇరాన్ దాడులకు యెమన్‌లోని హౌతీ, లెబనాన్‌లోని హిజ్బుల్లా, సిరియాలో సైన్యం

నుంచి కొంత మద్దతు లభించగా, ఇజ్రాయెల్‌కు దాని పాశ్చాత్య మిత్రదేశాలు (అమెరికా, యుకె, ఫ్రాన్స్)తో పాటుగా పొరుగు అరబ్ దేశాలైన జోర్డాన్, సౌదీ అరేబియా, యుఎఇ మద్దతు లభిస్తోంది. ఈ ప్రాంతంలో ఒక్కొక్క ఇస్లామిక్ దేశానిదీ ఒక్కొక్క కథ. ప్రాథమికంగా ఇస్లామిక్ దేశాలు, ఇస్లాం సమర్థకులూ అయినప్పటికీ, మారుతున్న ప్రపంచ సమీకరణాలలో తమ వైఖరిని మార్చుకుంటున్నట్టు కనిపించేందుకు తిప్పలు పడుతున్నాయి.

ఈ నేపథ్యంలోనే సౌదీ అరేబియా యువరాజు సల్మాన్ తాము ఎవరి పక్షమూ కాదని, తాము తమ పక్షమేనంటూ ప్రకటించాల్సి వచ్చింది. ఇస్లాం పుట్టిన దేశమైన సౌదీ అరేబియాకు ఇంతటి తటస్థమైన దౌత్య విధానాన్ని పాటించడం చాలా కఠినమైన విషయమే. ఇటీవలి కాలంలో అతివాద ఇస్లాంను అదుపు చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్న ఆ దేశ యువరాజు సల్మాన్ ఇజ్రాయెల్ ఏక పక్ష దాడులను ఖండించి, తక్షణమే కాల్పుల విరమణ చేయాలని పిలుపునివ్వడం బహుశ తన దేశ ప్రజలను సంతృప్తిపరచడానికి కావచ్చు.

ఇక, చిన్నదేశమే అయినప్పటికీ, ఇజ్రాయెల్– హమాస్ మధ్య మధ్యవర్తిత్వం చేయడంలో కతార్ చురుకైన పాత్ర పోషించింది. గత ఏడాది నవంబర్‌లో హమాస్ బందీలుగా ఉంచుకున్న ఇజ్రాయెలీలను విడిపించడంతో చిన్న విజయాన్ని సాధించింది. అయితే, అదే కతార్ హమాస్ నాయకుడు ఇస్మాయిల్ హనియేకు ఆశ్రయాన్ని ఇవ్వడమే కాక ఇజ్రాయెల్‌కు ఏ మాత్రం రుచించని ఇరాన్‌తో సౌహార్ద్ర సంబంధాలు సాగిస్తోంది. అదే సమయంలో ఈ ప్రాంతంలో అతిపెద్ద అమెరికా సైనిక శిబిరాన్ని అది కలిగి ఉంది.

జోర్డాన్ విషయానికి వస్తే, ఒకవైపు గాజాకు సహాయాన్ని పంపుతూనే, మరోవైపు ఇజ్రాయెల్‌తో దౌత్యపరమైన సంబంధాలు నిర్వహిస్తోంది. ఇజ్రాయెల్‌తో అది 1994లో శాంతి ఒప్పందంపై సంతకం చేసింది. ఆ క్రమంలోనే గత ఏప్రిల్‌లో ఇజ్రాయెల్‌పైకి ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను మధ్యలో అడ్డుకో వడంలో జోర్డాన్ కీలక పాత్ర పోషించింది. అమెరికా స్థావరాన్ని కలిగి ఉన్నందున అది ఇరాన్ నుంచి దాడులను ఎదుర్కోవలసి వచ్చింది. అటు అమెరికాతోనూ, ఇటు ఇరాన్‌తోనూ సంబంధాలు ఉండడంతో ఇది కూడా సౌదీ అరేబియాలాగా రాజకీయంగా ఆచితూచి అడుగులు వేసి మాట్లాడవలసి వస్తోంది.

కాగా, 1979లో చారిత్రిక శాంతి ఒప్పందంపై సంతకాలు చేసిన తరువాత ఇరుగుపొరుగు దేశాలైన ఈజిప్ట్, ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు ఇంతగా దెబ్బతినలేదేమో. ఈ ఘర్షణలో ఈజిప్ట్ బహిరం గంగా ఏ పక్షాన్నీ సమర్థించక పోయినా, ఈ ఏడాది




మే6 వ తేదీన గాజా– ఈజిప్టుల మధ్య గల కీలక రఫా సరిహద్దు క్రాసింగ్‌పై ఇజ్రాయెలీ దళాలు పూర్తి నియంత్రణను స్వాధీనం చేసుకున్నప్పటి నుంచీ వారి మధ్య సంబంధాలు చెడ్డాయి. అలాగే, ఇజ్రాయెల్‌తో సరిహద్దు కాల్పులలో ఒక ఈజిప్ట సైనికుడు మరణించడంతో వ్యవహారం మరింత చిక్కుపడింది. అప్పటి నుంచీ ఆర్థిక సంబంధాలు దెబ్బతింటున్నా లెక్కచేయక ఈజిప్ట తనవైపు సరిహద్దును మూసివేసింది.

ఒకనాటి ప్రాంతీయ శక్తులైన సిరియా, ఇరాక్ – రెండు దేశాలూ ఇరాన్ పరోక్షంగా మద్దతునిచ్చే తీవ్రవాద గ్రూపులకు ఆశ్రయం ఇస్తున్నాయి. ఈ గ్రూపులే అనేక అమెరికా సైనిక లక్ష్యాలు, శిబిరాలపై అనేకానేక దాడులు చేశాయి. ఒకవేళ ఇజ్రాయెల్‌పై ఇరాన్ చేసిన దాడులకు స్పందించి అమెరికా తిరిగి దాడులు చేసినా లేదా టెహ్రాన్‌కు వ్యతిరేకంగా ఇరాకీ ఆకాశ మార్గాన్ని ఇజ్రాయెల్ ఉపయోగించుకున్నా ఇరాక్‌లో అమెరికా స్థావరాలపై దాడులు చేస్తా మంటూ పలు సాయుధ ఇరాకీ తీవ్రవాద గ్రూపులు హెచ్చరించాయి.

ఒకానొక సమయంలో ఇజ్రాయెల్‌తో సానుకూల సంబంధాలు కలిగిన తుర్కీ రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ అధ్యక్షుడైనప్పటి నుంచీ దానిపై తీవ్ర విమర్శలు చేస్తోంది. గాజాలో యుద్ధం ప్రారంభమైన తర్వాత నుంచీ హమాస్ పట్ల సానుభూతితో ఉంటూ, గాయపడిన అనేకమంది పాలస్తీనియన్లను విమానాలలో చికిత్స చేయించేందుకు తీసుకువెళ్లింది. ఈ ఏడాది తాము ఇజ్రాయెలీ గూఢచారి సంస్థ మొస్సాద్‌కు సంబంధించిన 30మంది సభ్యులను అరెస్టు చేశామని ప్రకటిం చినప్పటి నుంచీ, తుర్కీ– ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి.

**అస్తిత్వ రక్షణ కోసం దేశాల తిప్పలు**

అత్యంత సంక్షోభాలను చవి చూసిన పశ్చిమాసియా ప్రాంతంలో ఇప్పుడు దేశాలు, గ్రూపులూ తమ అస్తిత్వాలను నిలబెట్టుకునేందుకు యత్నిస్తున్నాయే తప్ప నిజమైన యుద్ధం దిశగా ఇష్టపడడం లేదనే విషయం పరోక్షంగా స్పష్టమవుతోంది. చైనా నిర్మిస్తున్న రహదారులకు ప్రత్యామ్నాయంగా నిర్మిస్తున్న వాణిజ్య కారిడార్లు పూర్తి అయితే, ఈ ప్రాంతాలు సుసంపన్నంగా మారుతా యన్న విషయం వారికీ తెలుసు. అందుకే ఇజ్రాయెల్ పై మండిపడుతున్నట్టు నటిస్తూనే తీవ్రవాదుల నిర్మూలనకు ఆస్కారం ఇస్తున్నారనిపించే విధంగా వ్యవహరిస్తున్నారు.

**ఇరాన్‌కు మద్దతుగా రష్యా, ఫ్రాన్స్?**

చిత్రమేమిటంటే, ఈ అంతర్జాతీయ సమీకరణాల సమస్య కేవలం భారత్‌కు మాత్రమే పరిమితం కాదు. అటు ఇరాన్ కూడా అంతే సమస్యలో ఉంది. అమెరికా ప్రోత్సాహంతో ఉక్రెయిన్ యుద్ధం జరుగుతున్నట్టే, ఇప్పుడు ఇజ్రాయెల్‌ను ప్రోత్సహించి ఇరాన్‌పై దాడి జరపడం పట్ల రష్యా అసంతృప్తితో ఉంది. ఇక్కడ రష్యా ప్రస్తావన తీసుకురావడానికి కారణం,ఉక్రెయిన్ యుద్ధంలో వినియోగించ డానికి డ్రోన్లను ఇరాన్ పంపిన డ్రోన్లను ఆ దేశం వినియోగించడమే. అమెరికా సాయంతో వైమానిక దాడులు చేస్తున్న ఇజ్రాయెల్‌కు దీటుగా సమాధానం చెప్పేందుకు ఇరాన్ వద్ద ఉన్న విమానాలు సరిపోవు, అందుకే ఎస్‌యు–35 ఇవ్వాలని రష్యా యోచిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ఉద్రిక్తతల నడుమ రష్యా మంత్రి ఇక్కడకు రావడం వాణిజ్యం కోసమని అంటున్నా, దీనికి సంబంధించిన ఒప్పందాలు జరిగి ఉంటాయని భావిస్తున్నారు.

హఠాత్తుగా, ఫ్రెంచి అధ్యక్షుడు ఇందులో జోక్యం చేసుకొని ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు సరఫరా చేస్తున్న ఆయుధాలను పరిమితం చేయాలంటూ ప్రకటన చేయడంపై ఇజ్రాయెల్ మండిపడుతోంది. ఈ సమయంలో తీవ్రవాదులను అంతమొందించక పోతే, ఈ సమస్యకు పరిష్కారం లభించదని ఇజ్రాయెల్ నాయకత్వం భావిస్తోంది. ఇరాన్ ఆ ప్రాంతంలోని తీవ్రవాదులకు తోడ్పడుతున్నట్టే తమ మిత్రదేశాలు కూడా తమకు తోడ్పడాలని ఇజ్రాయెల్ ఫ్రాన్స్‌కు చెప్పినట్టు వార్తలు వచ్చాయి. ఒకవేళ ఫ్రాన్స్ ఆయుధాలు పంపినా, పంపకున్నా తమ దాడులు ఆగేది లేదంటూ ఇజ్రాయెల్ నాయకత్వం ప్రకటించి, తన దాడులు కొనసాగిస్తోంది.

ఈ సంఘర్షణలు, సంక్లిష్ట పరిస్థితుల నడుమ ఇజ్రాయెల్–ఇరాన్ ఇరువురితో సకారాత్మక సంబంధాలను భారత్ నిర్వహించాలంటే, వ్యూహాత్మకమైన ముందు చూపు, చతురత కలిగిన దౌత్యాన్ని నియోగించి, నానాటికీ అస్థిరత పెరుగుతున్న ఈ ప్రాంతంలో పోటీ పొత్తులను సమతులం, సమన్వయం చేసుకుంటూ తమ జాతీయ ప్రయోజనాలను పరిరక్షించుకోవడం అవసరం. ★



స్వర్గీయ ఎ. నరేంద్ర
మాజీ కేంద్రమంత్రి వర్యులు
మహిషాసురులని మర్ధించే మహంకాళి
అమ్మలగన్నయమ్మ, మేటి పెద్దమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ
తన ఒడిలో పెట్టుకుని కాపాడి,
మనకు విజయాన్ని ప్రసాదించాలని కోరుతూ...
విజయదశమి
&
దీపావళి
శుభాకాంక్షలు
ఎ. పావని వినయ్ కుమార్, బి.ఎస్‌సి. హార్టికల్చర్
గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్, ముషీరాబాద్ నియోజకవర్గం




దసరా, దీపావళి శుభాకాంక్షలతో..
Welcome to Tasty Food Lovers
PRIYADARSHINI Veg.
A/C. RESTAURANT
BEST TASTE IN TOWN
Boarding, lodging at Suchitra Centre,
Suraram main road,Medchal high way
Checkpost; Kallakal Nagpur high way 44
& Banquet halls at Suraram Restaurant
Cell : 9866258554, 9948780140
Pure vegetarian -Best Taste-Resonable Rates | శుద్ధ శాకహారము - రుచి శుచి - సరసమైన ధరలు
SOUTH INDIAN • NORTH INDIAN • CHINESE

# భారతీయ ముస్లింల అస్తిత్వ సంక్షోభం



ప్రపంచంలో ఎక్కడ ఏ ఇస్లామిస్టు నాయకుడికి హాని జరిగినా, జరుగుతున్నా, భారతీయ ముస్లింలకు అతడే ఇస్లాంకు ప్రతీకగా మారిపోతుంటాడు. 1990వ దశకంలో సద్దాం హుస్సేన్ అయితే, ఇప్పుడు ముక్కు మొఖం కూడా తెలియని హిజ్బుల్లా అధిపతి నస్రల్లా మరణం వారిని ఎంతగానో బాధిస్తున్నది. చిత్రంగా, ఇదే నస్రల్లా మరణించిన వార్త వెలువడగానే లెబనాన్, సిరియా, ఇరాన్ సహా పలు ప్రాంతంలో ముస్లింలు, ముస్లిమేతరులూ కూడా సంబరాలు జరుపుకున్నారు. కానీ, భారతదేశంలో మాత్రం నస్రల్లాకు అనుకూలంగా ముస్లిం బాహుళ్యం అధికంగా ఉన్న అన్ని ప్రాంతాలలో ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ సమస్య వారు ర్యాలీలు నిర్వహించడం కానేకాదు. ఎందుకంటే, తమ మతానికి చెందిన నాయకుడికి హాని జరిగింది కనుక ఆవేదనతో ఉన్నారని సర్ది చెప్పుకోవచ్చు. కానీ, అది ఇతర మతాల పట్ల ద్వేషంగా మారడమే సమస్యగా పరిణమిస్తోంది. అసలే మైనార్టీల బుజ్జగింపు కారణంగా కునారిల్లుతున్న భారత దేశానికి అదనంగా ఈ సమస్య అవసరం లేదు. కానీ, దేశంలోని కుహనా సెక్యులరిజం, సెక్యులరిస్టులు ఇస్లామిస్టులకు అండదండలు కల్పిస్తున్నారు.

లెబనాన్, ఇరాక్, సిరియా అంతర్యుద్ధాలలో సున్నీలను సామూహిక హననం చేయడమే కాదు, తాము అనుసరించే షియా అమల్ గ్రూపునకు చెందిన వారైన తోటి షియాలను చంపించిన హిజ్బుల్లా అధిపతి నస్రల్లా తమకు అనుకూలంగా మాట్లాడే నాయకుడని ప్రపంచంలోనే అతిపెద్ద సంఖ్యలో ఉన్న భారతీయ ముస్లింలు ఎలా అనుకుంటున్నారు? అంతేనా, కశ్మీర్‌ను విముక్తం చేయాలనే వైఖరి కలిగిన అతడి పట్ల భారతీయ రాజ్యాంగంపై ప్రమాణం చేసి మరీ పార్లమెంటు సభ్యులైన వారు భారత వ్యతిరేక నస్రల్లా మృతిపై కళ్లనీళ్లు పెట్టుకోవడాన్ని ఏమనాలి?

వాస్తవానికి ముస్లింలతో వచ్చిన అసలు ఇబ్బందల్లా, ఇస్లాంలో రాజకీయ భావజాలమంతా షరియత్ (ఇస్లాం సిద్ధాంతం) రూపంలో ఉన్న ఆ భగవంతుడి వాక్కుపైనే ఆధారపడి ఉంటుందన్న మూఢనమ్మకం. అంతకన్నా ముఖ్యమైనది, ఇందులో ఏదీ మార్చడానికి వీలులేదన్న మొండిపట్టుదల. దీనికి మసీదులలో కూర్చునే ముల్లాలు, మౌలానాలు ప్రోత్సాహాన్ని అందిస్తుంటారు. మారుతున్న రాజకీయ, సామాజిక, ఆర్థిక, వైజ్ఞానిక పరిణామాలను స్వీకరించలేని, అందుకు అనుగుణంగా జీవించలేని పరిస్థితులను తమ బోధలు సృష్టిస్తాయన్న వాస్తవాన్ని ప్రజలు గుర్తించకుండా ఈ ముల్లాలే వారిని అంధకారంలో ఉంచుతున్నారు. తమ పేదరికం, వెనుకబాటుతనం కన్నా మతమే ముఖ్యమనే ఈ వైఖరిని సెక్యులరిజం పేరుతో రాజకీయ నాయకులు ప్రోత్సహించడమే దేశానికి చేటు తెస్తోంది.

**దేశవ్యాప్తంగా నస్రల్లాకు అనుకూల ర్యాలీలు?**

జమ్ముకశ్మీర్, దేశ రాజధాని ఢిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్‌లోని లక్నో సహా పలు ప్రాంతాలలో ముస్లింలు హిజ్బుల్లా అధిపతి హసన్ నస్రల్లాను ఇజ్రాయిలీ రక్షణ దళాలు (ఐడిఎఫ్) మట్టుపెట్టడాన్ని నిరసిస్తూ ర్యాలీలు నిర్వహించారు. పశ్చిమాసియాలో ఉగ్రవాద నిర్మాతగా గుర్తింపు పొందిన నస్రల్లాకు వారు బహిరంగ మద్దతునివ్వడాన్ని ఇక్కడ బీజేపీ మినహా ఏ రాజకీయ పార్టీ ఖండించ లేదు. హింస, తీవ్రవాదమే ఊపిరిగా నడిచే సంస్థగా హిజ్బుల్లా ప్రఖ్యాతి చెందినా, భారతీయ ముస్లింలు మాత్రం అతడి మరణం పట్ల ఆవేదనను వ్యక్తం చేయడానికే ఎంపిక చేసుకున్నారు.

**ఒక తీవ్రవాద నాయకుడికి అంత స్థాయిలో సంఘీభావం?**

తమ చేతుల్లో నస్రల్లా ఫోటోను పట్టుకొని వందలాదిమంది నిరసనకారులు ఇజ్రాయెల్ సైనికచర్యను ఖండిస్తూ, నినదిస్తూ ప్రధాన వీధులలో ప్రదర్శన నిర్వహించడం ఆందోళన కలిగించే విషయం. నస్రల్లాకు అనుకూలంగా అత్యధి కులు మాట్లాడటం ఒక చేదైన వాస్తవాన్ని పట్టి చూపుతుంది– బలిదానం ముసుగులో తీవ్రవాదులను కీర్తించడం. ముఖ్యంగా రక్తపాతానికి, తీవ్రవాదానికీ పర్యాయమైన ఒక నాయకుడికి ఇంత భారీ ఎత్తున మద్దతు లభించడం ఆందోళన కరమైన విషయం.

**హిజ్బుల్లాతో సంఘీభావంగా మహబూబా ముఫ్తీ ప్రచారం రద్దు!**

కశ్మీరు లోయలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రచారంలో నిర్వహిస్తున్న రాజకీయ పార్టీలకు తిరిగి మతాన్ని తెరపైకి తెచ్చి, ప్రజలను మరింత రెచ్చగొట్టేందుకు ఈ ఘటనతో వారికి ఒక సాకు లభించినట్టైంది.

ఒక ప్రముఖ తీవ్రవాద నాయకుడికి అనుకూలంగా పీడీపీ పఅధినేత్రి ముఫ్తీ బహిరంగ ప్రకటన చేయడం అగ్నికి ఆజ్యం పోసింది. పలువురు నాయకులు ఆశ్చర్యాన్ని ప్రకటించగా, బీజేపీ తీవ్రంగా ఖండించింది. హింసను పెంచిపోషించడంలో హిజ్బుల్లా పాత్రను అంతర్జాతీయ సమాజం ఖండించడం గమనార్హం.

**తీవ్రవాదానికి సమర్థన ఎంతవరకూ సమంజసం?**

కశ్మీర్‌లో నిరసనలు అప్పుడప్పుడు అంతర్జాతీయ భావనలకు అద్దం పట్టినప్పటికీ, నస్రల్లాకు మద్దతునివ్వడం మాత్రం ప్రమాదఘంటికే. ఎందుకంటే, హిజ్బుల్లా అన్నది గుర్తింపు పొందిన తీవ్రవాద సంస్థ, దాని నాయకుడు జన హననం, విధ్వంసం, తీవ్రవాదంపై తన వారసత్వాన్ని నిర్మించాడు. అటువంటి వ్యక్తి మరణం పట్ల ప్రజలు బహిరంగంగా సంతాపం జరుపుకుంటూ, అతడిని

ఒక వీరుడిగా అభివర్ణించడం అన్నది ప్రమాదకరమైన భావజాలాల ప్రచారానికి ఆస్కారం ఇస్తుంది. వాస్తవానికి ఇటువంటివి స్థానికంగా సృష్టించే సమస్యల గురించి కాదు, అటువంటి నిరసనలు అంతర్జాతీయంగా చూపే ప్రభావాల గురించి ఆందోళన. పైగా హిజ్బుల్లాను సమర్థించి, అనుకూలం కావడం అంటే ఈ ప్రాంతంలో శాంతి, సహనాన్ని ప్రోత్సహించేందుకు అనేకమంది చేస్తున్న కృషికి అడ్డు తగలడమే.

**ప్రతిఘటన పేరుతో తీవ్రవాదానికి మద్దతివ్వడం ప్రమాదకరమైన పంథా**

హింసాత్మక భావజాలాలు ఎంత తేలికగా పాతుకుపోతాయన్న విషయాన్ని ముఫ్తి వైఖరి సహా కశ్మీర్‌లో ప్రజా నిరసనలు పట్టి చూపుతున్నాయి. లక్షల సంఖ్యలో అమాయకుల ప్రాణాలను తమ దాడులతో బలిగొన్న హిజ్బుల్లా హింసా త్మక చరిత్రను గమనిస్తే కశ్మీర్‌లో జరుగుతున్నది న్యాయమైన ప్రతిఘటన కాదనే విషయం అవగతమవుతుంది. నస్రల్లాను అమరవీరుడిగా చూడటం ద్వారా ప్రతిఘటన ముసుగులో నిరసనకారులు తీవ్రవాదాన్ని సాధారణీకరిస్తున్నారు.

జమ్ముకశ్మీర్‌లో 1990వ దశకంలో హిందువుల ఊచకోత, వారిని వారి భూమి నుంచి తరిమి వేయడాన్నీ సెక్యులర్ పార్టీలు ఏవీ ఖండించలేదు. మరణించిన సామాన్య ప్రజానీకం కోసం ఎవరూ బాధపడలేదు, శాంతి ర్యాలీలు చేయలేదు. కానీ, 2019 ఆగస్టు 5న ఆ రాష్ట్రానికి ప్రత్యేక హోదాను ఇచ్చే ఆర్టికల్ 370 ని రద్దు చేయడం మాత్రం అక్కడి రాజకీయ నాయకులను, ఒక వర్గం ప్రజలనూ కూడా బాధపెడుతోందన్నది నిర్వివాదం.

ఆఖరుకు ఎన్నికల ప్రచార సమయంలో కూడా తమను గెలిపిస్తే, ఆర్టికల్ 370ని పునరుద్ధరి స్తామంటూ, అర్థ జ్ఞానంతో ఉన్న ప్రజలను అక్కడి రాజకీయ నాయకులు మభ్య పెడుతూ ప్రచారం చేస్తున్నారు. ఒక్కసారి పార్లమెంటు చేసిన రాజ్యాంగ సవరణను ఏ రాష్ట్ర స్థాయి పార్టీ కూడా పునరుద్ధ రించలేదనే వాస్తవాన్ని అక్కడి ప్రజలకు ఎవరు చెప్తారు?

ఈ దేశానికి ఏ మాత్రం సంబంధం లేని విషయాలలో, మన సమాజ శ్రేయస్సుకు హానికరంగా వ్యవహరించే మైనార్టీ ప్రవర్తనను సమర్థించే రాజకీయ పార్టీలు తమ మాటలను, చేష్టలను ఒకసారి సమీక్షించుకోవాలి. అటువంటి మతఛాందస వాదులను సమర్థించే తత్వం అత్యంత ప్రమాద కరమైందని వారికి ఎవరు చెప్పగలరు? అయినా, ఆ విషయం వారికి తెలియనిదా? దేశ సమైక్యత కోసం కాకుండా దేశ విభజన కోసం పాటుపడుతున్న జాతీయ, రాష్ట్రీయ పార్టీలను ప్రజలు ఎంతకాలం సహించాలి? ★



రాజకీయాలు అత్యంత పవిత్రమైనవి. రాజకీయ నాయకులు ప్రజలకు ప్రతినిధులుగా, ప్రజలకు వారధులుగా నిలవాల్సి ఉంటుంది. ఒక్కసారి రాజకీయ నాయకులు అయ్యారంటే వాళ్ల జీవితమే పబ్లిక్ అవుతుంది. వాళ్ల ప్రతీ నడవడికా, వాళ్ల హావభావాలూ, వాళ్లు మాట్లాడే ప్రతీ మాటా ప్రజల్లోకి వెళ్తుంది. వాటన్నింటినీ ప్రజలు స్వాగతించేలా ఉండాలి. అంతేగానీ, అవి జనానికి విసుగు పుట్టించేలా, ఏహ్యభావం కలిగించేలా ఉండకూడదు. వాళ్ల వ్యక్తిగత జీవితం వేరు. పబ్లిక్‌లో మాట్లాడే తీరు, వ్యవహరించే పద్ధతి వేరు. అలాంటిది అధికార పార్టీలో ఉండేవాళ్లు... మరీ ముఖ్యంగా ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నవాళ్ల పరిస్థితి మరింత క్లిష్టం. వాళ్లు తమ వ్యక్తిగత జీవితం కన్నా ప్రజా జీవితంలోనే ఎక్కువగా సమయాన్ని వెచ్చిస్తారు. కాబట్టి.. ప్రతిక్షణం వాళ్లను మీడియా గానీ, సోషల్ మీడియా గానీ, వెంట ఉండేవాళ్లు గానీ, వాళ్లు హాజరైన కార్యక్రమానికి వచ్చిన వాళ్లు గానీ ప్రభుత్వ ప్రతినిధుల ప్రతీ అంశాన్నీ, ప్రతీ కోణాన్నీ రికార్డ్ చేస్తుంటారు. అలాంటిది.. ఇవన్నీ తెలిసి కూడా మంత్రి కొండా సురేఖ ,తానూ మహిళ అయి ఉండి మరో మహిళమీద అత్యంత అనుచితమైన వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి కొండాసురేఖ లక్ష్యం వేరేవాళ్లు కాగా, ఆమె మరో కుటుంబాన్ని ఆ వివాదంలోకి లాగారు. దీంతో.. పరిస్థితి బూమరాంగ్ అయి కొండా సురేఖ పదవికే ఎసరు పెట్టేలా తయారయ్యింది.



# విలువలకు

బాధ్యత కలిగి ఉండాల్సిన రాజకీయ పార్టీలు, రాజకీయ పార్టీల నాయకుల వ్యవహారశైలి జనంతో చీవాట్లు తినిపించుకునేలా ఉంటున్నాయి. ముఖ్యంగా తెలంగాణలో గతంలో అధికారంలో ఉండి ఇప్పుడు అధికారం కోల్పోయిన బీఆర్ఎస్, గతంలో ప్రతిపక్షంలో ఉండి.. ఇప్పుడు అధికార పక్షంగా మారిన కాంగ్రెస్‌పార్టీ... ఈ రెండు పార్టీల్లో ఉన్న నాయకుల తీరు అందరికీ జుగుప్స కలిగించేలా ఉంటోంది. వాళ్లు చేసే విమర్శలు, వారి మాటలు తీవ్ర అభ్యంతరకరంగా ఉంటున్నాయి. ఎదుటివాళ్ల పట్ల, ఎదుటి పార్టీకి చెందిన వ్యక్తుల పట్ల, ప్రముఖుల పట్ల వాళ్లు వ్యవహరిస్తున్న తీరు ప్రకంపనలు సృష్టిస్తోంది. నాయకులే అలా ఉంటున్నారంటే.. ఆయా పార్టీలకు చెందిన సోషల్ మీడియా టీమ్‌లు మరింతగా రెచ్చిపోతున్నాయి. దీంతో, రాజకీయ వాతావరణం చెడిపోతోంది. విమర్శల పర్వం హద్దులు దాటుతోంది. వాళ్లు చేస్తున్న వ్యాఖ్యలు పలువురికి క్షోభను మిగులుస్తు న్నాయి. కొన్ని కుటుం బాలను తీవ్ర మనస్తాపానికి గురిచేసేలా ఉంటున్నాయి.

తాజాగా జరిగిన మంత్రి కొండా సురేఖ వ్యవహారాన్నే తీసుకుంటే... ఆమె చేసిన వ్యాఖ్యలు, ఆరోపణలు, లేవనెత్తిన విషయాలు అత్యంత అమర్యాదకరమైనవి. వ్యక్తుల స్వేచ్ఛకు, వాళ్ల మనోభావాలకు భంగం కలిగించేలా ఉన్నాయి. ఇప్పుడు బహిరంగమైనది, అందరికీ తెలిసినది, అందరూ ఆమెను తప్పుబట్టబానికి కారణమైనది ఇదే. అయితే, దీని వెనుక కనిపించని కోణం మరొకటి ఉంది. అదే... కేసీఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి. ఆ పార్టీకి చెందిన సోషల్ మీడియా గ్రూపుల్లో కొండా సురేఖకు సంబంధించి అత్యంత అవమాన కరమైన విమర్శలు, వ్యాఖ్యలు, వ్యాఖ్యానాలు చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై పోస్ట్ చేశారు. ఇదంతా మాజీ మంత్రి కేటీఆర్ కనుసన్నల్లోనే జరిగిందంటూ మంత్రి కొండా సురేఖ ఆరోపిస్తు న్నారు. అంతేకాదు.. 'నన్ను వివాదంలోకి లాగితే, ట్రోల్ చేస్తే... నన్నే టార్గెట్ చేస్తే కేటీఆర్ బాగోతాలు బయటపెట్టలేనా? మీరు అధికారంలో ఉన్నప్పుడు సాగించిన అరాచకాలు నాకు తెలిసినా వదిలిపెడతానా? నా జోలికే వస్తారా?' అంటూ శివాలెత్తిపోయారు మంత్రి కొండాసురేఖ. వాస్తవానికి తనపై జరిగిన ట్రోల్, రాజకీయ దాడిని ఎదుర్కోవ డానికి, కేటీఆర్‌ను టార్గెట్ చేయడానికి కొండా సురేఖ ప్రయత్నించారు. కానీ, అది బూమరాంగ్ అయి ఆమె మెడకే చుట్టుకుంది. ఎందుకంటే కేటీఆర్ ఇప్పుడు ప్రతిపక్ష నేత. ఆయన చేసే విమర్శలు, ఆరోపణలు అంతపెద్దగా ప్రభావం చూపించలేకపోవచ్చు. కానీ, కొండా సురేఖ మాత్రం ఇప్పుడు అలా కాదు. అధికార పార్టీ నాయకురాలు.. అంతేకాదు.. రాష్ట్రప్రభుత్వంలో భాగస్వామి. బాధ్యత కలిగిన మంత్రిగా వ్యవహరిస్తున్నారు. కొండా సురేఖ స్వయంగా మహిళ అయినా, ఆమె పట్ల జరుగుతున్న ట్రోలింగ్‌ను తిప్పికొట్టేందుకు అనుచిత వ్యాఖ్యలు చేసినా జనం ఆమె హోదానే చూశారు. ఆమె వ్యవహరించాల్సిన గంభీరతను ఆశించారు. ఆమె చూపించాల్సిన బాధ్యతాయుత హుందాను కావాలనుకున్నారు. అందుకే ఇప్పుడు కొండా సురేఖ చుట్టూ ఉచ్చు బిగుసుకుంది.

ఈ రెండు రాజకీయ పార్టీల అధినేతలు ఎలా



# వలువలూడ్చి..

ఉన్నారో, ఆ పార్టీకి చెందిన కీలక నేతలు ఏ ఆలోచనలతో ఉన్నారో... ఈ పరిణామం కళ్లకు కట్టినట్లు అర్థమవుతోంది. వాళ్లు రాజకీయ నాయకులు అయి ఉండి.. ఎదుటి పార్టీకి చెందిన రాజకీయ నాయకులను వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకోవడం, ఎవరికీ ఆమోద యోగ్యం కాదన్నది వాళ్లే గుర్తెరగాల్సి ఉంది. లేదంటే ఆయా పార్టీల అగ్రనేతలు, అధిష్టానం కౌన్సెలింగ్ ఇచ్చి.. నష్ట నివారణకు పూనుకోవాలి. కానీ, కొండా సురేఖ ఎపిసోడ్‌లో రెండు పార్టీల నుంచీ ఆచరణాత్మకమైన, అనుసరించదగిన వివరణలు గానీ, సూచనలు గానీ, వివాదానికి కేంద్ర బిందువులుగా ఉన్నవాళ్లను మందలించడం గానీ చేయలేదు... చేయడం లేదు. అంటే ఒక బాధ్యతయుతంగా వ్యవహరించాల్సిన అధికార, విపక్షాల పరిస్థితి ఏంటన్నది అర్థం చేసుకోవచ్చు.

ప్రధానంగా తెలంగాణ రాజకీయాల్లో నైతిక విలువలు రోజురోజుకూ దిగజారిపోతున్నాయి. సద్విమర్శలు చేయాలని ఉపన్యాసాలు ఇచ్చే నాయకులే అనైతికంగా వ్యవహరిస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు హద్దులు మీరి వ్యాఖ్యలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో ట్రోలింగ్స్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణలో బతుకమ్మ పండుగ వేళ.. ఓ మంత్రితో కంటతడి పెట్టించారు బీఆర్ఎస్ నేతలు. ఆ తర్వాత ఓ సినీ కుటుంబాన్ని మనస్తాపానికి గురయ్యేలా చేశారు మంత్రి కొండా సురేఖ. ఇది రాజకీయమా? శాడిజమా? పతనావస్థనా? కులదురహంకారా? తెలంగాణ ప్రజల దెబ్బకు తలలూడిపడిన బీఆర్ఎస్ నేతల.. మతి భ్రమించిందా? లేదా మహిళలను మంత్రులుగా చూడలేక వ్యూహాత్మకంగా దాడికి దిగారా? అనేది తెలంగాణ అంతటా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇటు.. కొండా సురేఖ వ్యాఖ్యలు కూడా అందరినీ ఔరా! అనిపించేలా చేశాయి. ఆ రెండు పార్టీల నేతలు ఈ స్థాయిలో దిగజారి విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకోవడంపై తీవ్ర కలకలం చెలరేగుతోంది.

తెలంగాణ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మీడియా సమావేశంలోనే కన్నీళ్లు పెట్టుకున్నారు. బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు తనకు దండ వేసిన సందర్భాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ట్రోల్ చేయడంపై ఆమె మనస్తాపం చెందానన్నారు. గౌరవంగా వేసిన దండను ట్రోల్ చేస్తూ చిల్లరగా వ్యవహరిస్తారా? అంటూ బీఆర్ఎస్ శ్రేణులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంట్లో ఆడబిడ్డలకు ఇలా జరిగితే ఊరుకుంటారా అని ప్రశ్నించారు. ఇదే క్రమంలో బీఆర్ ఎస్ నేతలతో రెచ్చగొట్టడంతో తానేం తక్కువ తినలేదని ఆమె నిరూపించుకున్నారు. కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ విమర్శలకు దిగారు. ఈ నేపథ్యంలో ఫోన్ ట్యాపింగ్ కారణంగానే సినీ పరిశ్రమలో గందరగోళం నెలకొన్నదని.. నాగచైతన్య –సమంతలు విడిపోవడానికి కారణం కేటీఆర్ అని ధ్వజమెత్తారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లక్ష్యంగా సంచలన ఆరోపణలు చేశారు. కొందరు హీరోయిన్లకు కేటీఆర్ డ్రగ్స్ అలవాటు చేశారని ఆరోపించారు. హీరోయిన్లకు డ్రగ్స్ అలవాటు చేయడంతో పాటు.. కేటీఆర్ తీసుకున్నారన్నారు. మహిళలంటే కేటీఆర్‌కు గౌరవం లేదంటూ ఆయన టార్గెట్‌గా పలు ఆరోపణలు చేశారు. వీలైనంత త్వరగా కొందరు హీరోయిన్లు పెళ్లి చేసుకోవడానికి కేటీఆర్ కారణమన్నారు. రకుల్‌ప్రీత్ సింగ్ తొందరగా పెళ్లి చేసుకోవడానికి ఆయనే కారణమని చెప్పారు. కొంతమంది హీరోయిన్ల ప్రయివేట్ సంభాషణను రికార్డు చేసి.. వాటిని హీరోయిన్లకు వినిపించి.. కొందరిని లోబర్చుకున్నారని, తన మాట వినకపోతే రికార్డులు బయటపెడతానంటూ బెదిరించారని కొండా సురేఖ ఆరోపించారు. ఈ విషయం సినీ పరిశ్రమలో చాలామందికి తెలుసన్నారు. కొందరు హీరోయిన్లను లోబర్చుకుని డ్రగ్స్ అలవాటు చేసింది కేటీఆర్ అని సురేఖ తీవ్ర ఆరోపణలు చేశారు.

మరోవైపు.. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై తెలుగు చిత్ర సీమ భగ్గు మంది. అక్కినేని ఫ్యామిలీ, సమంతపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్‌ని తీవ్ర ఆగ్రహానికి గురి చేశాయి. దాదాపు సినీ పరిశ్రమకు చెందిన వాళ్లందరూ స్పందించారు. ఖండించారు. సోషల్ మీడియా వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. మెగాస్టార్ చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, నాని, సుధీర్ బాబు, సమంత, నాగ చైతన్య, అమల, అఖిల్, ఖుష్బూ, సుశాంత్, ప్రకాష్‌రాజ్, 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు ఇలా అందరూ కూడా సురేఖ మీద ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు నటుల పేర్లు, వారి కుటుంబాల పేర్లను వాడొద్దని హితవు పలికారు. తమ వ్యక్తిగత జీవితాలను ప్రజా చర్చల్లోకి లాగొద్దని అన్నారు. అయితే, ఈ ఎపిసోడ్‌లో యావత్తు సినీరంగం.. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై స్పందించింది. అక్కినేని కుటుంబానికి బాసటగా నిలిచింది. కానీ, బీఆర్ఎస్ నేతల తీరును ప్రశ్నించడం కాదు కదా.. తప్పుబట్టిన దాఖలాలు లేవు.. ఈ అంశం కూడా మరోవైపు చర్చను లేవనెత్తింది.

ఈ పరిణామాల నేపథ్యంలో సినీ నటి సమంతకు సురేఖ క్షమాపణలు చెప్పారు. కేటీఆర్ తనను రెచ్చగొట్టేలా మాట్లాడారని.. ఆ ఆవేదనతోనే విమర్శలు చేశానని తెలిపారు. తాను అనుకోకుండా చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా బాధపడ్డానని. అందుకే వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని అన్నారు. అయితే... కేటీఆర్ విషయంలో వెనక్కి తగ్గేది లేదన్నారు. అలాగే పరువునష్టం దావా వేస్తే న్యాయపరంగా ఎదుర్కొంటానని సురేఖ అన్నారు. తనకు జరిగిన అవమానం వేరొకరికి జరగ కూడదనే... నా వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నానని మంత్రి కొండా సురేఖ తెలిపారు. మొత్తానికి ఈ వ్యవహారం చూస్తే.. బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే అన్న నానుడి మరోసారి కొండా ఎపిసోడ్‌తో తేటతెల్లమైందన్న చర్చ తెలంగాణలో సాగుతోంది.

**– సుజాత గోపగోని,**
**6302164068, సీనియర్ జర్నలిస్ట్**

# రాష్ట్రంలో రైల్వే వసతుల మెరుగుకు చురుకుగా

**రాష్ట్రంలో రైల్వేల మౌలిక సదుపాయాల విషయంలో ఎన్డీఏ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. అందుకు అవసరమైన సలహా సంప్రదింపుల కోసం రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులతో రైల్వే శాఖ సమావేశం నిర్వహించింది. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న పనుల పూర్తితో పాటు కొత్త రైలు మార్గాలు, 'కవచ్' వంటి పనులు, అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీల సంఖ్య పెంపు తదితర అంశాలు చర్చకు వచ్చాయి. రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల ఎంపీలు చేసిన సూచనలకు రైల్వే ఉన్నతాధికారుల నుంచి సానుకూల స్పందన లభించింది.**



రాష్ట్రంలో ప్రధాన మౌలికసదుపాయాల కల్పనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిపెట్టాయి. రాష్ట్ర అభివృద్ధికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఓడరేవులు, రైల్వేలైన్ల ప్రాజెక్టులను ఆమోదించినా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అవి ముందుకు సాగలేదు. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో ఆగిపోయిన ప్రాజెక్టులు, కొత్త లైన్ల ఏర్పాటును ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. వీటిపై చర్చించేందుకు దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ విజయవాడ, గుంతకల్లు, గుంటూరు డివిజన్ల పరిధిలోని పార్లమెంటు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మొత్తం 31 మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు ఆహ్వానం పంపగా, 16 మంది హాజరయ్యారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన రైల్వే ప్రాజెక్టులన్నీ త్వరగా పూర్తి చేయాలని, వివిధ కొత్త లైన్లకు సర్వేలు నిర్వహించాలని, వివిధ మార్గాల్లో కొత్త రైళ్లు నడపాలని ఎంపీలు కోరారు. రాష్ట్రస్థాయి అంశాలతోపాటు, తమ పార్లమెంట్ స్థానాల పరిధిలోని రైల్వే సమస్యలను జీఎం దృష్టికి తీసుకొచ్చారు. కొవిడ్ సమయంలో 40-50 స్టేషన్లలో సూపర్‌ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టులు తొలగించారని, వాటిని పునరుద్ధరించాలని ఎక్కువమంది ఎంపీలు కోరారు. రైల్వే వంతెనల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని, వృద్ధులకు రాయితీలను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

నూతన రైల్వేలైన్ల ఏర్పాటుకు ప్రధాన సమస్య భూసేకరణ కావడంతో పనులలో జాప్యమవుతోందని అధికారులు తెలపగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆ ప్రక్రియను త్వరగా జరిగేలా చూస్తామని ఎంపీలు స్పష్టం చేశారు. దీంతో కొత్తలైన్ల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని జీఎం వారికి హామీ ఇచ్చారు.

**రైల్వే జోన్ ఏర్పాటుచేయాలి**


విశాఖ రైల్వే జోన్ వెంటనే ఏర్పాటు చేయాలని రైల్వే జీఎంను పార్లమెంట్ సభ్యులు కోరారు. భూములు, భవనాల సమస్య తేలేవరకు కార్యాలయాలను తాత్కాలికంగా అద్దె భవనాల్లో ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో విశాఖ డీఆర్ఎం కార్యాలయంలో కొన్ని గదులు కేటాయించి రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. రైల్వేజోన్ ఏర్పాటు ముఖ్యమని మిగిలినవన్నీ సమకూర్చుకోవటం పెద్ద కష్టమేమీ కాదని ఎంపీలు పేర్కొన్నారు. రైల్వే జోన్ అనేది ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం గాక రాష్ట్రం మొత్తానికి ప్రయోజనకరమైన అంశమని అభిప్రాయపడ్డారు. ఎంపీల అభ్యర్థనలను రైల్వే బోర్డు దృష్టికి తీసుకువెళతామని అధికారులు చెప్పారు. దీనిపై కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఎంపీలకు స్పష్టమైన హామీ ఇస్తూ, 'గతంలోనే కేంద్రం విశాఖ కేంద్రంగా రైల్వే జోన్‌ను ప్రకటించింది. అయితే గత ప్రభుత్వం అవసరమైన భూమిని అప్పగించడంలో విఫలమైంది. అందుకే మొదలుకాలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ స్థలాన్ని అప్పగించేందుకు చర్యలు చేపట్టింది. త్వరలోనే జోన్ పనులు మొదలవుతాయి' అని వివరించారు.

కోటిపల్లి-నరసాపురం ప్రాజెక్టుపై కూడా విస్తృత స్థాయిలో చర్చ జరిగింది. కొత్త లైన్ పనులు గత ఐదేళ్లలో కిలోమీటర్ కూడా ముందుకు కదలలేదని, నాటి ప్రభుత్వం తన వంతు వాటా ఇవ్వకుండా, భూసేకరణ చేయకుండా నిర్లక్ష్యం చూపిందని మంత్రి శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని, ఒకటి, రెండు నెలల్లో పనులు వేగం అందుకుంటాయన్నారు. నరసాపురం నుంచి మచిలీపట్నానికి కొత్త లైన్ వేయాలని ఆయన ప్రతిపాదించారు. చెన్నై-విజయవాడ మధ్య నడిచే వందే భారత్‌ను భీమవరం వరకు పొడిగించాలని, సికింద్రాబాద్-విశాఖపట్నం వందేభారత్‌కు తాడేపల్లి గూడెంలో హాల్ట్ ఇవ్వాలని కోరారు. విజయవాడ నుంచి వారణాసికి కొత్త రైలు వేయాలని, విశాఖ నుంచి వారణాసికి నడుపుతున్న రైలు నరసాపురం నుంచి ప్రారంభమయ్యేలా చూడాలని జీఎం దృష్టికి తీసుకెళ్లారు.

విజయవాడలో ఇటీవల బుడమేరు వరదల కారణంగా తలెత్తిన సమస్యలను పరిష్కరించుకునే క్రమంలో డ్రెయినేజీ సమస్యలపై రైల్వే శాఖ దృష్టి సారించాల్సిందిగా ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. డ్రెయినేజీ సమస్యల పరిష్కారం రైల్వేతో ముడిపడి ఉన్నందున రైల్వే, కార్పొరేషన్, రెవెన్యూ శాఖల జేఏసీ ఏర్పాటుతో పాటు ఆ తర్వాత జేఏసీ పరిశీలనలో భాగంగా చేపట్టవలసిన అంశాలపై భాగస్వామ్యం తీసుకోవాల్సిందిగా కోరారు. దీనికి అధికారులు సానుకూలంగా స్పందించారు. విజయవాడ డివిజన్లో 493 ఆర్వోబీ, ఆర్‌యూబీకి గాను, గత ప్రభుత్వ హయాంలో 10 శాతమే నిర్మించారు. ఇప్పుడు వాటి పనులన్నీ వేగంగా

జరిగేలా చూడాలని బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్ కోరారు. మచిలీపట్నం–రేపల్లె– బాపట్ల లైను కొత్తగా డీపీఆర్ సిద్ధం చేయాలని కోరారు. విజయవాడ–గూడూరు మధ్య మూడో లైన్ దాదాపు పూర్తయింది. రద్దీని దృష్టిలో ఉంచుకొని, నాలుగో లైన్ కావాలని చెప్పగా, దానికి సర్వే పూర్తయిందని, డీపీఆర్ మూడు నెలల్లో పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు. విజయవాడ నుంచి బెంగళూరుకు వందేభారత్ స్లీపర్ వేయాలని ఆయన ప్రతిపాదించారు. కర్నూలు రైల్వే కోచ్ ఫ్యాక్టరీని త్వరగా పూర్తి చేయాలని కర్నూలు ఎంపీ నాగరాజు కోరారు. సాధారణ ప్రయాణికుల కోసం అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీల సంఖ్యను పెంచాలంటూ చేసిన విజ్ఞప్తికి అధికారులు

అమరావతి నూతన రైల్వేలైన్‌కు రూ.2,200 కోట్లతో ఆమోదం లభించినందున త్వరలో దీనికి సంబంధించి రైల్వే బోర్డు నుంచి మార్గదర్శకాలు వస్తాయని దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ చెప్పారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు 56.5 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయనున్నారు.





# చర్యలు

సానుకూలంగా స్పందించారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త రైళ్లను వేయాలని, పారిశ్రామికవృద్ధి జరుగుతున్న ప్రాంతాల్లో కొత్త లైన్లు ఏర్పాటుతో సరకు రవాణా సులభతరం అవుతుందని నాగరాజు సూచించారు.

గుంతకల్లు డివిజన్‌లో పరిష్కరించాల్సిన సమస్యలను అనంతపురం ఎంపీ లక్ష్మీనారాయణ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. బెంగళూరు–మచిలీపట్నం మధ్య నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను నిత్యం నడపాలని, బెంగళూరు– పుట్టపర్తి ప్యాసింజర్‌ను అనంతపురం వరకు పొడిగించాలని, బెంగళూరు–ఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్‌కు అనంతపురంలో స్టాపేజ్, బెంగళూరు– కాచిగూడ వందే భారత్‌కు హిందూపురంలో స్టాపేజ్ ఇవ్వాలని కోరారు. గుంతకల్లు పట్టణంలో ఆరు అండర్ పాస్‌లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్ఓబీ, ఆర్‌యూబీలను నూరు శాతం కేంద్ర ప్రభుత్వం ద్వారానే చేపట్టాల్సిందిగా రైల్వే ఉన్నతాధికారులను రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి కోరారు. కడప–బెంగళూరు రైల్వేలైన్ ఆగిపోయిన పనులు, నూతన అలైన్‌మెంట్ గురించి కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డితో పాటు మరికొందరు ఎంపీలు సమావేశంలో చర్చించారు. వందే భారత్ రైళ్లు మరిన్ని ఏపీకి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

2023–24 ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే 141 మిలియన్ టన్నుల సరకు రవాణా ద్వారా రూ. 13,620 కోట్ల ఆదాయం పొందింది. ప్రయాణికుల రవాణా, ఇతర ఆదాయాలను కలిపితే మొత్తం రూ. 20,329 కోట్ల ఆదాయాన్ని సాధించింది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 90 శాతం విద్యుదీకరణ పనులు జరిగాయి. దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో 21 వేల కోట్ల వ్యయంతో రైల్వేలైన్ పనులు పురోగతిలో ఉన్నాయి. రానున్న రోజులలో 2,180 కిలోమీటర్ల మేర చేపట్టాల్సిన వాటికి సంబంధించి ఫైనల్ లొకేషన్ సర్వే (ఎఫ్ఎల్ఎస్) పూర్తయింది. వీటి విలువ రూ. 34 వేల కోట్లు ఉంటుంది.

**పురోగతిలో రూ.55 వేల కోట్ల పనులు**

మొత్తంగా రూ.55 వేల కోట్ల వ్యయంతో చేపట్టిన పనులు పురోగతిలో ఉన్నాయి.రాష్ట్రంలో మొత్తం 73 రైల్వేస్టేషన్లను పునరభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అమృత్‌భారత్ పథకంలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 56 స్టేషన్‌లను అమృత్ స్టేషన్లుగా అభివృద్ధి చేయనున్నారు.ఇందుకు రూ.2,593 కోట్లు ఖర్చు చేస్తారు.తిరుపతి, నెల్లూరు రైల్వేస్టేషన్ల పునరభివృద్ధి పనులు 50 శాతం మేర పూర్తయ్యాయి. ఈ రెండు స్టేషన్లకు రూ.311 కోట్లు ఖర్చు చేస్తున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ పునరభివృద్ధి పనులు పీపీపీ విధానంలో చేపడతారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రైల్వే ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని 1465 కిలోమీటర్ల మేర 'కవచ్' పనులు చేపడతారు. ఏపీలో 120 కిలోమీటర్ల మేర కర్నూలు –గుంతకల్లు మధ్య కవచ్ పనులు చేపట్టారు. రాష్ట్రంలో కొత్తగా మరో 1000 కిలోమీటర్ల మేర కవచ్ పనులకు ఆమోదం లభించింది. ఏపీలో 1059 కిలోమీటర్ల మేర ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. మరో 185 కిలోమీటర్ల మేర ఏర్పాటు చేయటానికి ఆమోదం లభించింది.


గత ఐదేళ్లలో మొత్తం 35 కొత్త రైళ్లను ప్రవేశపెట్టారు. ఇందులో 6 వందేభారత్ రైళ్లు కూడా ఉన్నాయి. తిరుపతి, కాకినాడ, విజయవాడలలో మెకనైజ్డ్ లాండ్రీలను నెలకొల్పారు. ఈ 2024 – 25 ఆర్థిక సంవత్సరంలో రూ. 9,533 కోట్ల మేర ఏపీకి కేటాయింపులు జరిగాయి. ఇది గతం కంటే ఇది తొమ్మిది శాతం ఎక్కువ. మహిళా సహేలీ పేరుతో మహిళా భద్రతా సిబ్బందిని రైళ్లలో నియమించనున్నారు.

**త్వరలో అమరావతి రైల్వే లైన్ పనులు**

అమరావతి నూతన రైల్వేలైన్‌కు రూ.2,200 కోట్లతో ఆమోదం లభించినందున త్వరలో దీనికి సంబంధించి రైల్వే బోర్డు నుంచి మార్గదర్శకాలు వస్తాయని దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ చెప్పారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు 56.5 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయనున్నారు. కడప–బెంగళూరు రైల్వే లైన్ పనులకు సంబంధించి గత ప్రభుత్వం అలైన్‌మెంట్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేసింది. దీనిపై తాజాగా రీ సర్వే చేపడతామన్నారు. కోటిపల్లి–నర్సాపూర్ ప్రాజెక్టుకు సంబంధించి గత ప్రభుత్వం భూములు సమకూర్చనందునే సమస్య ఏర్పడింది. ప్రస్తుత ప్రభుత్వం సానుకూలంగా ఉంది. అతి త్వరలో అడ్డంకులన్నీ తొలగుతాయని అధికారులు భావిస్తున్నారు.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్



# శబ్ద కాలు

భాగ్యనగరంలో ఎంతో ఉత్సాహ వంతంగా జరుపుకునే గణేశ్ ఉత్సవాలు విజయవంతంగా పూర్తయ్యాయి. అంగరంగ వైభవంగా నిమజ్జనం పూర్తయిన అనంతరం ప్రభుత్వం, పోలీసులు నగరంలో నిర్వహించే మతపరమైన ఉత్సవాలపై సమీక్షలు చేపట్టి పలు సూచనలు చేస్తూ నిర్ణయాలు తీసుకోనున్నారు. ప్రధానంగా చెవులకు చిల్లు పడేలా మోగే డీజే సిస్టం శబ్దాలు, బాణసంచా కాలుష్యాలను నియంత్రించే దిశగా చర్యలు చేపట్టనున్నారు. ఇది ఆహ్వానించదగ్గ పరిణామమే అయినా, ప్రభుత్వం అమలు చేసే విధానాలపైనే ఫలితాలు ఆధారపడి ఉంటాయి. అవి కఠిన నిర్ణయాలే అయి ఉండాలి. అయితే అందులో మినహాయింపులు, బుజ్జగింపులు లేకుండా ఉండాలి. వాటి అమలులో అన్ని వర్గాలకి సమన్యాయం ప్రదర్శించకుంటే ఈ ప్రయత్నం ఆదిలోనే అభాసు పాలయ్యే ప్రమాదముంది.

నగరంలో గణేశ నిమజ్జనం, అనంతరం రెండు రోజుల గడువులో మిలాద్ ఉన్ నబి ఊరేగింపులు జరిగిన నేపథ్యంలో యువకులు పెద్ద ఎత్తున డీజే సిస్టంలు, బాణసంచాను ఉపయోగించడంతో ప్రజలకు ఇబ్బందులు కలిగాయి. చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీనిపై పౌరులతో పాటు సోషల్ మీడియాలో కూడా అభ్యంతరాలు వ్యక్తమవడంతో పోలీసులు చొరవ తీసుకొని నగరంలోని రాజకీయ పార్టీలతో, మత పెద్దలతో సమావేశం నిర్వహించడం అభినంద నీయం. పోలీసుల కంటే ముందే 'భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి' డీజేలు పెట్టవద్దని, సినిమా పాటలు కాకుండా భజనలతో నిమజ్జనం ఊరేగింపు నిర్వహించాలని నగరంలోని గణేశ్ మండపాల నిర్వాహకులకు పిలుపిచ్చిందనే విషయాన్ని ఇక్కడ ప్రస్తావించాలి. ఆలస్యంగానైనా మేల్కొన్న పోలీసులు డీజేల వాడకంపై నిబంధనలు విధిస్తామని చెప్పారు. అయితే ఈ నిబంధనలు అందరికీ సమ న్యాయంలా వర్తింపచేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

**వివక్ష లేకుండా సమన్యాయం ఉండాలి**

పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో డీజేలు, బాణసంచాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. డీజేలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నది ఏకాభిప్రాయమే. కానీ నిబంధనలపై భిన్నాభిప్రాయాలు వచ్చాయి. సుప్రీంకోర్టు ఆదేశాలతో పాటు ప్రభుత్వ నియమాల ప్రకారం శబ్ద కాలుష్యానికి సంబంధించి బహిరంగ ప్రదేశాలలో డీజే/లౌడ్‌స్పీకర్‌పై నిషేధం ఉన్నా సంపూర్ణంగా అమలు కావడం లేదు. దీనికి ప్రధాన కారణం బుజ్జగింపు రాజకీయాలే అని చెప్పవచ్చు. పోలీస్ కమిషనర్ సమావేశంలో కూడా ఇదే అంశం ప్రస్తావనకు వచ్చింది. అన్ని వర్గాలకు సమానంగా నిబంధనలు అమలు చేయాలనే డిమాండ్ వినిపించింది. ఉత్సవాల సమయంలోనే కాకుండా నిత్యం అన్ని వర్గాల ప్రార్థనా స్థలాల్లో, దేవాలయాల్లో పెట్టే లౌడ్‌స్పీకర్లపై కూడా చర్యలు తీసుకోవాలని సమావేశంలో కొందరు కోరారు. ఈ విషయంలో అన్ని వర్గాలను సంతృప్తిపర్చాలంటే ప్రభుత్వం అందరికీ సమన్యాయం చేయడమే సరైన మార్గం. గతంలో కానీ ఇప్పుడు కానీ ప్రభుత్వాలు, పోలీసులు వ్యవహరించిన తీరు, తీసుకున్న నిర్ణయాలను పరిశీలిస్తే ఈ సమస్యకు పరిష్కారం లభించడం అంత తేలిక కాదు.

నగరంలో పలు దేవాలయాల్లో, మసీదులలో లౌడ్ స్పీకర్లు ఉపయోగిస్తున్నారు. వీటిపై కూడా చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వస్తున్నాయి. దేవాలయాల్లో ఉత్సవాల సమయంలో తప్ప రోజూ లౌడ్ స్పీకర్లు పెడుతున్న ఉదంతాలు అరుదే. అయితే డీజే సిస్టంలు ఊరేగింపులలో పెడుతున్నారు. 2000వ సంవత్సరంలో శబ్ద కాలుష్యంపై తెచ్చిన చట్టంతో డీజేలపై కఠిన నిర్ణయాలే ఉండేవి. ఇటీవల వీటి వాడకం విరివిగా మారింది. దీనికి ప్రధానం కారణం పోలీసులు ఒక వర్గం వారిపైనే అధికారాలను చెలాయిస్తున్నారని, ఇతరులను చూసీ చూడనట్టు ఉంటున్నారనే అభిప్రాయం సర్వత్రా నెలకొనడమే. అంతేకాక పోలీసులు డీజే సిస్టంపై పెట్టిన దృష్టి లౌడ్‌స్పీకర్లపై పెట్టడం లేదు. లౌడ్‌స్పీకర్లపై సుప్రీంకోర్టు నిబంధనలు ఉన్నా పట్టించుకునే వారే లేకపోవడంతో అదే అదనుగా ముస్లింలు రోజూ లౌడ్ స్పీకర్లలోనే ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. దీనిపైన కూడా అభ్యంతరాలు ఉన్నాయి. అయితే ఆ ప్రార్థన కాలపరిమితి తక్కువ కాబట్టి సహనానికి మారు పేరైన సనాతన ధర్మం వారు పట్టించుకోవడం మానేశారు. అయితే సహనాన్నే చేతకానితనంగా తీసుకోవడంతోనే సమస్యలొస్తున్నాయి. ఒకరిని చూసి ఒకరు ఆధిపత్య ధోరణితో ప్రవర్తిండడంతో ప్రజలకు సమస్యలు ఎదురవుతున్నాయి.

**పాతబస్తీలో పట్టించుకునే వారే లేరు**

భాగ్యనగర దక్షిణ ప్రాంతం పాతబస్తీలో లౌడ్‌స్పీకర్ల వాడకం నిత్యకృత్యం. ముస్లింలలో ఒక వర్గం కార్యక్రమాలతో ముస్లింలు సహా అన్ని వర్గాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రధానంగా సాలార్‌జంగ్ మ్యూజియం పరిసర ప్రాంతాలలో సుమారు రెండు కిలోమీటర్ల మేర మొహరం సందర్భంగా సంతాప దినాలు ముందు, అనంతరం సంవత్సరంలో దాదాపు రెండు నెలల పాటు లౌడ్‌స్పీకర్లు నిత్యం మోగుతాయి. విశేషమేమిటంటే అక్కడ ప్రధాన వీధిలో మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ ఉన్నా శబ్ద కాలుష్యంపై పట్టించుకునే వారే ఉండరు. ఆ పరిసరాలలో ఏ రోజు ఏ కార్యక్రమాలు అవుతాయో, ఎప్పుడు రాకపోకలు ఆపివేస్తారో తెలియదు. ముందస్తు సమాచారం లేకుండా ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో చారిత్రాత్మక చార్మినార్‌ను సందర్శించే పర్యాటలకులతో పాటు స్థానికులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉంటారు. అయినా చర్యలుండవు. ఇటీవల వినాయక చవితి ఉత్సవాల సమయంలోనే ఆ ప్రాంతంలో ముస్లింల మత కార్యక్రమాలు కూడా జరిగాయి. వినాయక మండపాల వద్ద పోలీసుల నిబంధనల ప్రకారం పరిమిత శబ్దంతో సాయంకాల సమయాల్లో సౌండ్ బాక్సులు పెట్టుకోగా, అదే సమయంలో సాయంత్రం మొదలుకొని తెల్లవారుజాము వరకు కిలోమీటర్లపైగా లోడ్‌స్పీకర్లు, సౌండ్ బాక్సులతో అడ్డూ అదుపు లేకుండా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఒక్క ఘటన చాలు పోలీసుల వివక్ష చూపించడానికి. శబ్ద కాలుష్యం అంటే డీజేలతోనే కాక లౌడ్‌స్పీకర్లతో కూడా వస్తుందనేది వాస్తవం. ఈ విషయాన్ని పట్టించుకోకుండా చూసిచూడనట్టు వ్యవహరిస్తేనే అసలైన సమస్యలొస్తున్నాయి. ఒక వర్గానికి లేని నిబంధనలు మాకు ఎందుకు అని మరో వర్గం యువత నుండి ప్రశ్నలొస్తున్నాయి. ఆ ఆగ్రహం పరిమితి మించడంతోనే ఇటీవల డీజే బాక్సులతో పలు ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రభుత్వం,




# ష్యంలోనూ వివక్షేనా!

పోలీసులు వాస్తవ పరిస్థితులను గుర్తించక తాత్కాలిక చర్యలు తీసుకుంటే శబ్ద కాలుష్యం నిరోధించడానికి చేపట్టే నిబంధనలను నగరంలో పరిపూర్ణంగా అమలు చేయడం కష్టసాధ్యమే.


పోలీస్ కమిషనర్ నిర్వహించిన ఈ సమావేశంలో ప్రభుత్వం ఉత్సవాల నిర్వహణలో విఫలమవుతోందనే విమర్శలు వచ్చాయి. నిర్వహణ విషయంలో ఆచరణలో వారి ఇబ్బందులు వారికున్నా ముందు జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమవడంతో పాటు ఉదాసీనంగా ఉండడం కూడా సమస్యలను తీవ్రం చేస్తున్నాయి. రెండు దశాబ్దాల కింద లౌడ్‌స్పీకర్ల విషయంలో నగరంలో పోలీసులు చాలా కఠినంగా వ్యవహరించేవారు. అనుమతి లేకుండా ఎవరైనా వీటిని ఉపయోగిస్తున్నారని తెలిస్తే చర్యలు తీసుకోవడం పాతబస్తీ వారికి అనుభవమే. ఇప్పుడు ముఖ్యంగా కొవిడ్ అనంతరం మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. ఉత్సవ నిర్వాహకులు వాహనాలపై డీజే సెట్లు ఏర్పాటు చేసుకుంటుంటే పోలీసులు ముందస్తుగానే ఎందుకు చర్యలు తీసుకోలేదు? నిర్వాహకులకు దీనిపై ఎందుకు అవగాహన కల్పించలేదు? దీనికి ప్రధాన కారణం ముఖ్యంగా పాతబస్తీ మొదలు, పరిసర ప్రాంతాలలో యువకులు పోలీసులను ప్రశ్నించేది ఒక్కటే. నిబంధనలన్నీ మాకేనా? దీనికి వారి వద్ద సమాధానం ఉండదు. అందుకే ఈ విపరీత పరిణామాలు. ఇక్కడ పాతబస్తీ అంశాలను ఎందుకు ప్రస్తావించాల్సి వస్తున్నదంటే నగరంలో జరిగే ఎటువంటి మత పరమైన ఉత్సవాల్లో నైనా ఆ ప్రాంత ప్రభావం అధికంగా ఉంటుంది. అందుకే దిద్దుబాటు చర్యలు మొదటగా అక్కడి నుండే ప్రారంభించాల్సిన ఆవశ్యకత ఉంది.

**లౌడ్‌స్పీకర్లతో శబ్ద కాలుష్యం ఉండదా?**

పోలీస్ కమిషనర్ ఏర్పాటు చేసిన సమావేశంలో మహారాష్ట్రలో డీజేలను నిషేధించడంతో వాటి యాజమాన్యాలు తక్కువ ధరకు ఇక్కడకు తరలించి పెట్టారని చెప్పారు. వారు నగరంలోకి డీజే సామగ్రిని తరలిస్తున్నప్పుడే పోలీసులు ముందస్తు చర్యలు తీసుకొని ఉంటే బాగుండేది. ఈ సందర్భంగా మరో ముఖ్యాంశం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనుకుంటున్నది శబ్ద కాలుష్యంపైననా లేకపోతే డీజేలపైన మాత్రమేనా అనే అంశంపై స్పష్టత రావాలి. ఎందుకంటే ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే అన్ని రకాల ఊరేగింపులలో పెట్టే డీజేలపైనే పూర్తి దృష్టి సారించినట్టు కనిపిస్తుంది. అందుకే పోలీసుల సమావేశంలో డీజేలు, బాణసంచా రెండింటిపై చర్చించారు. ఎక్కడా లౌడ్ స్పీకర్ మాటే ఎత్తలేదు. లౌడ్‌స్పీకర్లపై సమావేశంలో ప్రస్తావించి ఉంటే అందరి మధ్య ఏకాభిప్రాయం కుదిరి ఉండేది. లేకపోతే డీజేల రద్దును సమర్థిస్తున్న పార్టీల రంగు బయటపడేది. మరోవైపు డీజేఈలను నిషేధిస్తే వీటిపై ఆధారపడే వారికి ఉపాధి పోతుందనే ప్రస్తావన కూడా సమావేశంలో వచ్చింది. నిజానికి వారి సంఖ్య స్వల్పంగానే ఉంటుంది. ఒక మంచి చర్య చేపట్టేటప్పుడు ఇలాంటి చిన్న విషయాలకు పరిష్కారాలు కనుక్కోవడం కష్టమేమీ కాదు.

నగరంలో పలు విషయాలలో బుజ్జగింపు రాజకీయాల ప్రభుత్వాలతో పోలీసులు ఏమీ చేయలేక పోతున్నారనేది తెలిసిందే. పోలీసులు తల్చుకుంటే అందరికీ సమ న్యాయంగా కఠిన నియమాలను పాటించగలరు. అయితే వారిపై అన్ని వైపుల నుండి వచ్చే ఒత్తిడులతో సమయానుకూలంగా సాగిపోతున్నారు. వినాయక నిమజ్జనం పూర్తి కాగానే ప్రధాన మీడియా కూడా పలు ప్రాంతాలలో పరిమితి మించిన డెసిబుల్స్ శబ్ద కాలుష్యం జరిగిందని వార్తలను వండి వార్చాయి. సమాజంపట్ల వీరికున్న శ్రద్ధను అభినందించాల్సిందే. వీరు సేకరించిన డేటా సమాచారం అంతా పాతబస్తీయేతర ప్రాంతాలలోనిదే. పాతబస్తీలో కూడా పర్యటించి విషయ సేకరణ చేస్తే మరింత బాగుండేది. శబ్ద కాలుష్యంపై వీరికున్న ఆసక్తిలోనూ వివక్షే కనిపిస్తుంది. వినాయక నవరాత్రుల ముందు జరిగిన మొహరంలో వీరికి శబ్ద కాలుష్యం కనిపించలేదు. అనంతరం జరిగిన మిలాద్ ఉన్ నబి సంబరాల్లో జరిగిన శబ్ద కాలుష్యం, పోకిరీల విన్యాసాలు వీరెవరికీ కానరాలేదు. డిబేట్లూ పెట్టలేదు. వీటిపై చర్చా కార్యక్రమాలు చేపట్టే ధైర్యమూ వీరికి ఉండదు. హిందువుల పండుగలలో, ఉత్సవాలలో లోపాలను జల్లడపట్టే వీరందరికీ ఇతర కార్యక్రమాలు ఏమీ వీరి దృష్టిలో పడవు. పడ్డా బయటపెట్టే దమ్మూ లేదు.


ఆలస్యంగానైనా నగర పోలీసులు మంచి చర్యలు తీసుకోవడానికి పూనుకున్నారు. సమాజంలో ఎటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలన్నా ముందుగా తాము ఆచరించి ఆదర్శంగా నిలవాలి. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో, రాజకీయ పార్టీలు చేపట్టే వివిధ కార్యక్రమాల్లో డీజేలు, బాణసంచాలకు అడ్డూ అదుపే ఉండడం లేదు. డీజేలను నిషేధించడమా? లేదా నిబంధనలతో పెట్టుకోవడమా? ఏదీ అమలు చేయాలన్నా మొదటగా ప్రభుత్వం, రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో ఈ నిబంధనలు కఠినంగా అమలు పర్చడంతోపాటు, ఒకరిపై వివక్ష లేకుండా అందరికీ సమన్యాయం పాటిస్తూ, అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటే ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. లేకపోతే సమయం వచ్చినప్పుడు హడావిడి చేయడం తప్ప ఆచరణలో పెట్టలేరు అనే విధంగా ఈ సమావేశం కూడా ఒక చరిత్రగానే నిల్చిపోతుంది.



**ఐ.వి.మురళీ కృష్ణ శర్మ**
సీనియర్ జర్నలిస్ట్

43

# శివధనుర్భంగం సీతా స్వయంవరం




హరుని చాపము రామునదతి సత్త్వయుక్తి
బెరిగివేడిదె యెక్కు పెట్టుచున్నాడు
అదరకు భూదేవి ఆత్మలో నీవు
చెదరి చలింపకు శేషాహి నీవు
కదక ధరింపుము కమఠేంద్ర నీవు
కదు నేమరకుడు దిక్కరు లార మీకు

రామలక్ష్మణులను వెంటబెట్టుకొని విశ్వామిత్ర మహర్షి మిథిలానగరానికి బయలుదేరి వెళ్లాడు. జనక మహారాజు గౌరవించాడు. విశ్వామిత్రుడు "జనక మహారాజా! నీవద్ద ఏదో ధనుస్సు ఉందని విన్నాము. కాస్త చూపిస్తారా! మా శిష్యులు రామ లక్ష్మణులు చూస్తారు. వారి కోరిక తీరుతుంది. చూసి, సంతోషించి వెళ్లిపోతారు" అన్నాడు. "ఎంత మాట మునిశ్రేష్ఠా! చూడండి, ఇది శివుని విల్లు. సనాతనమైనది. అనాదిగా ఉంటున్నది మా ఇంట్లో. శివధనుస్సును ఎక్కుపెట్టగలిగిన పరా క్రమశాలికి నా కుమార్తె నిచ్చి వివాహము జరి పిస్తానని ప్రకటించి ఉన్నాను. నా కుమార్తె సీత. అయోనిజ – వీర్యశుల్క" అన్నాడు జనకుడు.

అప్పుడు విశ్వామిత్రుడు, "వత్సా, రామ చంద్రా ఆ ధనుస్సు సంగతి చూడు." అన్నాడు – గుర్వాజ్ఞ. అందుకున్న రాముడు – విల్లు ఉన్న పెట్టె తెరిచాడు. ధనుస్సును చూశాడు. చేతిలోకి తీసుకున్నాడు. పైకెత్తాడు. ఎక్కుపెట్టాడు. చెవి దాకా లాగాడు. ఫెళఫెళమని విరిగింది విల్లు. ఆ ప్రక్రియ భయంకరా రావానికి అక్కడ ఉన్న వేలాది నృపతులు తెలివిదప్పి పడిపోయారు. స్పృహలు లేవు ఎవరికీ, విశ్వామిత్ర, జనక రామ లక్ష్మణులకు తప్ప. సీతాదేవి రాముణ్ణి వరించింది. మెడలో పూలహారం వేసింది. సీతారాముల వివాహం వైభవంగా జరిగింది. "రామా, ఇదిగో సీత. నీ సహధర్మచారిణి – నీడలా నిన్ను అనుస రిస్తుంది" అని అప్పగించాడు జనకుడు. రాముని శక్తికి ఇంకో పరీక్ష ముఖ్యమయినది – అశక్తుడికి తన పిల్లనిస్తాడా లేకపోతే జనకుడు తనకు అల్లుడిగా సజ్జనుడయినవాడు మాత్రమే రావాలని కోరుకోలేదు ఆయన. శక్తిమంతుడు కూడా కావాలి. మంచితనం ఉన్న మాత్రాన చాలదు. శక్తి కూడా ఉండాలి. అసమర్థ సజ్జనులవల్ల వాళ్లకూ సుఖం లేదు. లోకానికీ లేదు.

అసలు ఇంకో విషయం ఉంది. శివధనుస్సు ఎవరికి వంగుతుంది? ఎవరికి లొంగుతుంది? శివధనుస్సు అంటే జగత్తు. అనాదిగా ఉంది ఈ సృష్టి. ఈ జగత్తు ఈ ప్రపంచం, ఎవరికి మోక రిల్లుతుంది? నమ్రమవుతుంది? వంచేవాడు కావాలి అంతే. "దునియా ఝుక్‌తీహై, ఝుకానే వాలే చాహియే" వంచగలిగినవాడు ఎవడు? రాముని వంటివాడు మాత్రమే. రాముని శక్తి ముందు మాత్రమే నతమస్తకమవుతుంది జగత్తు. అంటే ధార్మిక శక్తికి మాత్రమే లొంగుతుంది. అధార్మిక శక్తికి లొంగదు, ఎదురు తిరుగుతుంది.

రావణుడు కూడా శివధనుస్సును వంచాలని ప్రయత్నించినవాడే. త్రిలోకాలను తన హస్తంలో ఉంచుకుందామనుకున్నవాడే. వంచగలిగాడా? వంచబోతే వచ్చి అది మీదపడ్డది. దాని క్రింద పాపం నలిగిపోయాడు. గిజగిజలాడాడు. ఎదురుకొట్టిందన్న మాట. తుపాకి వెనక్కి తన్నినట్లు, రావణుడు శక్తిమంతుడే కాని వాడు రాక్షసుడు, అధార్మికుడు. దుష్టుడు. రావణుడు కావచ్చు, దుర్యోధనుడు కావచ్చు, హిట్లరు కావచ్చు, స్టాలిన్ కావచ్చు ఎవరైతేనేం శక్తి ఉందనుకుంటే సరిపోదు. అధికారం ఉంది కదా అంటే పప్పు ఉడకదు. యుక్తాయుక్త విచక్షణ తెలియాలి. మంచి చెడ్డల అవగాహన ఉండాలి. అహంకరిస్తే ఎలా? లోకంకూడా అనుకోవద్దూ? జగత్తు శివునివిల్లు. జడంకాదు. జడం అనుకుంటే ప్రమాదం. శిక్షపడుతుంది. రాముడు సాత్త్విక మహాశక్తి సంపన్నుడు, ధర్మవీరుడు. విజయలక్ష్మి రాముణ్ణే వరిస్తుంది, జగత్తు రామునికే నతమస్తక మవుతుంది – ధర్మా నికే దాసోహ మంటుంది. యతో ధర్మస్తతో జయః – ధర్మం రాముడు, జయం సీత ధర్మాన్ని అంటి పెట్టుకుని జయంఉ ంటుంది. నీడలాగ. ఇదీ మన పరంపర.


**– వైశంపాయన (జాగృతి 03.10.1981)**

ఆధ్యాత్మికం

మన ఋషులు

# అవయవ దానానికి ఆద్యుడు దధీచి

చ్యవన పుత్రుడు దధీచి బ్రహ్మజ్ఞాని, మహా తపస్వి. సత్త్వగుణ సంపన్నుడు. 'పరోపకారార్థం ఇదం శరీరం' అనే ఆర్యోక్తికి నిలువెత్తు నిదర్శనం. లోక కల్యాణ కోసం దేహత్యాగం చేసి అవయవ దానానికి ఆద్యుడిగా నిలిచాడు. బాల్యంనుంచి శివభక్తి పరా యణుడైన ఆయన సరస్వతీనదీ తీరంలో నివ సించాడు. శత్రువులను సయితం మిత్రులుగా మలచ గల 'శాంతి' వనం ఆయన ఆశ్రమం.



ఇంద్రుని నుంచి బృహత్ అస్త్రాలు, బ్రహ్మవిద్య అభ్యసించాడు. తాను నేర్చిన విద్యను ఇతరులకు బోధించరాదని, నిబంధనను ఉల్లంఘిస్తే శిరచ్ఛేదనమే శిక్ష అని ఇంద్రుడు హెచ్చరించాడు. విద్యాతృష్ణతో అందుకు అంగీకరించాడు. ఆ విద్యలను తమకు బోధించాలని కాలక్రమంలో దేవ వైద్యులు అశ్వినీ దేవతలు ఆయనను అర్థించారు. అందుకు తనకు అభ్యంతరంలేదు కానీ ఇంద్రుని నిబంధన అడ్డు వస్తోందని బదులిచ్చాడు దధీచి. శస్త్ర విద్యా నిపుణులైన అశ్వినీ దేవతలు ఆ విద్యలను నేర్వాలన్న పట్టుదలతో, వ్యూహాత్మకంగా దధీచి శిరస్సు ఖండించి అశ్వ శిరస్సును అతికించి మహా శాస్త్రధ్యయనం చేశారు. అది తెలిసిన ఇంద్రుడు ఆగ్రహంతో దధీచి కృత్రిమ శిరస్సును తెగనరికాడు. వెంటనే అశ్వినీ దేవతలు తాము భద్రపరచిన దధీచి

# సత్యభామా స్వాంతం

43




కృష్ణుడు నరకాసురుణ్ణి వధించేందుకు బయలుదేరాడు. యుద్ధానికి గరుడవాహనం సిద్ధమయింది. సత్యభామ "నాథా!నేను కూడా వస్తాను. నీతోపాటు యుద్ధరంగానికి, తీసుకొనిపోవా?" అడిగింది కృష్ణుడిని.

వద్దన్నాడు కృష్ణుడు. "అక్కడ ఏముంటుందనుకున్నావ్. అక్కడ వినిపించేది తుమ్మెదల ఝుంకృతులు కావు. ఏనుగుల ఘీంకృతులు. అక్కడ ఉండేది పుష్ప బాణాలు కావు.. శూలఖడ్గాది సాధనాలు. ఆడవాళ్లకు మీకెందుకు యుద్ధాలు, గిద్ధాలు? రావద్దు. ఇంట్లో ఉండు" అన్నాడు.

సత్యభామ, "కాదు వస్తాను.నీవు ఉంటావు. నీ వెనుక ఉంటాను నేను, నాకేం భయం?" అంది. కృష్ణుడు కాదని ఏమంటాడు? సరే రమ్మ న్నాడు. ఇద్దరూ బయలుదేరారు. కృష్ణుడు పాంచ జన్యాన్ని పూరించాడు. నరకుడు వచ్చాడు. యుద్ధం ఆరంభమయింది.

శ్రీకృష్ణుడు ధనుస్సును సత్యభామకు అందించాడు. తాను గరుత్మంతుడి మీద ఒక పక్కన కూర్చున్నాడు. "నీవు చేయి యుద్ధం" అన్నాడు.

"సిద్ధమే" అంది సత్యదేవి. నారితోబాటు దృష్టిసారించింది. ఇటు కృష్ణుణ్ణి చూస్తున్నది. అటు నరకుణ్ణి చూస్తున్నది. ఆమె మొగం కృష్ణునికి చంద్రబింబం నరకుడికి సూర్యబింబం. ఇటు శృంగారభావం. అటు వీరభావం.

ఆ క్షణంలో సత్యభామాదేవికి మెరపు మెరసినట్లయింది. నరకుణ్ని చూడగానే ఎందుకో వాత్సల్యం పొంగివచ్చింది. శృంగార వీరాలు ఏమైనాయో? ఎందుకో? అవును...అర్థమైంది. నిజమే! ఈ నరకుడెవరు! తనకు పుత్రుడేగా! వరాహావ తారంలో స్వామికి జన్మించాడు. తాను భూదేవి. అప్పుడు వాడితోనా ఇప్పుడు యుద్ధం! ఔరా ఎటువంటి స్థితి ఏర్పడింది. అందుకా స్వామి తన చేతికిచ్చాడు విల్లు! ఏంచేస్తానో చూద్దామనా? పరీక్ష అన్న మాట.


**శ్రీకృష్ణుడు ధనుస్సును సత్యభామకు అందించాడు. తాను గరుత్మంతుడి మీద ఒక పక్కన కూర్చున్నాడు. "నీవు చేయి యుద్ధం" అన్నాడు. "సిద్ధమే" అంది సత్యదేవి. నారితోబాటు దృష్టిసారించింది. ఇటు కృష్ణుణ్ణి చూస్తున్నది. అటు నరకుణ్ణి చూస్తున్నది. ఆమె మొగం కృష్ణునికి చంద్రబింబం నరకుడికి సూర్యబింబం. ఇటు శృంగారభావం. అటు వీరభావం.**


రెండు క్షణాలు నిల్చిపోయింది. సత్యభామ ఇంతలో తెప్పరిల్లింది. స్పృహ తెచ్చుకుంది. కర్తవ్యాన్ని స్ఫురణకు తెచ్చుకుంది. ఒక నిర్ణయానికి వచ్చింది. యుద్ధానికి సన్నద్ధమైంది. ఆయుధాన్ని ధరించింది. ఎంతోసేపు పట్టలేదు. నరకుని తలను ఖండించి వేసింది. తానే చంపిందో కృష్ణుడే చంపాడో? తెలీదు. తెలియని రీతిగా జరిగింది అంతా.

ఇది పుత్రవధే. సందేహం లేదు. లోకంలో కుపుత్రులు ఉంటారు, కుమాత ఉండదు. తాను కుమాత కాదు. సన్మాతే అవుతుంది. జగన్మాత కూడా తానే. అందువల్ల లోకంలో ఎవరిని చంపినా పుత్రులను చంపినట్లే అవుతుంది. ఒక నరకుడేమిటి? మరొకటి కూడా ఉంది. కొడుకు కదా అని నరకుణ్ణి చంపకుండా వదలిపెడితే ఏమవుతుంది? వాడు లోకానికి ఉపద్రవం. అటువంటివాణ్ణి క్షమించటం ఎలా? క్షమిస్తే పుత్ర వాత్సల్యం అవుతుందా? ఎలా అవుతుంది? అది పుత్ర వ్యామోహం అవుతుంది? వాత్సల్యం వేరు, వ్యామోహం వేరు. ధృత రాష్ట్రుడిది పుత్ర వ్యామోహం. దశరథుడి పుత్ర వాత్సల్యం.

సత్యభామాదేవి ఆలోచనలు ఇవి. నరకవధ ఘట్టంలో ఆమెకు పుత్ర వాత్సల్యం అడ్డురాలేదు. అడ్డు వస్తే అది వ్యామోహం అవుతుంది. నరకవధ లోకానికి ఉపకారం, లోకం అంతా జగన్మాతకు సంతానం. ఈ సంతానాన్ని రక్షించాలి. అందుకు ఆ ఒకడిని హతమార్చక తప్పదు. ఇదే సిద్ధాంతం.

నరకాసుర వధ ప్రసంగంలో పరాక్రమాన్ని ప్రదర్శించిన ఒక వీరనారీమణి మాత్రమే కాదు, సత్యభామ పుత్ర వాత్సల్య సమూపేత అయిన ఒక ఆదర్శ మాతృమూర్తి కూడా.

**– దోనెపూడి వెంకయ్య, (జాగృతి 24.10.1981)**

---

నిజ శిరస్సును అతికించారు. అస్త్రశస్త్రాలు ఉపయోగించకుండా దేవదానవులు పరస్పర ఒప్పందానికి రావడంతో, దేవతలు తమ అస్త్రాలను దధీచి ఆశ్రమంలో భద్రపరిచారు. ఏళ్లు గడిచినా వారు ఆయుధాలు తిరిగి తీసుకోలేదు. దధీచి వాటిని జలంగా మార్చి తాగివేయగా, వాటి శక్తి ఆయన ఎముకలకు అవి శక్తిమంతగా మారాయి.

విశ్వరూపుడు అనే మహర్షి తపోయజ్ఞాలతో నానాటికి బలపడసాగాడు. రాక్షస అంశ గల ఆయన వల్ల ఏనాటికైనా తమకు ముప్పుతప్పదనుకున్న ఇంద్రుడు అతనిని సంహరించాడు. దాంతో ప్రతీకారేచ్ఛతో రగిలిపోయిన విశ్వరూపుడి తండ్రి త్వష్ట ప్రజాపతి గొప్ప హోమం చేయడంతో అగ్ని గుండం నుంచి వృత్రాసురుడు అనే రాక్షసుడు వెలువడ్డాడు. ఎలాంటి లోహాలతో రూపొందిన ఆయుధాలతో మరణం లేకుండా వరం గల ఆతని ఆగడాలు మితిమీరాయి. 'వృత్రాసురుడిని గెలవడం త్రిమూర్తులకు కూడా దుర్లభం. అతని అంతానికి సరికొత్త ఆయుధం అవసరం. మహాజ్ఞాని, అమిత తపస్సంపన్నుడు, జితేంద్రియుడు దధీచి వల్లనే అది సాధ్యం. ఆయన ఎముకలతో చేసిన ఆయుధాలే వృత్రాసురుడి మరణ కారకాలు' అని శ్రీమహావిష్ణువు సలహా ఇచ్చాడు. అలా ఇంద్రాది దేవతలు ఆ మహర్షిని దర్శించి పరిస్థితిని వివరించారు. 'మరణానంతరం బూడి దయ్యే ఈ శరీరం దేవ కార్యానికి ఉపకరిస్తే ఈ పాంచభౌతిక దేహానికి అంతకంటే పరమార్థం ఏముంటుంది?' అంటూ యోగశక్తితో దేహత్యాగం చేశాడు. ఆయన వెన్నెముకతో దేవశిల్పి విశ్వకర్మ వజ్రాయుధం, 'బ్రహ్మ శిరోనామకం' అనే విల్లును ఇంద్రుడికి, దిక్పాలకులకు ఇతర ఆయుధాలు చేసి ఇచ్చాడు. ఆయన కుమారుడు పిప్పలుడు కూడా గొప్ప తపస్వి.

**– రామచంద్ర రామానుజ**


---

**వివేకానంద సూక్తిశతి**



**The education which does not help individuals to equip them selves for the struggle of life, which does not bring out strength of character, a spirit of philanthropy and the courage of a lion - is it worth the name?**

సద్గుణాలు బెంచు సంఘ సేవను బెంచు
ధైర్యమిచ్చు విద్య ధాత్రి వలయు
వెలిగి జీవితమున గెలిపించునదె విద్య
వినుడి స్వామి సద్వివేకవాణి!!



బండిరాజుల శంకర్

కథ

“మీ అల్లుడికి టూర్లెక్కువ. నాకేమో బదిలీలు. మీ మనవడిప్పుడు తొమ్మిదిలోకొచ్చాడు. వైజాగులో మంచి స్కూల్సున్నాయి. మీ దగ్గరికి పంపేద్దామని అంటున్నారాయన” అదీ అమ్మాయి ఫోను.

నేను కాలేజిలో ప్రొఫెసరుగా రిటైరై ఏడాదయింది. ప్రైవేట్ కంపెనీలో అకౌంటెంటుగా పనిచేస్తున్న నా భార్య రాధకింకా మూడేళ్ల సర్వీసుంది. ఉన్నదిద్దరమే కాబట్టి– మనవణ్ణి దగ్గరుంచుకుంటే, మాకూ చేతిలో అందొచ్చిన కుర్రాడుంటాడు. కానీ ఓ సమస్యుంది– రెణ్ణెల్లుగా నాకూ రాధకీ మాటల్లేవు. ఆలుమగల కలహమే కదా అద్దం మీద ఆవగింజో, వడ్లగింజలో బియ్యపుగింజో అనుకుందుకు లేదు. వ్యవహారం విడాకులనుకునే దాకా వచ్చింది. ఇలాంటప్పుడు మా మధ్యకి మరో మనిషి.

దాంపత్యంలో ఏకాంతం మాధుర్యాన్నిస్తే, బంధుమిత్ర సమేతం అనుబంధాన్నివడం– మాకు స్వానుభవం. కాపురం మొదట్లోనే– మేమిద్దరం, మాకిద్దరు. ఆ ఇద్దరూ నా తమ్ముడూ, చెల్లెలూ! వాళ్లు వెళ్లేక మా బావమరిదో ఏడాదున్నాడు. మా ఇల్లు చదువుకి అచ్చొస్తుందంటూ రాధవైపు నుంచో, నావైపు నుంచో ఎప్పుడూ ఒకరోఇద్దరో కజిన్సు మాతో ఉండేవారు. ఇంకా పరీక్షలనీ, ఇంటర్వ్యూలనీ, వ్యాపారం పనులనీ– కొందరొచ్చేవారు. చుట్టపు చూపులు సరేసరి!

మాకిద్దరు పిల్లలు. వైద్యసదుపాయాలు బాగున్నాయని– అత్తమామల ఆధ్వర్యంలో రెండు పురుళ్లూ ఇక్కడే పోసుకుంది రాధ. పిల్లలు కాస్త పెద్దవాళ్లయ్యే దాకా– అమ్మ, పినతల్లి, అత్తగారు, పిన్నత్తగారు వారివారి వీలునుబట్టి మాకు సాయంగా ఉండేవారు. ఎవరొచ్చినా ఇంట్లో మనుషుల్లా కలిసిపోవడంవల్ల – మా ఇల్లొక ఆహ్లాద ప్రపంచంలా ఉండేది. ఆర్థికపరంగా అరమరికలు లేకపోవడం వల్ల– అవగాహనకూ లోపముండేది కాదు.

పిల్లల చదువులయ్యాయి. పెళ్లిళ్లయ్యాయి. ఉద్యోగరీత్యా వాళ్లు దూరప్రాంతాల కెళ్లారు. తర్వాత నాన్న ఊళ్లో పొలాల్ని కౌలుకిచ్చేసి మకాం మా దగ్గరికి మార్చేశాడు. నా రిటైర్మెంటుకి రెండేళ్లముందు అమ్మ, రెణ్ణెళ్లకిముందు నాన్న– మమ్మల్ని శాశ్వతంగా వదిలి వెళ్లిపోయారు. ఇన్నేళ్లకి మాయింట్లో మేమిద్దరమే మిగిలాం!


మాది ప్రేమపెళ్లి కాదు. పెళ్లయ్యేక ప్రేమించుకున్నాం. ప్రేమించుకుంటూనే ఉన్నాం– నేను రిటైరయ్యేదాకా!

పెళ్లయ్యేక హనీమూన్ ఆలోచనే లేదు మాకు. పెద్ద కుటుంబాల నుంచొచ్చామేమో– పడకగది ప్రత్యేకంగా ఉండడమే గొప్పనిపించేది. ఐనా ఇంట్లో మేమిద్దరమే ఉండే రోజులూ ఉండేవి. మా దాంపత్యానికది శుక్లపక్షం అనేది రాధ. మిగతాది కృష్ణపక్షం.

శుక్లపక్షంలో ‘జగతిని ఉన్నది మేమిద్దరమే’! కృష్ణపక్షంలో ‘చల్లని హృదయాలకు చక్కని ప్రతిబింబం’. అదీ మా భావన.

రానున్న అమావాస్యకోసం, రెండువారాల కృష్ణపక్షాన్ని అమితోత్సాహంగా గడిపి, దీపావళి వేడుక చేసుకునే సంస్కృతి మనది. ఇంట్లో నలుగురు మసలుతుంటే– ఆహ్లాదంగా అనిపించడం సహజమే! కానీ రాధ ఒకసారి, ‘ఎన్నో దాంపత్యాల్లో శుక్లపక్షం ఏళ్ల తరబడి ఉంటోంది. మనకది తీరనికోరిక’ అన్నప్పుడు, నా మనసులో మాటే చెప్పిందా అనిపించింది.

తీరా తీరని కోరిక తీరే సమయమొస్తే– అది



# కృష్ణపక్షం

జొన్నలగడ్డ రామలక్ష్మి

వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది



దూరపు కొండైపోతుందని ఇద్దరం అనుకోలేదు.

నా రిటైర్మెంటు తొలిదినాల్లో, ''ఆడవాళ్ల ప్రపంచం చాలా చిన్నది. పెళ్లికి ముందు పుట్టింటి వారు మాత్రమే ఉండే ఆ ప్రపంచంలో- పెళ్లయ్యేక భర్త, పిల్లలు చోటు చేసుకుంటారు. ఇప్పుడు పిల్లలకి వాళ్ల ప్రపంచం వేరే ఏర్పడింది. ఇక మనం మనిద్దరమే ప్రపంచంగా ఉంటూ- ఇన్నేళ్ల తర్వాత లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందాం" అంది రాధ.

"నీలో ఈ కోణముందని వయసులో ఉన్నప్పుడే తెలిస్తే బాగుండేది. రిటైర్మెం టు ముందు చెప్పావ్!" అన్నాను నవ్వి.

దానికి రాధ, "రిటైర్మెంటు ఉద్యోగానికి. రొమాన్సుకి కాదు" అంది చప్పున.

"ఇప్పుడు కాదు, ఈ మాట నువ్వు రిటైరయ్యేక అంటే ఇంకా సంతోషిస్తాను" అన్నాను చిలిపిగా.

రొమాంటిక్‌గా నవ్వింది రాధ. ఆ నవ్వు ఓ నెల్లాళ్లుందేమో! ఆ తర్వాత.

బయటికెళ్లేది రాధ ఒక్కతే కాబట్టి- ఆలస్యంగా నిద్ర లేస్తున్నాం. లేచేక తను చీర సింగారించు కుంటుంటే, నేను ఫలహారం సిద్ధం చెయ్యాలి. పనిమనిషిని చూసుకోవాలి. బట్టలు వాషింగ్ మిషన్‌లో వెయ్యాలి. తనెళ్లేక వంట చేసి, మధ్యాహ్నం ఆఫీసుకి లంచి బాక్సు తీసుకెళ్లివ్వాలి. సాయంత్రం తనొచ్చేసరికి కాఫీ అందివ్వాలి.

ఇంట్లో ఎవరైనా ఉన్నప్పుడు తలోపనీ అందుకునే వాళ్లు కాబట్టి భారం తెలిసేది కాదు. అదీకాక ఇంటిపనుల విషయంలో చెప్పింది చెయ్యడమే తప్ప బుర్ర పెట్టలేదు. అందువల్ల వంటతోసహా, ఏ పనీ సక్రమంగా ఉండేది కాదు.

నా వంట నేనే తినలేక, బయట్నించి తెప్పిద్దామన్నాను. రాధ ఒప్పుకోలేదు, 'రోజూ తింటే బయటి తిండీ మొహం మొత్తేస్తుంది. సెలవురోజుల్లో తెప్పించు కుందాం. అప్పుడిద్దరికీ పనుండదు. సరదాగా గడపొచ్చు" అంది. అలా నెల్లాళ్లు గడిచేసరికి బయటి తిండి విసుగొచ్చి- నా వంటే బాగుందనిపించింది.

''నాకూ అలాగే అనిపించింది. కానీ సెలవునాడూ మీకు వంటెందుకని ఆలోచిస్తున్నాను" అంది రాధ.

"అంటే సెలవురోజూ వంట చెయ్యవా?'' అన్నాను ఉక్రోషంగా. వెంటనే, "నేను హోంమేకరుగా ఉన్నప్పుడు- మీ సెలవు రోజులు గుర్తు చేసుకోండి. ఇప్పుడు మీరు హోంమేకరు మరి!" అని కొంటెగా నవ్వింది రాధ.

ఉక్రోషం మరింత పెరిగిపోగా, "అంటే, పగ తీర్చుకుంటున్నావా?" అన్నాను.

''మన మధ్య పగలకు ఆస్కారముందని మీకనిపిస్తే- ఏమో, అలాగే అను కోండి. నా విషయానికొస్తే- వంట్లో ఇదివరకటి ఓపిక లేదు. ఆపైన వంటిల్లు పేరు చెబితేనే యాక్ అనిపిస్తోంది" అంది రాధ గంభీరంగా.

అర్థమైంది. తను ఆఫీసుకెడుతూ ఇంటిపన్లు చెయ్యలేదిప్పుడు. నాకాఫీసు పని తప్పింది కాబట్టి ఇప్పుడు ఇంటిపని పూర్తిగా నాదే!

గుండెల్లో రాయిపడింది. తిండిపోతును కాదు కానీ, నాకు జిహ్వాచాపల్య ముంది. పులుపూ కారం ఇష్టం. నేను తినే పుల్లట్లు, చల్లపుణుకులు బయట దొరకవు. బయట దొరికే మిర్చిబజ్జీ, పకోడీలూ నాకు నచ్చేలా ఉండవు.

అవన్నీ నాకోసం నేర్చుకుని నాకు నచ్చేలా చేసి పెట్టేది రాధ. అబద్ధమెం దుకూ- తన వంట నాకు చాలాచాలా ఇష్టం.

."నీకు వంటిల్లు 'యాక్' అనిపిస్తే- నష్టం నీకే! జీవితమంతా నా వంటే తినాలి" అన్నాను.

"మీరు నాకోసం వండిపెట్టాలి కానీ- ఈ జీవితమేమిటి? ఇంకో జన్మెత్తడానికీ సిద్ధం నేను" అంది రాధ.

నన్నేడిపించడానికలా అందనుకున్నాను కానీ- రోజులు, వారాలు, నెలలు- గడిచినా రాధకు నా వంటంటే విసుగు పుట్టలేదు. వాటం చూస్తే జీవితమంతా ఇలాగే గడపడానికి సిద్ధమైనట్లుంది.

ఏంచెయ్యాలో తెలియక ఎదురుదాడి మొదలెట్టాను. నాకొచ్చే పెన్షను తనకొచ్చే జీతంకంటే తక్కువ కాబట్టి నన్ను చిన్న చూపు చూస్తోందని సెంటిమెంటు మీద కొట్టాను.

"చిన్నచూపు సంగతి తెలీదు కానీ, మీరిప్పుడు నాలుగేళ్ల మన బాబుని గుర్తు తెస్తున్నారు" అని నవ్వేసింది రాధ.

ఆ పరిణతికి చేరిన రాధని ఎలా దారికి తేవాలో తెలియక, మిత్రుడు రాంకుమార్‌కు ఫోన్ చేశాను. వాడూ నాతోఎతాటే రిటైరయ్యాడు. వాడి పెళ్లాం కూడా ఇంకా ఉద్యోగం చేస్తోంది.

నా కథ విని, "కర్ణుడికి కవచకుండలాల్లా, మగాడికి పురుషాహంకారాన్ని సహజం చేసిన సంస్కృతి మనది. అర్ధాంగి అంటూనే, తెలిసో తెలియకో- అలవోకగా భార్యల మనసు నొప్పించే స్తుంటాం. ఆ నొప్పెలాగుంటుందో తెలుసు కుందుకు- నాకొచ్చినట్లే నీకూ అవకాశమొచ్చిందన్న మాట!" అన్నాడు కుమార్.

అవతల కుమార్‌కు బదులు రాధే మాట్లాడిందా అనిపించింది, "అలాకాదు. ఇంకో మాట చెప్పు" అన్నాను.

"పెళ్లికి ముందే రాధకి ఇంటిపనులన్నీ వచ్చని నేననుకోను. కాపురానికొచ్చి అన్నీ నేర్చుకుని, వంకలెన్నలేనంత ప్రావీణ్యం సాధించింది. అదీ ఆడవాళ్ల అంకిత భావం. అదే అంకితభావం నీకూ ఉంటే-ఈపాటికి నీకూ ఆ పనుల్లో అంతటి ప్రావీణ్యం ఉండేది. మరో మాట! నీ భార్య నీకిష్టమైన

వన్నీ అడిగి తెలుసుకుని, నిన్ను మెప్పించే వంటలు నేర్చుకుంది. నువ్వెప్పుడైనా ఆమెకిష్టమైనవి వండి పెట్టాలని మాటవరసకైనా అనుకున్నావా?" అన్నాడు కుమార్.

ఎక్కడో తగిలింది నాకు. తమాయించుకుని, "నా వంటెలా ఏడ్చిందో నాకు తెలుసు. అలాంటి తిండి తింటున్నందుకైనా నామీద జాలిపడుతుందను కున్నాను" అని మాట మార్చాను.

"నువ్వు నీ గురించే ఆలోచిస్తున్నావు కానీ, నువ్వొండిందేగా తనూ తింటోంది. తన వంట పాడైతే నీ స్పందన ఎంత భీకరంగా ఉండేదో గుర్తు చేసుకో. తను నీ వంటని ఒక్కరోజైనా వేలెత్తి చూపిందను కోను. అదీ ప్రేమ! ఆ ప్రేమని ఆస్వా దించాలి కానీ జాలికోసం తాపత్రయపడకూడదు'' అన్నాడు కుమార్.

"వాటం చూస్తే– రిటైరయ్యేక నిన్ను స్త్రీవాదం పూనినట్లుంది. ఉపన్యాసాలాపి, తనని మార్చే ఉపాయమొకటి చెప్పు"

"ఆడదానికి తగిన గుర్తింపు, గౌరవం ఇమ్మనే వాళ్లను స్త్రీవాదులనే పురుషాహంకారంనుంచి బయటపడ్డమే, ఈ సమస్యకు పరిష్కారం. అది నీవల్లకాదంటావూ– విడాకుల పేరుతో బెదిరించు. నేనింకా వాడలేదు కానీ, మన ఆడాళ్లు విడాకుల అస్త్రానికి లొంగితీరుతారని నా నమ్మకం. ప్రయోగించి చూడు. ఫలిస్తే నాకూ ఉపయోగం" అన్నాడు కుమార్!

"ఆడదానికి తగిన గుర్తింపు, గౌరవం ఇమ్మనే వాళ్లను స్త్రీవాదులనే పురుషాహం కారంనుంచి బయటపడ్డమే, ఈ సమస్యకు పరిష్కారం. అది నీవల్లకాదంటావూ– విడాకుల పేరుతో బెదిరించు. నేనింకా వాడలేదు కానీ, మన ఆడాళ్లు విడాకుల అస్త్రానికి లొంగితీరుతారని నా నమ్మకం. ప్రయోగించి చూడు. ఫలిస్తే నాకూ ఉపయోగం" అన్నాడు కుమార్!



కుమార్‌కు తన భార్యను లొంగదీసుకోవాల నుందనీ, ధైర్యం చెయ్యలేక సర్దుకుపోతున్నాడనీ అర్థమైంది నాకు. నాకోసం కాకుండా, విడాకుల అస్త్రాన్ని వాడికోసం వాడాలన్న భ్రమని కల్పించుకుని, నాలోని అపరాధభావాన్ని తొలగిం చాను. ఒకరోజు– "నువ్వు రిటైరవడానికింకా మూడేళ్లుంది. అంత వరకూ మనం విడాకులు తీసుకుందాం" అన్నాను రాధతో.

రాధ చలించలేదు, "విడాకులంటే ఇన్సూరెన్సు పాలసీ అనుకున్నారా– ఇన్నేళ్లకని తీసుకుందుకు" అంది చిరాగ్గా.

"ఆడదానికి పెళ్లి ఇన్సూరెన్సులాంటిదే మరి" విసిరాను.

"అలాంటభిప్రాయం మీకున్నప్పుడు– మూడేళ్లకే ఎందుకు– శాశ్వతంగానే విడాకులు తీసుకుందాం. మిమ్మల్ని మనోవర్తి కూడా అడగను. కావాలంటే మీకే మనోవర్తి ఇస్తాను" కసిరింది రాధ.

"ఇదిగో– ఈ పొగరే– ఇప్పుడు కొత్తగా వచ్చింది. నేను రిటైరయ్యేననే కదా– ఈ అలుసు" అన్నాను.

"రిటైరయ్యేకనే ఈ కాంప్లెక్సు మీలో మొదలైంది. నేనింకా సర్వీసులో ఉన్నాన నేగా మీ అక్కసు" అంది రాధ. "ఇలా మాటకి మాట– ఇదివరకెప్పుడైనా చెప్పేవా?"

"చెప్పి ఉండాల్సింది. విడాకులు ఎప్పుడో తీసుకునేవాళ్లమేమో"

పౌరుషమొచ్చింది నాకు, "సరే! రేపు వెళ్లి లాయర్ని కలుద్దాం" అన్నాను.

''లాయర్ని కలిసేముందు – విడాకుల నియమాలూ నిబంధనలూ తెలుసు కోవద్దూ! దరఖాస్తు పెట్టేసరికి ఓ ఏడాదైనా మనమిద్దరం విడిగా ఉండాలిట" అంది రాధ.

గతుక్కుమన్నాను. అంటే రాధ నాకంటే ముందే విడాకులకి సిద్ధపడిందా?

"సరే– ఐతే వేరే వెళ్లి ఉండు! కానీ ఇప్పటికిప్పుడు ఎక్కడికెడతావు? మీ కంపెనీ క్వార్టర్సు ఇస్తుందేమో అడుగు. అంతవరకూ టైమిస్తాను'' అన్నాను బింకంగా.

"నేనెందుకూ వెళ్లడం! ఇల్లు నా పేరునుంది. రిటైరైన మీకు క్వార్టర్సుండవు. అద్దెకొంప వెతుక్కో వాలి. ఆ ఇచ్చే అద్దేదో నాకే ఇస్తే, మీకే ఓ వాటా ఇస్తాను" అందామె.

అదేమిటో, రిటైరైనప్పట్నించీ మాటల్లో రాధదే పైచేయి. ఇల్లు రాధ పేరున ఉన్నమాట నిజమే కానీ– డబ్బు ఇద్దరం సమంగా పెట్టాం. పిల్లలొస్తే ఉండ డానికి వీలని– ఏ భాగానికా భాగంలో అన్ని సదుపాయాలూ ఉండేలా ఇంటిని మూడు వాటాలు చేశాం. ఆ రోజుల్లో డబ్బైనా, ఇల్లైనా– నేను, నాది అనేది తెలియదు. అన్నీ మనవి, మావి. కానీ ఇప్పుడిది ఊహించని పరిస్థితి. "సరే, అద్దె ఎంతో చెప్పు. నా వాటా చూపిస్తే, అందులోకి మారిపోతాను" అన్నాను. "అద్దేదేముంది? విడాకులొచ్చేదాకా, నాకొండిపెట్టండి చాలు" అంది రాధ.

తనకిదంతా వేళాకోళంగా ఉన్నదని అర్థమైంది, "నీకు వంట చెయ్యడమా? ఈ రోజు నుంచి మనమధ్య మాటలే ఉండవు" అన్నాను కోపంగా. అని రెణ్ణెల్లయింది– మామధ్య ఇంకా మాటల్లేవు. ఇప్పుడు అమ్మాయి మనవణ్ణి పంపిస్తున్నట్లు రాధకి ఫోన్ చేసింది. రాధ ఆ విషయం నాకు మెసేజ్ చేసింది. ఏంచెయ్యాలి?

* * *

"సారీరా! ఇప్పుడు రాలేను. ఇంకో పది నిమిషాల్లో ఎయిర్ పోర్టుకి వెడుతున్నా" అన్నాను ఫోన్లో గట్టిగా.

నిజానికి నాకు ఫోనేం రాలేదు. రాధతో మాటల్లేవుగా– ఆమెకు విషయం చెప్పడానికి అదో చిట్కా! కానీ రాధ అప్పటికే సిద్ధంగా ఉంది.

క్యాబ్ బుక్ చేశాను. ఇద్దరం వెనక సీట్లలో ఒకరికొకరు తగలకుండా పక్క పక్కనే కూర్చున్నాం.

విమానం టైముకే వచ్చింది. అల్లుడి స్నేహితుడు – మా మనవడు కృష్ణని మాకప్పగించి వెళ్లాడు.

కృష్ణని చూసి ఏడాదయింది. బాగా పొడు గయ్యాడు. మమ్మల్ని చూస్తూనే పరుగున వచ్చి హత్తుకున్నాడు.

ఈసారి క్యాబులో వెనకసీట్లో మేమిద్దరం– మా మధ్య కృష్ణ.

కృష్ణ చాలా ఉత్సాహంగా ఉన్నాడు. వాడికి మాతో గడపాలని ఎన్నాళ్ల నుంచో మనసుట. "డాడీ, మమ్మీ– ఎప్పుడూ ఫైటింగులే! చిరాకొచ్చేస్తోంది. చదువు పేరుతో మీదగ్గరుండాలని పట్టుబట్టి వచ్చేశాను" అన్నాడు.

తడబడ్డాను. మామధ్య గొడవలే ఉండవని బంధువర్గమంతా పెద్ద ఎత్తున ప్రచారముంది. కానీ కృష్ణ ఇక్కడికి రావడానికి అదే కారణమంటే– ఇబ్బందిగా అనిపించింది. తమాయించుకుని, "థాంక్సురా! ఐతే ఈ క్షణంనుంచీ, అమ్మమ్మా నేనూ ఒకరితో ఒకరు మాట్లాడుకోం. ఇద్దరం నీతో మాత్రమే మాట్లాడతాం" అన్నాను, నా పంతం సడలదని రాధకి సూచిస్తూ.

రాధ కిసుక్కున నవ్వి, "అవున్రా! తాతయ్యకీ నాకూ మాట్లాడుకోవడాల్లేవ్. ఇద్దరికీ నీతోనే మాటలు!" అంది. తన పంతం తనది.

కృష్ణకిది కొత్తగా తమాషాగా అనిపించింది. చాలా సరదా పడ్డాడు.

ఇంటికెళ్లేసరికి రాత్రి ఎనిమిది. "జొమాటోకి ఆర్డరిస్తాను. ఏంకావాలో చెప్పు" అన్నాను.

"ఏంకావలో చెప్పరా! మరి నీకిష్టమని పూరీ– కూర ప్లాన్ చేశాను" రాధ ఇంకా ఏదో అనబో తుండగా, "కూరంటే టమేటాయే కదూ! అదే కావాలి" అన్నాడు కృష్ణ ఠక్కున.

ఏమంటుందోనని రాధని ఓరగా చూశాను.

తను ఆరోజు ఆఫీసుకెళ్లింది. సాయంత్రం

ఎయిర్ పోర్టుకొచ్చింది. రాత్రి ఎనిమిది దాటేక పూరీ–కూరచేస్తానంటోంది– అదీ 'యాక్' అనిపించే వంటింట్లోకెళ్లి.

"నాకు పూరీ–కూర నచ్చదురా! రవ్వదోశ తెప్పించుకుంటాన్లే జోమాటో నుంచి" అన్నాను.

"నీతో కలిసి తింటేనే నాకు మజా! నాకోసం పూరీ–కూర తినవా?" అన్నాడు కృష్ణ నాదగ్గరకొచ్చి చెయ్యి పట్టుకుని. ఆ స్పర్శలో సమ్మోహనం. తెలియని పరవశం.

ఆ రోజు విచిత్రమే! నాకోసం అరగంటైనా వంటింట్లో గడపనన్న రాధ, మనవడి కోసం గంటన్నర శ్రమించి పూరీ–కూర చేసింది. ఎప్పుడైనా రాధ పూరీ చేయాల్సొస్తే– ఒక్కసారి కూడా నోటబెట్టని నేను– ఆ రాత్రి ఆరు పూరీలు తిన్నాను. అలా జరిగినందుకు అటు రాధకీ, ఇటు నాకూ కూడా అసంతృప్తి లేదు. ఎందుకంటే మాటల్లేకపోయినా– మేమిద్దరమూ మనవడు కృష్ణ పక్షమే! కృష్ణపక్షం అన్న భావనతో– నా మానసమందెదో తళుక్కుమన్నది. 'ఇంట్లో మనమిద్దరమే ఉంటే శుక్లపక్షం. మనమధ్య ఇతరులుంటే– అది కృష్ణపక్షం' అది రాధ ఒకప్పుడన్న మాట!.

ఇప్పుడింట్లో ఇద్దరమే ఉన్నాం కాబట్టి– మాకిది శుక్లపక్షం. కానీ మాటల్లేక మాకిది శుష్కపక్షమైంది.

మా మధ్యకు మరోవ్యక్తి వచ్చాడు కాబట్టి మాకిది కృష్ణపక్షం. అ వచ్చిన వ్యక్తి మా ఇద్దర్నీ తన పక్షం చేసుకున్నాడు కాబట్టి మామధ్య శుష్కపక్షం తొలగిపోయింది. అంటే కృష్ణపక్షమే మాకు శుక్లపక్షమయిందా?

దాంపత్యంలో ఏకాంతం మాధుర్యాన్నిస్తే, బంధుమిత్రసమేతం అనుబంధాన్ని స్తుంది. మాధుర్యానికి అనుబంధం జత కలిస్తేనే– దాంపత్యం అనశ్వరమై దేహమున్నంత కాలం మనగల్గుతుంది.

రోజులో వెలుగు శుక్లపక్షం. చీకటి కృష్ణపక్షం. చీకటిలో తనువుకీ మనసుకీ లభించే విశ్రాంతితో– తర్వాత వచ్చే వెలుగుని సద్వినియోగం చేసుకోగలడు మనిషి. చీకటి వెలుగుల్లో ఏది లోపించినా మనిషి మనుగడకే ప్రమాదం!

రిటైరయ్యేదాకా రసమయమైన మా దాంపత్యం, నేను రిటైరయేక రసహీనమై రసభంగానికి దారితియ్యడానికి కారణం తెలిసింది. దాంపత్యంలో చిన్న కుటుంబాలనే ఇష్టపడుతున్న కొత్త తరాల సమస్యలకూ అదే కారణమనీ నాకనిపించింది.

దాంపత్య సమస్యలకు పరిష్కారం ఉమ్మడి కుటుంబవ్యవస్థలోనే ఉంటుందని నొక్కిచెప్పలేం. కానీ సమస్యపట్ల అవగాహన ఏర్పడితే– పరిష్కారం సులభమవచ్చు.

ఇప్పుడు మాయింట్లో కృష్ణపక్షం నడుస్తోంది. అది శుక్లపక్షంలా మాధుర్యాన్నిస్తోంది.

ఇది అంతం కాదు, ఆరంభమే! ★



# విజయదశమి ఉత్సవాలు





**మిర్యాలగూడ :** రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ విజయదశమి ఉత్సవం మిర్యాలగూడలో అక్టోబర్ 6న జరిగింది. ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త రేపాల అంతయ్య, వక్తగా ఆర్ఎస్ఎస్ తెలంగాణ కార్యకారిణి సభ్యులు రాంపల్లి మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో భాగంగా మిర్యాలగూడ పురవీధులలో స్వయంసేవకులు పథసంచలన్ (రూట్‌మార్చ్) చేశారు. ఈ ఉత్సవంలో 500 మంది స్వయంసేవకులు పాల్గొన్నారు.

**బోయిన్‌పల్లి :** అక్టోబర్ 6న కొంపల్లిలోని ఏఎమ్ఆర్ గార్డెన్‌లో విజయదశమి ఉత్సవం జరిగింది. వనవాసి కళ్యాణాశ్రమం అఖిల భారతీయ మార్గదర్శక్ సోమయాజులు ముఖ్యవక్తగా పాల్గొన్నారు. మహేంద్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ రాజీవ్ చౌహాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో భాగంగా వీధులలో స్వయంసేవకులు పథసంచలన్ చేశారు.





**భాగ్యనగర్:** మధురానగర్‌లోని (బర్కత్‌పురాభాగ్) పాలిటెక్నిక్ కళాశాలలో ఆర్ఎస్ఎస్ విజయదశమి విద్యార్థి ఉత్సవం అక్టోబర్ 6న జరిగింది. 200 మంది స్వయంసేవకులతో పథసంచలనం జరిగింది. పథసంచలనం తర్వాత జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అరోరా విద్యాసంస్థల చైర్మన్ డా॥ నిమ్మటూరి రమేశ్‌బాబు, ప్రధాన వక్తగా తెలంగాణ సహప్రాంత ప్రచారక్ ప్రభుకుమార్ పాల్గొని ప్రసంగించారు. మొత్తం 600 మంది స్వయంసేవకులు పాల్గొన్నారు.







# మళ్లీ బొమ్మ

**అదేల మరల రామాయణంబు అన్న విశ్వనాథ వారి పద్యం గురించి వాళ్లకి తెలుసో లేదో కానీ, 'రామాయణ్: ది లెజెండ్ ఆఫ్ ప్రిన్స్ రామా' యేనిమేషన్ చిత్రరూపంలో భారతీయులందరి ముంగిటకి వస్తున్నది. 1993లో నిర్మించిన ఈ చిత్రం ఇంతకాలానికి థియేటర్లలో ప్రదర్శిస్తున్నారు. 450 మంది కళాకారులు కలసి యేనిమేషన్ పద్ధతిలో రామకథని ఈ తరం వారికి అందిస్తున్నారు. భారతీయ పురాణానికి జపాన్ శైలిలో యేనిమేషన్ సృష్టి చేశారు. యూగో సాకో దర్శకత్వంలో కొయిచీ సాసకో, రామమోహన్ సహాయ దర్శకులుగా ఈ యానిమేషన్ రామాయణం రూపుదిద్దుకున్నది. భారత-జపాన్ కళా తాత్విక సంగమంగా ఈ చిత్రాన్ని అభివర్ణిస్తున్నారు. భారతీయ పురాణం ఆధారంగా, జపాన్ యానిమేషన్ శైలితో ఈ చిత్రాన్ని నిర్మించారు.**

ఎన్నో ప్రత్యేకతలు కలిగిన జపనీస్ యానిమేషన్ శైలిలో ప్రపంచ ప్రేక్షకులు కోసం దీనిని రూపొందించారు. గ్రీక్ పిక్చర్స్ ఇండియా సంస్థ రామాయణ్ ప్రచార కార్యక్రమం ఇటీవల ఢిల్లీలో ఆరంభించింది. ప్రీమియర్ షో సందర్భంగా గ్రీక్ పిక్చర్స్ ఇండియా సీఈఓ మోక్షా మోద్గల్ కొన్ని విషయాలు వెల్లడించారు. ఈ ప్రదర్శన పట్ల అన్ని వయసుల వారు ఆసక్తి చూపించినందుకు మొదట ఆమె ధన్యవాదాలు తెలియచేశారు. వాల్మీకి రామాయణం ఆధారంగానే ఈ చిత్రం నిర్మించినట్టు ఆమె మాటలను బట్టి తెలుస్తున్నది. వాల్మీకి రాసిన ఈ మహాకావ్యం ద్వారా జపాన్-భారత్‌ల మధ్య సాంస్కృతిక వారధి నిర్మాణమే కాకుండా, కళాత్మక విలువల వినిమయం కూడా జగిందని భావిస్తున్నట్టు ఆమె వెల్లడించారు. అక్టోబర్ 18న ఈ యేనిమేషన్ రామాయణ్ చిత్రం భారతదేశంలో విడుదల కానున్నది. ఇంగ్లిష్, హిందీ, తమిళ, తెలుగు భాషలతో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. మొదట దీనిని ఇంగ్లిష్ భాషలోనే నిర్మించారు. మొదట ఇంగ్లిష్‌లో నిర్మించారు.

ఇది 1993లో నిర్మించిన చిత్రం. ఆ సంవత్సరం జనవరి 10-20 మధ్య భారత్‌లో జరిగిన 24వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో దీనిని ప్రదర్శించారు కూడా. కానీ అది అయోధ్య రామజన్మ భూమి విముక్తి ఉద్యమం ఉధృతంగా సాగుతున్న కాలం కాబట్టి సాధారణ వీక్షకులకు అందుబాటులోకి వచ్చే విధంగా సినిమా హాళ్లలో విడుదల చేయలేదు. అప్పుడు అయోధ్య రాముడు, ఇప్పుడు యేనిమేషన్ రాముడు కూడా వనవాసం చేయక తప్పలేదన్నమాట. నాలుగేళ్ల తరువాత, 1997లో ఏవో కొన్ని భారతీయ సినిమా హాళ్లలో మాత్రమే సినిమాను ప్రదర్శించారు. 1997లో జపాన్‌లో జరిగిన అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ప్రదర్శించారు. తరువాత టీవీ చానళ్లలో కార్టూన్ నెట్‌వర్క్ ద్వారా విడుదల చేశారు. పోగో చానెల్‌లో ఈ సినిమాను పలుసార్లు టెలికాస్ట్ చేశారు. 2000 సంవత్సరంలో లూకాసాలో (ఇటలీ)లో అంతర్జాతీయ యేనిమేషన్ చలన చిత్రోత్సవంలో రామాయణ్‌ను తొలిచిత్రంగా ప్రదర్శించి గౌరవించారు. ఆ సంవత్సరమే ఇంగ్లండ్‌లో జరిగిన కార్డిఫ్ యేనిమేషన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 1983 నుంచి 2023 వరకు ప్రపంచంలో ఎక్కడో అక్కడ (ముంబై సహా) యేనిమేషన్ రామాయణ్ తళుక్కుమంటూనే ఉండడం విశేషం. వాల్మీకి రామాయణం ఆధారంగా తీసిన ఈ యేనిమేషన్ చిత్రానికి రాణి బుర్రా, రామ్‌మోహన్, యోగో సాకో, నరేంద్ర శర్మ, హిరోషీ ఒనేగి రచనా సహకారం అందించారు. చిత్రానువాదం చేసినవారు ఒనేగియే. సతోషి మత్సుకో కళా దర్శకత్వం వహించారు.

జపాన్ శైలిలో రూపొందిన రామాయణ్ యేనిమేషన్ సినిమా చరిత్రలోనే మైలురాయి వంటిదని చెబుతున్నారు. నిఖిల్ కపూర్ (రాముడు), రేయల్ పదంసీ (సీత), ఉదయ్ మథన్ (రావణ), మిషాల్ వర్మ (లక్ష్మణ), నోయెల్ గోడిన్ (హనుమ), రాహుల్ బోస్ (భరత) వంటి ప్రముఖులు యేనిమేటెడ్ హిందీ రామాయణ పాత్రలకు గాత్రదానం చేశారు. హిందీలో శత్రుఘన్ సిన్హా వ్యాఖ్యానంతో చిత్రం సాగుతుంది. రామానందసాగర్ రామాయణంలో రాముడి పాత్ర వేసిన అరుణ్ గోవిల్ చేతనే రాముడి పాత్రకు గాత్రదానం చేయించారు. ప్రముఖ విలన్ అమ్రీశ్ పురి రావణ పాత్రకు గాత్రదానం చేశారు.


దర్శకుడు యూగో సాకోకు భారతీయ సంస్కృతి అంటే అపారమైన గౌరవం. అదే ఆయనను ఈ మహా ప్రయత్నానికి పురిగొల్పింది. భారతదేశంలో జరిగిన పురావస్తు తవ్వకాల మీద ఆయన ఒక డాక్యుమెంటరీ నిర్మించడానికి వచ్చినప్పుడు మన పురాణాల మీద ఆసక్తి ఏర్పరుచుకున్నారు. అనేక పర్యాయాలు భారతదేశంలో పర్యటించిన తరువాత తన యేనిమేషన్ చిత్రానికి రామాయణ పురాణగాథను ఎంచుకున్నారు. ఇంతకీ రామాయణ కావ్యంలో ఆయనను అమితంగా ఆకర్షించిన అంశాలు ఏమిటి? ప్రేమ, స్నేహబంధం, విధేయత అనే విలువల గురించి రామాయణం చేసిన వ్యాఖ్యానం ప్రపంచం గ్రహించవలసిన అవసరం ఉందని ఆయన భావించారు. అంతేకాదు, ఈ అంశాలను ఆవిష్కరించడానికి సరైన మాధ్యమం యేనిమేషన్ శైలేనని కూడా ఆయన విశ్వసించారు. ఈ చిత్రం కోసం 450 మంది కళాకారులు శ్రమించారు. చేతితో సెల్స్‌ను తయారు చేశారు. ఇది యూగో సాకో దర్శక ప్రతిభ. కంప్యూటర్ ద్వారా చిత్రాలు గీయడం కాకుండా, చేతితో చేయించారు. ఈ చిత్రం కోసం పనిచేసిన కళాకారులు తరువాత పోకేమాన్, డ్రాగన్‌బాల్ జడ్, డోరియామాన్ వంటి విశ్వవిఖ్యాత








రామ్‌మోహన్



# ల రామాయణం

యానిమేషన్ చిత్రాలకు కూడా పనిచేశారు. సృజనాత్మకతకు పెట్టింది పేరైన జపాన్ చిత్రలేఖనానికి భారతీయ సాంస్కృతిక వైభవం నేపథ్యంగా మలిచారు. ఇవే దీనికి ఎన్నో ప్రత్యేకతలను తెచ్చిపెట్టినాయి. పైగా దీనిని వీడియోలో విశేష స్పష్టతను ఇవ్వగల 4కె విధానంతో నిర్మించడం మరొక ఎత్తు. ఎన్నో విశిష్ట భారతీయ చిత్రాలకు, ధారావాహికలకు సంగీతం అందించిన వన్‌రాజ్ భాటియా ఈ చిత్రానికి పనిచేశారు. కవితా కృష్ణమూర్తి, సాధనా సర్గమ్, ఉదిత్‌నారాయణ్, హరిహరన్, చన్నీసింగ్ వంటి లబ్ధప్రతిష్టులైన గాయనీగాయకులు పాటలు పాడారు.

యేనిమేషన్ రామాయణానికి సహాయ దర్శకులలో ఒకరైన రామ్‌మోహన్ (1931–2019) గురించి కొంచెం చెప్పుకోవాలి. భారతీయ యేనిమేషన్ చిత్రకళకు పితామహునిగా ఆయనకు పేరుంది. ఆయన డిజైనర్, డిజైన్ ఎడ్యుకేటర్. పలు యేనిమేషన్ చిత్రాలు తీసిన గ్రాఫిటీ మల్టీమీడియా సంస్థ స్థాపకుడు ఆయనే. పద్మశ్రీ పురస్కారం అందుకున్న రామ్‌మోహన్‌ను 2006 నాటి బొంబాయి అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించారు. యూగో సాకి (1928–2012) కూడా ఎన్నో ప్రత్యేకతలు కలిగిన జపనీస్ దర్శకుడు. రామాయణ్ ద్వారా ఆయన ఎంతో ఖ్యాతి గడించారు. బౌద్ధ గురువుల కుటుంబానికి చెందిన యూగోసాకో భారతీయ పురాణాల మీద, తత్వశాస్త్రం మీద ఆసక్తి పెంచుకున్నారు. మొదటిసారి 1970లో భారతదేశానికి వచ్చినప్పుడే ఆయనకు మమకారం ఏర్పడింది. తరువాత దాదాపు 40 సార్లు ఇక్కడకు వచ్చారు. మరొక విశిష్ట అంశం–ప్రఖ్యాత భారత పురావస్తు శాస్త్రవేత్త బీబీ లాల్ తవ్వకాలు ఆయనను రామాయణం వైపు నడిపించాయి. వాటి ఆధారంగానే 1983లో కేవలం జపాన్‌వాసుల కోసం భారత ప్రభుత్వం అనుమతితో ఒక డాక్యుమెంటరీని నిర్మించారు. అంటే అయోధ్య రామ జన్మభూమి, అక్కడ ఆలయం ఉండేదని, దానిని కూల్చే మసీదు నిర్మించారన్న వాస్తవం మన కంటే ముందే జపాన్ వాసులకు తెలిసిందన్నమాట.

డాక్టర్ బీబీ లాల్ పద్మవిభూషణ్ గ్రహీత. భారత పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్‌గా పనిచేశారు. అయోధ్యలోని రామజన్మభూమి స్థలంలో తాను జరిపిన తవ్వకాలలో హిందూ ఆలయ స్తంభాలను పోలిన చెక్కడాలు దొరికాయని ఆయన 1970 ప్రాంతంలోనే వెల్లడించారు. 2021లో ఆయన కన్నుమూశారు. ఆధునిక భారతీయ పురావస్తు శాస్త్రానికి ఆయనను ఆద్యునిగా గౌరవిస్తారు.

ఇంతమంది మహామహుల కృషి ఇప్పుడు వస్తున్న యేనిమేషన్ రామాయణ నిర్మాణం వెనుక ఉన్నది.

– జాగృతి డెస్క్

**గోరక్షణ**

# మహారాష్ట్రలో రాజ్యమాత–గోమాత పథకం

మహారాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ మొదటివారంలో చేసిన ప్రకటన గోరక్షకులను ఆనందింపచేసిందనే అనాలి. గోవుకు రాజమాత హోదా ఇచ్చింది ఆ ప్రభుత్వం. దీని ప్రకారం దేశీయ గోశాలలలో ఉండే ఒక్కొక్క ఆవుకు రోజుకు రూ.50 ప్రోత్సాహకంగా ఇస్తుంది. ఈ ప్రక్రియ వల్ల దేశీయ గోజాతిని రక్షించే వీలు ఉంటుందని రాష్ట్ర మంత్రిమండలి ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ దేశీయ గోవునే రాష్ట్ర ప్రభుత్వం రాజ్యమాత గోమాతగా వ్యవహరిస్తున్నది. గోసేవా ఆయోగ్య పథకం ఇందుకు ప్రవేశపెట్టారు. ప్రోత్సాహకాలు ఆశించేవారి గోశాలలను పరీక్షించడానికి ప్రతి జిల్లాలోను సంఘాలు ఏర్పాటు చేస్తారు. ఆశించేవారు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలి. నిజానికి మహారాష్ట్రలో దేశీయ గోసంతతి సంఖ్య తగ్గిపోతున్నది. 2019లో రాష్ట్రంలో నిర్వహించిన పశు గణనలో కొన్ని ఆందోళనకరమైన వాస్తవాలు వెలుగు చూశాయి. మహారాష్ట్రలో 46,13,632 గోవులు ఉన్నాయి. కానీ 2021 గణన ప్రకారం 8.7 శాతం తగ్గదల కనిపిస్తున్నది. అప్పుడు 50,53,490 గోవులు ఉన్నట్టు లెక్కలు వెల్లడించాయి. అయితే ప్రభుత్వం ఇవ్వబోతున్న రాయితీ కేవలం దేశీయ గోజాతికే వర్తిస్తుందా? లేక గోజాతిలో ఏ వర్గమో తెలియని వాటికి కూడా వర్తింపచేస్తారా? అన్నది ఇంకా వెల్లడి కాలేదు. నిజానికి మొత్తం



గోసంతతి 46 లక్షలకు రాయితీ అందించడం అయితే సాధ్యంకాదన్న అంచనాలు ఉన్నాయి. అయితే మహారాష్ట్ర గోసంతతిలో 19 రకాల దేశీయ జాతులతో 50 శాతమేనని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. దేశీయ సంతతిలో ఖిలారీ జాతి ఆవులు 50 శాతం ఉన్నాయి. పుణే ప్రాంతంలో ఇవి ఎక్కువగా విస్తరించి ఉన్నాయి. ఎడ్ల పందేలలో ఎక్కువగా ఉపయోగించేవి ఈ సంతతివే. దియోని, ఎర్ర ఖాందారి, సహీవాల్, థార్పార్‌కర్ కూడా దేశీయ సంతతే.

అసలు భారతదేశంలో 37 రకాల దేశీయ ఆవుల జాతులు ఉన్నాయి. వీటిలో ఎక్కువ పాలు ఇచ్చే జాతులు నాలుగే. వీటిని ఎక్కువగా వ్యవసాయ పనులలో లేదా వ్యవసాయోత్పత్తుల ఎగుమతులకు (బళ్లు కట్టడానికి) ఉపయోగిస్తున్నారు. దేశీయ ఆవులు పాలు తక్కువే ఇస్తాయి. ఇవి రోజుకు 3.44 కిలోల పాలు ఇస్తాయి. కానీ సంకర జాతి ఆవులు 8.55 కిలోల పాలు ఇస్తాయి. అయితే దేశీయ గోసంతతి రక్షణ బీజేపీ విధానం. మహారాష్ట్రలో అధికారంలో ఉన్న కూటమి, కేంద్రంలో ఉన్న ప్రభుత్వం కూడా ఈ విధానం అమలు చేస్తున్నాయి. 2014లో ఏర్పాటు చేసినజాతీయ గోకుల్ మిషన్ బాధ్యత దేశీయ గోసంతతి పరిరక్షణే. మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకం రైతులు పెంచుకునే ఆవులకు వర్తించదు. గోశాలల్లో ఉంటేనే వర్తిస్తుంది. అలాగే రైతులు దేశీయ గోసంతతి రక్షణ కోసం ఇచ్చే ప్రోత్సాహకాల కంటే పాలకు గిట్టుబాటు ధరను కోరుతున్నారు. ★

బలిదానానికి 500 ఏళ్లు

# రాణి దుర్గావతి – నారీ

రాణి దుర్గావతి పేరు వినగానే నారీశక్తికి ఉన్న గౌరవం గుర్తుకు వస్తుంది. స్వధర్మం కోసం, దేశం కోసం, మాతృభూమి గౌరవం నిలబెట్టేందుకు, పేరులోనే కాదు చేతల్లోనూ దుర్గామాత అవతారం ఎత్తిన రణచండి ఆమె. రూపంలో, గుణంలో, ధన వైభవంలో ఆమెకు ఆమె సాటి. వీర పురుషులు ఉన్నట్టే వీరాంగనలు కూడా భరత చరిత్రను సాహసోపేతంగా మలిచారు. నిపుణత కలిగిన యోధురాళ్లు ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి చెన్నమ్మ, రాణి అవంతిబాయి, అహల్యాబాయి హెూల్కర్ సరసన రాణి దుర్గావతి చేరతారు. ఆమె వనవాసుల్లో గోండు తెగకు చెందిన స్త్రీ. గోండు రాణిగా ప్రసిద్ధి కెక్కింది. జీవితంలో పరాజయం చూడని ధీరవనిత. మాతృభూమి రక్షణ కోసం అంతిమ క్షణం వరకు పోరాడింది. మొగలులతో పోరాటంలో ఆమె అగ్రేసరురాలిగా నిలిచింది. ఆమెది బహుముఖ వ్యక్తిత్వం. తన ప్రజలకు తల్లిలా, పరిపాలనలో చక్కటి శాసకురాలిగా, శత్రువుల పాలిట సింహస్వప్నంలా భాసించింది.



మొగలుల పరిపాలనలో ఇతరులు స్వాభిమానంతో జీవించడం నేరం. అక్బరుకు అందరు హిందురాజులు దాసోహమన్నారు. కానీ వైధవ్యంతోనూ ఓ రాణి చక్కటి పాలన అందించడం అక్బరుకు కంటగింపైంది. తనను శరణువేడ మన్నాడు. ససేమిరా అన్నదామె. ఆమె సబల. యుద్ధంలో 3 సార్లు ఓడిపోయాడు అక్బరు. జీవితకాలంలో ఆమె 52 యుద్ధాలు చేసింది. 51 యుద్ధాల్లో గెలిచింది. అదైనా ముస్లింల కూట యుద్ధనీతి కారణంగా ఆమె ఓడింది. శత్రువు చేతిలో తన శరీరం పడకూడదని తనకు తానుగా ఆత్మాహుతి చేసుకుంది. ఆమె సందేశం మేరకు అక్బరుకు వశం కాకుండా 5000 మంది గోండు మహిళలు ఆత్మాహుతి చేసుకున్నారు.

నారీవాహిని నిర్మాణం చేసింది. అక్బరు తరువాత యుద్ధంలో గెలిచివుండవచ్చు. కాని పరాక్రమం చూపి స్వాభిమాన సందేశం ఇచ్చి జయకేతనం ఎగుర వేసింది మాత్రం రాణి దుర్గావతి. ఆమె గోండు రాణిగా కాక దేశానికే రాణి అయింది. గోండు జాతి హిందూ సమాజంలో అంతర్భాగం అని ప్రకటించింది. జబల్పూర్‌లోని దుర్గావతి పరిశోధన సంస్థ, ఆమె బలిదాన స్థలం నుంచి జన్మస్థలం వరకు అనేక పురావస్తు శిథిలాలను, ఆధారాలను సేకరించి భద్రపరచింది. జబల్పూర్ విశ్వవిద్యాలయం పేరును రాణి దుర్గావతి విశ్వ విద్యాలయంగా మధ్యప్రదేశ్ ప్రభుత్వం నామాంతరం చేసింది. 1988లో కేంద్ర ప్రభుత్వం రాణి దుర్గావతి స్మారక తపాలా బిళ్లను విడుదల చేసింది.

ఇది సుమారు 500 సంవత్సరాల నాటి చరిత్ర. అవి దసరా నవరాత్రులరోజులు. ఆ రోజు దుర్గాష్టమి. మహారాణి కమలాదేవి ప్రసవవేదన పడుతున్నది. ఆమె భర్త కీర్తి దేవసింహుడు కాలింజర్ కోట (ఉత్తరప్రదేశ్) సమీపంలోని దుర్గామందిరంలో పూజ చేయించి తిరిగి వస్తున్నారు. భావి సామ్రాజ్యాధి నేత ఎవరు అవుతారో కమలాదేవి ప్రసవిస్తే తెలుస్తుంది. రాజు జ్యోతిష్యులతో మంతనాలు జరిపాడు. ఇంతలో ఎవరో పరుగెత్తుకొచ్చారు. 'మహారాజ జయం! మహారాణి ఒక సుందరమైన పుత్రికకు జన్మనిచ్చింది' అని రాజు చెవిన వేశారు. మహారాజు ప్రథమ సంతానం పట్ల ఆనందపడ్డాడు. అక్టోబరు 5, 1524 దుర్గాష్టమి నాడు ఆమె పుట్టింది. కనుక దుర్గావతి అని నామకరణం చేశారు. ఆమె పూర్వికులు కూడా గొప్ప యుద్ధ వీరులు. చిన్న తనంలోనే ఆమె అస్త్ర శస్త్రాలను అభ్యసించడం మొదలయింది. కత్తి తిప్పడంలో సిద్ధహస్తురాలైంది. 13–14 సంవత్సరాలకే అడవుల్లో పడి జంతువులను వేటాడే సాహసం చేసింది. ఈ సమయంలో హిందూ రాజులు పరాక్రమం చూపినా పరాజయాల పాలవుతున్న కాలం మొదలయింది. అనేక మంది హిందూ రాజుల అస్తిత్వం ప్రశ్నార్థకమై వారు మొగలులను శరణుజొచ్చారు. అంతా తమ ప్రాణాలు రక్షించుకునే ప్రయత్నం చేశారు. ఈ విపత్కర పరిస్థితిలో దుర్గావతి జన్మించింది. 10 సంవత్సరాల వయసున్నపుడు, ఒక ఏనుగు ఆ గ్రామంలో పరుగెడుతూ అందరినీ భయపెడ్తుంటే దుర్గావతి ఆ ఏనుగును పట్టుకుంది. నియంత్రించింది. అంతా ఆశ్చర్యపోయారు. 'అమ్మా! నువ్వు దేవతవు తల్లీ! అందపెద్ద దానిని ఆడిస్తున్నావు' అన్నారు. 'ఇది మన దేవత, సైనికుడు కూడా, దీనికి భయ పడడం దేనికి' అని దుర్గావతి ప్రశ్నించింది. కొంతసేపటి క్రితం అందరినీ భయపెట్టిన ఏనుగు ఇపుడు గణేశుడుగా ఎలా మారిపోయిందా అని అందరూ ఆశ్చర్యపడ్డారు.

ఒకరోజు దుర్గావతికి ఒక సందేశం వచ్చింది. సమీప గ్రామంలోకి ఒక సింహంవచ్చి అనేక మందిని చంపివేసిందన్న వార్త అది. దుర్గావతి తండ్రి వద్దకు వెళ్లి ఆ సింహాన్ని చంపేందుకు వెళుతున్నట్లు చెప్పింది. తండ్రి దుర్గావతి సహచరి రామచేరిని కూడా తోడు పంపాడు. ఒక ఎత్తైన ప్రదేశం నుంచి దుర్గావతి చాలాసేపు సింహం రాక కోసం నిరీక్షించింది. కాని ఎంతకీ సింహం రాక పోయేసరికి క్రిందకి దిగింది. అనుకోకుండా సింహం ఎదుటపడేసరికి ఏ మాత్రం భయపడకుండా విల్లు ఎక్కుపెట్టి బాణం సంధించింది. ఆ బాణం సింహం మెడకు గుచ్చుకుని అది నేల కూలింది. ఈ ఘటన విషయం అందరికీ తెలిసింది. తన కూతురు ప్రావీణ్యాన్ని చూసి తండ్రి ఆనందించాడు. 500 ఏళ్లకు పూర్వం ఆడపిల్లలకు మగపిల్లలతో సమానంగా అటువంటి స్వేచ్ఛనిచ్చారు.

దుర్గావతికి ఎలాంటి వరుణ్ణి తేవాలి అని తల్లిదండ్రులు ఆలోచించారు. రాజా సంగ్రామసింగ్ కొడుకు దళపత్ షాహ్ ప్రస్తావన వచ్చింది. ఒకసారి దుర్గావతి ఆమె సహచరి రామ్చరి కలిసి దుర్గామందిరం వెళ్లారు. మాట్లాడుకుంటూ మనీయగఢ్ ప్రదేశం క్రింద పారుతున్న కేన్ నదిని సమీపించారు. అక్కడ కొందరు భక్తులు స్నానం చేస్తున్నారు. కొందరు పాటలు పాడుతున్నారు. ఇంతలో ఒక్కసారిగా అందరూ పరుగెత్తడం మొదలెట్టారు. తీరా చూస్తే నదికి ఆవల తీరంలో సింహం కనబడింది. కొంతసేపటికి అది అదృశ్యమైంది. మరునాడు కూడా దుర్గావతి గుడికి వెళ్లి, తిరిగి వచ్చేటపుడు అడవి దారి పట్టింది. కొంతసేపటికి అడవిలో అలజడి కనబడింది. వెంటనే విల్లు ఎక్కుపెట్టి బాణం సంధించింది. బాణం అక్కడ వున్న సింహం మెడలో దూరింది. అదే సమయంలో మరో పురుషుడు కూడా అక్కడ

# శక్తికి ప్రతీక



తిరుగాడుతూ బాణం సంధించాడు. దగ్గరికి వెళ్లి చూశాడు. సింహం మెడలో రెండు బాణాలున్నాయి. మరొకటి ఎవరిదని ఆలోచించాడు. ఎదురుగా దుర్గావతిని చూశాడు. ఆ పురుషుడే దళ్పత్ షాహ్. అదే సమ ఉజ్జీ అంటే, అపుడే వారిద్దరికి పరిచయమైంది. కులం, వంశం, మర్యాద వారి పరిచయానికి అడ్డు రాలేదు. దుర్గావతి భవానీమాతను ప్రార్థించింది. 'నాకు నువ్వే తల్లివి, నా చిన్నపుడే నా తల్లి చనిపోయింది. నాకు భారతీయ నారీ పరంపరను కొనసాగించే శక్తినివ్వు' అన్నది. నీ అనుమతి ఉంటే, ఆశీర్వచనం ఉంటే నేను దళ్పత్ షాహ్‌ను వివాహం చేసుకుంటాను అన్నది. గోండ్వానా రాజ్యం రాజు సంగ్రామ సింహుడ్ని తండ్రితో కూడి కలిసింది దుర్గావతి. సంగ్రామ సింహుడు రాణి దుర్గావతి కోడలుగా రావడానికి సుముఖత వ్యక్తపరిచాడు. మందిరంలో దుర్గావతి దళ్పత్ షాహ్ గాంధర్వ వివాహం జరిగింది.


తరువాత సంగ్రామసింహుడు తమ రాజ్యంలో గౌరవంగా వారి వివాహం జరిపించాడు. వివాహం తరువాత షేర్‌షా సూర్ కలింజర్ మీద ఆక్రమణ చేశాడు. అపుడు దుర్గావతి గర్భవతి. సంగ్రామసింహుడు ఆయన అల్లుడు దళ్పత్ షాహ్‌తో కలిసి షేర్‌షా సూర్‌ని ఎదుర్కొన్నాడు. దీనికి యుద్ధ వ్యూహం అంతా రాణి దుర్గావతి సిద్ధం చేసింది. ఆ యుద్ధంలో షేర్షా ఓడిపోయాడు. చనిపోయాడు. గోండు వంశ సంస్కారాలను విధానాలను ఆమె పుణికి పుచ్చుకుని జీవనం సాగించింది. కుమారుడు కలిగాడు. అతని పేరు వీర నారాయణ్. కుమారుడు కల్గిన 2, 3 ఏళ్లకు దళ్పత్ షాహ్ రోగగ్రస్తుడయ్యాడు. ఎన్ని రకాలుగా ప్రయత్నించినా ప్రాణం దక్కలేదు. దుర్గావతి భర్తను కోల్పోయింది. ఇదొక విచిత్ర పరిస్థితి. మొగలాయిల కళ్లు రాణి దుర్గావతి మీద పడ్డాయి. రాణి దుర్గావతి రాజ్యభారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. ఆమె మంత్రులు అధరకాయిసా, మన్ ఠాకూర్‌లు సహాయపడ్డారు. పతి చనిపోయిన తరువాత ఆమెను సహగమనం చేయమన్నారు. కాని రాజ్యం కోసం, ప్రజల కోసం ధర్మం కోసం ఆమె ఆ పని చేయలేదు. ఆమె రక్షణ కోసం చౌరాఘడ్‌కు చేరింది. అక్కడి నుంచి రాజ్యపాలన చేసింది. అది తెలిసి మాల్వారాజు బాద్ బహదూర్ ఆమె రాజ్యంపై ఆక్రమణ చేశాడు. దుర్గావతి అతన్ని ఓడించింది. అతను సైన్యంతో పారిపోయాడు. చాలామంది రాజులు ప్రయత్నం చేశారు. సఫలం కాలేదు. రాణి దుర్గావతి కంటే 16, 17 సంవత్సరాల చిన్నవాడు అక్బరు. మాల్వాను ఆక్రమించిన తరువాత అక్బరు ఆమెను ఓడించాలను కున్నాడు. తన రాజ్యానికి రాణిని చేయాలన్న చపలత్వంలో ఉన్నాడు. అక్బరు గురించి చరిత్రలో గొప్పగా చెప్పారు. కాని అక్బరు ఆయన సేనానులు ఏ రాజ్యంలో ఏ హిందూ మహిళ కనపడినా రాజభవనంలో బంధించేవారు. అక్బరు తన సేనాపతి అసఫ్ అలీఖాన్‌ను పంపాడు. దుర్గావతిని శరణు వేడమన్నాడు. దుర్గావతి ససేమిరా అంది. 3 సార్లు అతన్ని యుద్ధంలో ఓడించింది. 'మేము ఏనాడు బానిసలుగా మారం. చివరి క్షణం వరకు మేము పోరాడుతాం. మేము భారతీయ స్త్రీలం' అని దుర్గావతి జవాబిచ్చింది.

రాణి దుర్గావతి సమకాలీనుడైన మొగలు సుబేదార్ మాజరఖాన్ గోండా రాజ్యంపై విరుచుకు పడ్డాడు. దుర్గావతి సేనాని అర్జున్‌దాస్ వాస్ ప్రాణాలు విడిచాడు. అందువల్ల దుర్గావతి సైన్యాధిపత్యం వహించి మొగలు సేనల్ని తిప్పి కొట్టింది. మొగలు సేనలు పారిపోయాయి. మొగలు సేనలపై రాత్రి వేళ యుద్ధం చేద్దామని దుర్గావతి ప్రణాళిక రచిస్తే ఆమె సహచర సైనికాధికారులు అలా వద్దన్నారు. నాల్గవసారి అసఫ్ అలీఖాన్ పెద్ద ఎత్తున సైన్యంతో వచ్చాడు.

రాణి దుర్గావతి సర్మన్ పేరు గల తన ఏనుగునెక్కి యుద్ధం చేస్తున్నది. మొగలు సేనలు పారిపోవడం మొదలైంది. రాణి సేన కూడ నేల కొరగడం మొదలయింది. తనకేమైనా జరిగితే తన శరీరాన్ని మొగలులకు అప్పగించవద్దని తన సేనాపతిని కోరింది. ఆమె కొడుకు కూడా యుద్ధం చేస్తున్నాడు. అతనికి చాలా గాయా లయ్యాయి. దుర్గావతి కొడుకును వేరే సురక్షిత ప్రదేశానికి తీసుకు వెళ్లమంది. మనం ఓడిపోతే మన సైనికుల భార్యలకు సహగమనం చేసేందుకు వ్యవస్థ చెయ్యమని కొడుకుని ఆదేశించింది. ఆమె ఏనుగు రాణిమాకు రక్షణనిస్తూ, ఆమె కనబడకుండా నేలకొరిగింది. రాణి మెడమీద, కళ్లలోనూ బాహువుల మీద కూడా బాణాలు గుచ్చుకున్నాయి. రాణి దుర్గావతి అపస్మారకంలోకి వెళ్లిన మరుక్షణం తమ వద్దకు తీసుకు రమ్మని అసఫ్ అలీఖాన్ ఆదేశించాడు. కాని రాణి కనిపించలేదు. గన్ను అనే ఒక యోధుడు రాణి ఉనికి అక్బరుకు తెలియపరచాలనుకున్నాడు. రాణి దుర్గావతి వ్యూహాన్ననుసరించి జబల్పూర్‌కు 11 కి.మీ. దూరంలో బరేలి గ్రామం వద్ద గల కాలువను దాటి పర్వతాలపైకి వెళ్లి ఆమె సేనలు అక్బరు సేనలతో గెరిల్లా యుద్ధం చెయ్యాలని అనుకున్నారు. ఆ వ్యూహం తెలిసిన గన్ను అక్బరు వద్దకు వెళ్లి విషయం చెప్పాడు. 'మరి దీనికి ఏం చేయాలో నువ్వే చెప్పు అని అక్బరు అతన్ని గద్దించాడు.

అపుడు ఆ యోధుడు 'కాలువ కట్టలు తెంచితే రాణి దుర్గావతి ఆమె సేనలు మీ వశమవుతాయి అని చెప్పాడు. 'ఆ పని నువ్వే చెయ్యి' అని అక్బరు ఆదేశించాడు. అతను వెళ్లి ఆ కాలువ గట్లు తెంచాడు. వరదముంచెత్తింది. అపుడు రాణి వద్ద 300 మంది సైనికులున్నారు. అంతా మొగలు సేనల చక్రబంధంలో చిక్కుకున్నారు. రాణి దుర్గావతికి అంతిమ ఘడియలు సమీపించి తన శిరసును ఖండించమని సైనికుల్ని ఆదేశించింది. కాని ఎవ్వరూ అందుకు సాహసించలేదు. అపుడు రాణి తన వొర నుంచి కత్తిని తీసి ఆత్మార్పణ చేసుకుంది. ఆమె వయసు 40సం. ఈ విషయం తెలిసిన ఆమె కొడుకు వీరనారాయణ 5000 మంది గోండు వీరుల సతుల సహగమనానికి వ్యవస్థ చేశాడు. జూన్ 24, 1564 నాడు ఆమె వీరమరణం పొందింది. జబల్పూరు 12 కి.మీ. దూరంలో ఆమె అంత్యక్రియలు జరిగాయి. ఆమె స్మారక చిహ్నం జబల్పూర్ మండల రహదారిపై భర్యాల సమీపంలోని నార్యానా వద్ద ఆమె అమరత్వం పొందిన అదే స్థలంలో నిర్మించారు.

**భారత్‌మాతాకీ జై...**




**టి.హనుమత్ ప్రసాద్**

మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ

28 అక్టోబర్ నివేదిత జయంతి



మార్గరెట్ ఎలిజబెత్ నోబెల్
ఈ పేరు కొంతమందికే తెలుసు.
సిస్టర్ నివేదిత అంటే తెలియని వారంటూ ఎవ్వరూ ఉండరు.
అక్టోబర్‌లో ఆమె జయంతి సందర్భంగా సభలూ, రచనలూ!
ఎక్కడో ఐర్లాండ్‌లో జననం. ఉపాధ్యాయినిగా జీవితం.
సర్వమత సమ్మేళానికి అమెరికా వెళ్లారు. భారతదేశాన్నీ చూడాలని తిరుగు ప్రయాణమయ్యారు. మార్గమధ్యంలో ఆగినపుడు...అప్పుడు వినవచ్చింది వివేకానంద వాణి. ఆ ధీర గంభీర స్వరూపుని ప్రతీ మాటా ఆమె మీద ఎంతో ప్రభావం చూపింది. ఈ దేశంలోనే ఉంటూ, రామకృష్ణ ఆశ్రమం సేవా కార్యక్రమాలు నిర్వర్తిస్తూ, కాలక్రమంలో ఆమె అయ్యారు 'నివేదిత'.
సాక్షాత్తు వివేకానందుల వారి నుంచే అలా పిలిపించుకున్నారు. అప్పటి నుంచే జీవనయానం మలుపు తిరిగింది.

# సోదరీ! నివేదితా!

అది 1895వ సంవత్సరం. ఇది 2024. అంటే శతాబ్దం దాటి దరిదాపు మూడు దశాబ్దాలు. ఇప్పటికీ 'సోదరి నివేదిత' అని పిలుచుకుంటున్నాం. స్మరించుకుంటూ నమస్కరించుకుంటున్నాం.

డార్జిలింగ్. 1911 అక్టోబరు మూడోవారంలో ఆమె అస్తమించారు. అయినా ఈనాటికీ అక్కడి శిలాఫలకం మీద అక్షరాలు మెరుస్తునే ఉన్నాయి. ఏమని? భారత్‌కే నివేదిత తన సర్వస్వాన్నీ అర్పించారని! అందుకే ఆ మహనీయను తలచిన ప్రతిసారీ హృదయం ధన్యవాద సమర్పణ చేస్తుంటుంది. చేస్తూనే ఉంటుంది.

తాను ఇక్కడికి వచ్చారు. ఇక్కడే జీవించారు. ఈ దేశాన్నే ప్రేమించారు. సేవను అందిస్తూ వచ్చారు. సకలం, సర్వం భారతదేశమే అనుకున్నారు.

తల్లిదండ్రుల స్ఫూర్తి తొలినుంచే నివేదితపై ఉంది. సేవా భావన గురించే చదువుకున్నారు. ఆ చిత్తశుద్ధితోనే ఇంగ్లండ్‌లో ఉపాధ్యాయ వృత్తిలో చేరారు.

ఆడపిల్లలు చదువుకోవాలని, ఇంటికీ సమాజానికీ ఆమె వెలుగుదివ్వె అనీ నివేదితకు ప్రగాఢ నమ్మిక.

ఆ కారణంగానే పిల్లలకు చదువుచెప్పే పనిని ఎంచుకున్నారు. అనంతర పరిణామాల్లో భారత సందర్శన. అంతకుముందు అమెరికా దేశాన వివేకానంద ప్రసంగ శ్రవణ భాగ్యం. ప్రత్యక్ష దర్శనం.. అటు తర్వాత ఎంతగా ప్రభావితురాలు అయ్యారంటే, ఏకంగా ఒక పుస్తకాన్నే రాశారు 'ది మాస్టర్ యజ్ ఐ సా హిమ్' అని!

భారతీయత ఘనత తెలుసుకున్నారు. ఆ ప్రతీకతను తన గురువులోనే చూసుకున్నారు.

సాహిత్యం, కళలు, సంగీతం ఆమె అభిమాన అంశాలు. భౌతిక శాస్త్రాన్ని అభ్యసించినా, హిందూ ధార్మిక శాస్త్రయతపైనే ప్రధాన అధ్యయనాలు చేశారు. పరిశీలనలు కొనసాగించారు.

వివేకానందులు ఆమెకు ఆధ్యాత్మిక గురువు. స్వామితో పరిచయం, ప్రభావశీలత ఎటువంటిదంటే...

లండన్‌లో అది మధ్యాహ్న వేళ. అక్కడి ఒక భవంతిలో ఒక గది. అక్కడే, అందులోనే వివేకానంద బోధ.

భారతీయ వేదాంత తత్వాన్ని విపులీకరిస్తున్నారు ఆయన.

'భారతీయ ఆధ్యాత్మికతకు ప్రపంచమంతా రుణపడిఉంది. భారతీయత అనేది మహత్తరశక్తి. విశ్వమానవ సమాజంపైన ఆ ప్రభావశీలత

బృహత్తరం. సామాజిక అభ్యుదయం, మానవతా వికాసం..అన్నీ భారతీయ ధార్మికతలోనే. వ్యాప్తి, వ్యక్తీకరణ అనంతం' అన్న ఆయన మాటలు ఆమె ఆలోచనలను విస్తృతపరచాయి.

ఆ సంవత్సరం 1898. ఆ నగరం కలకత్తా. అది స్టార్ థియేటర్.

అక్కడ సోదరి నివేదిత ప్రసంగం.

అంశం: ఇంగ్లండ్‌లో భారతీయ ఆధ్యాత్మిక భావనాశక్తి. ఆమెను సభకు పరిచయం చేసినవారు వివేకానందులవారే. ఆయనే నాటి కార్యక్రమానికి అధ్యక్షులు.

'భారతీయ ఆధ్యాత్మిక భావనలనేకం ఆసియా దేశాల్లో మాత్రమే కాదు. మొత్తం ప్రపంచమంతటా విస్తరించి ఉంటున్నాయి. అపార విశ్వాసం భారతీయు లందరితో పాటు నాలోనూ ఉంది. ఇదే విశ్వసనీయత సర్వమానవ హృదయాల్లోనూ వెల్లి విరియాలి.'

ఈ మాటలు నివేదిత క్రియాశీలతను ఎంతగానో విస్తృత పరచాయి. వివేకానంద దార్శనికతను అన్నింటా అంతటా తేటతెల్లం చేశాయి.

సమాజంలోని అవ్యవస్థను రూపుమాపగలిగేది విద్య ఒక్కటే. అదీ మహిళా విద్య. అంశాల వారీగా గురువుకీ, శిష్యురాలికీ ఏకాభిప్రాయమే. చరిత్ర తాత్వికతకు సంబంధించి ఉభయులూ చర్చించుకునే వారు. సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను సమీక్షిస్తుండేవారు.

'ఇంగ్లాండ్ భారత్‌కు పంపిన బహుమతి నివేదిత' అని శ్లాఘించారు వివేకానంద. ఒక సందర్భంలో వివేకానందులవారే 'మీరు ఇకనుంచి మార్గరెట్ కాదు. నివేదిత. సోదరి నివేదిత' అని ప్రకటించారు.

అనంతర క్రమంలో ఆమె తన గురువర్యులతో భారత్‌లోని అనేక ప్రాంతాలను సందర్శించారు. ప్రజల సంస్కృతిని తెలుసుకొనేందుకు అపార ఉత్సుకత కనబరిచారు. హిమాలయ సందర్శనం జరిపారు.

అల్మోరా ప్రాంతంలో విస్తృత పర్యటన సాగించారు. ఆమె ప్రథమంగా ధ్యానం అభ్యసించిన స్థలం అదే. అమరనాథ్ ప్రాంతానికీ వెళ్లి వచ్చారు.

వనితా విద్యను ప్రోత్సహించే నివేదిత దేశంలో విద్యాలయాన్ని ప్రారంభిం చారు. ప్రారంభకులు మరెవరో కాదు.. శారదామాత. దివ్య ఆశీస్సు లందించారు.

తన కృషిలో భాగంగా ఊరూరా ఇంటింటికీ వెళ్లారు నివేదిత.

ఎందరెందరో బాలికలను చేరదీసి చదివించారు.

కొందరు నిరుత్సాహపరిచినా వెనక్కి తగ్గలేదు.

'చదువుతోనే ప్రగతి' అంటూ చాటి చెప్పారామె.

ప్రాథమిక జీవనాంశాలెన్నింటినో నేర్పించారు. ఎన్నెన్నో రాశారు. ఎంతగానో పర్యటించారు.




ప్రసంగాలెన్నో చేశారు.

దానగుణంలోనూ మిన్న. కలకత్తాలో వ్యాధి చుట్టుముట్టినపుడు, బాధితులకు అండదండగా నిలిచారు.

యువతను ఆహ్వానించి సేవలు నిర్వహింప చేశారు.

1906వ సంవత్సరంలో కవివర్యులు సుబ్రహ్మణ్యభారతితో సమావేశ మయ్యారు. స్త్రీ స్వాతంత్ర్య అంశాలను చర్చించారు.

ఆమె పాఠశాలలో 'వందేమాతరం' ప్రతిధ్వనించేది. మరికొన్ని పుస్తకాలతో తన ఆలోచనామృతాన్ని పంచిపెట్టారు.

భారత సంప్రదాయాలపై 'ది వెబ్ ఆఫ్ ఇండియన్ లైఫ్' పురాణగాథల ప్రస్తావనతో 'క్రెడిల్ డేల్స్ ఆఫ్ హిందూయిజం'

అలాగే

'నోట్స్ ఆఫ్ సనువాండరింగ్స్ విత్ స్వామీ వివేకానంద'. అందులో నైనిటాల్ పర్యటనాంశాన్ని విశదపరిచారు.

తాను రాసిన వ్యాసాలు అసంఖ్యాకం.

వాటిల్లో కొన్ని:

కాళీ ది మదర్

యాన్ ఇండియన్ స్టడా ఆఫ్ లవ్ అండ్ డెత్.

ఆమె ఏమని అనేవారంటే ....

1. మనసే ప్రధానం. విధానమంతా అందులోనే.

2. అందులోనే మంచి; మంచి కానిది.

3. వాటితో పాటు అంతులేని శక్తీ నిండి ఉంటుంది అందులో!

4. అది ఏమిటి? ఎలా వినియోగించాలన్నదే జీవితంలో కీలకం.

ఇన్ని విశిష్టతల బోధకురాలు కాబట్టే : ఆమె స్వస్థలంలోని స్మారక ఫలకం 'రైటర్ అండ్ ఇండియన్ నేషనలిస్ట్' అని కొనియాడుతోంది ఇవాళ్టికీ.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చి ఏటా జాతీయస్థాయి ఫెలోషిప్ అందిస్తోంది.

భారత ప్రభుత్వం నివేదిత శత జయంతిని (1967) పురస్కరించుకుని గౌరవసూచకంగా ప్రత్యేక తపాలా బిళ్ల వెలువరించింది.

కలకత్తా ప్రాంతంలోని హుగ్లీ నదిమీద వంతెనకు ఆమె పేరే పెట్టారు.

సేవకు అంకితం, సమర్పితం తన జీవితం.


స్వదేశీ ఉద్యమానికీ వెన్నుదన్నుగా నిలిచారు సోదరి. పరపాలనలోని వస్తువులను బహిష్కరించా లన్నారు. మనదేశంలో మనం చేసుకున్న వస్తువులనే వాడాలని పిలుపునిచ్చారు.

ఇక, అద్వైత ఆశ్రమం ఆమె రచనలన్నింటినీ ప్రచురించింది. 'ఆధునిక భారత వనితల సోదరి' అంటూ వివేకానంద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కీర్తించింది.

దేశీయ కళాచరిత్రకు ఆమె సహకారం అద్వితీయమని సంస్థలెన్నో శ్లాఘించాయి. చేతులు జోడించాయి.

ఆరోగ్యం క్షీణించినా ఆమెలో పట్టుదల సడల లేదు. అప్పట్లో అక్టోబరు మూడోవారం ప్రాంతంలో అనుకోని పరిణామాలు చోటుచేసుకున్నాయి. దసరా సెలవుల సమయంలో విశ్రాంతి కోరుతూ డార్జిలింగ్ సందర్శనకు వెళ్లారు. కొన్నాళ్లకే అనారోగ్య సమస్య ఎదురైంది. ఆ దశలోనూ ఆధ్యాత్మిక భావ సంచలనం ఆమెను ఆవహించే ఉంది. శారీరక అస్వస్థత కారణంగా తుదిశ్వాస విడిచిన సమయంలోనూ ఆమె నోటినుంచి ధార్మిక వాక్కులే వినవచ్చాయి. తుది వరకు వీడని తత్వచింతనం ఆమెది.

స్త్రీ విద్య, స్వతంత్రతా స్ఫూర్తి, భారతీయ విలువల పరివ్యాప్తి... ఈ మూడు ఆశయాల సమాచరణ రూపమే మార్గరెట్ ఎలిజబెత్ నోబెల్. మనందరికీ మార్గదర్శకురాలై నిలుస్తున్న మన సోదరి నివేదిత. చరిత్ర మరవదు ఆమె ఘనత!



**జంధ్యాల శరత్‌బాబు**

**సీనియర్ జర్నలిస్ట్**

## కథ

సామ్రాట్ రెస్టారెంట్‌లో పనిచేసే యాదగిరి, భార్య కమలమ్మను తీసుకొని తెల్లవార్లు నాలుగు గంటలకే, పెద్ద మార్కేట్‌కు నిత్యకృత్యంగా వెళ్లాడు. ఆమె వ్యాపారానికి కావలసిన ఆకుకూరలు, కాయకూరలన్నింటిని టోక్ బేర గాళ్ల వద్ద హోల్‌సేల్ ధరలకు కొని, వాటిని రిటైల్‌గా అమ్మడానికి మార్కెట్ లో కూర్చోపెట్టాడు, పొద్దంత వాటిని అమ్ముకొని, సాయంత్రం ఇంటికి చేరే సరికి, పెట్టుబడులు పోను కమలమ్మ చేతికి బోటాబోటిగా ఐదు వందల కన్న ఎక్కువ రావు. కుటుంబం గడవడానికి ఎంతో ఉపయోగపడుతా యన్న ఆశతో కమలమ్మ వ్యాపారం నడిపిస్తుంది. ఆమెకు సహాయంగా భర్త యాదగిరి రోజు ఇలా సహకరించవలసిందే,

“కమల! వెళ్తున్నాను” అంటు వెనుదిరిగాడు.

“ఏమయ్యా! కిట్టు గాడు బడికి వెళ్లనని మారం చేస్తే, కోపానికి రాకు, మెల్లగా సముదాయించి బడికి తీసుకుపో!’ అంటున్న కమలమ్మ మాటల్ని వింటూనే, సైకిల్ ఎక్కి స్పీడ్‌గా ఇంటి ముఖం పట్టాడు. ఇల్లు చేరుకొనే సరికి తన ఆరు ఏండ్ల కొడుకు “కిట్టు” బుద్ధిగా లేచి బ్రష్ చేసుకొంటున్నాడు.

నాయన, అమ్మను మార్కెట్‌లో దించి వచ్చినవా?” అంటు నోటి నిండా నురగల పేరుకు పోయిన ఫేస్టును ఉమ్మివేస్తు అడిగాడు.

అవును ‘కిట్టు’ నువ్వు త్వరగా తయారు అయితే, బాక్స్ పెట్టి, నిన్ను స్కూల్‌లో దించి, డ్యూటీకి వెళ్తాను” అంటూ, ఖాకీ ఫ్యాంట్ మీద ఖాకి కమీజు వేసి ఇన్‌షర్ట్ వేశాడు. నడుంకు బిగించుకొన్ని ఎర్రని బెల్టు ధగధగ మెరుస్తుంటే, చేతిలోకి లాఠీ తీసుకున్నాడు. “కిట్టు” జబ్బాకు సంచి వేసుకొని సైకిల్ బార్ మీద కూర్చున్నాడు. చేతిలో ఉన్న లాఠీని సైకిల్‌కు బిగించుకొని గాలి వాటంకు ఎదురుగా సైకిల్ తొక్కుతూ స్కూల్ వైపు బయలు దేరాడు యాదగిరి.

సైకిల్ వేగంగానే తొక్కుతున్నాడు, కాని మనసులో ఏదో భయం వేస్తుంది ‘కిట్టు’ ఫీజు వారం రోజుల్లో కడతానని ప్రిన్సిపాల్‌కు చెప్పాలనుకుంటు న్నాడు, కాని, ఆయన ఒప్పుకుంటాడో లేదో, అన్న అనుమానం యాదగిరిని పీడిస్తోంది. గేట్ ముందు నిలబడ్డ ప్రిన్సిపాల్ సార్‌కు సైకిల్ దిగుతూనే, ప్రాధేయపడుతు ఫీజు విషయం చెప్పాడు. ఆయన ఏ మూడ్‌లో ఉన్నాడో, ఏమోగాని, సరేనంటు “కిట్టును” స్కూల్‌లోకి అనుమతించాడు.

సారుకు, మళ్లీమళ్లీ దండాలు పెడుతూ, సైకిల్ ఎక్కి తన డ్యూటీకి అందుకోవాలని ఆదుర్దాగా బయలుదేరాడు. అంతకు ముందే రెస్టారెంట్ ముందు డ్యూటీలో ఉన్న గార్డ్‌ను రిలీవ్ చేసి, యాదగిరి డ్యూటికి ఎక్కాడు, గేటు ముందు ఉన్న స్టూల్ మీద కూర్చున్న తర్వాత, తన మనసు కొంత నిమ్మళం అయింది ముఖ్యంగా తాను ఈ సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగంలో చేరడానికి, ప్రధాన కారణం కిట్టు’ స్కూల్ ఈ రెస్టారెంట్ కు దగ్గరగా ఉండడం. కొడుకును ఇంటి నుండి తీసుకురావడానికి, తీసుకు వెళ్లడానికి అనుకూలంగా ఉటుందని భావించాడు.

ఉరుకుల పరుగుల బతుకులో యాదగిరి మనసు బాధతో మెలికలు తిరుగుతోంది– గతంలో లాగా మార్కెట్‌లో హమాలి పని చేయడం చేతకావడం లేదు, అందుకే మార్కెట్ పనిని కమలమ్మకు అప్పచెప్పి, తాను, రెస్టారెంట్ ముందు గార్డ్‌గా కుదురుకున్నాడు.



ఎవరి పనులు వారు ముగించుకొని తిరిగి ఇంటికి చేరుకోనేసరికి రాత్రి ఎనిమిది అవుతుంది. రాత్రి భోజనం వడ్డిస్తున్న, కమల, “ఏమయ్యా! మనకు పెండ్లి అయిన కొత్తలోనే పిల్లలు పుట్టి ఉంటే వాళ్లు మనల్ని కూర్చుండ బెట్టి పోషించే వయసుకు వచ్చేవారు,

“ఏం చేద్దాం” అన్నట్టుగా యాదగిరి కమలమ్మ వైపు చూశాడు.

పది ఏండ్ల సంసారంలో పిల్లలు పిల్లలంటు ఎంతో డబ్బు ఖర్చుపెట్టుకొని

హాస్పిటల్ల చుట్టు, గుళ్ల చుట్టు తిరిగాం కాని ఎం లాభం? మనకు నడి వయస్సు వచ్చాక అమ్మాయి పుట్టింది.

పోపీ అనుకుంటే, మరో ఐదు సంవత్సరాలకు ‘కిట్టు’ పుట్టాడు

“కమల, అవన్నీ ఇపుడు ఎందుకు చెపుతున్నావు? అంతా నాకు తెలుసు కదా? అసహనంగా అన్నాడు.

“అదే! ఆడ బిడ్డ పుట్టకున్నా బాగుండు” అంటు కొంగుతో కళ్లు ఒత్తుకుంది

“కమల! జరిగిపోయిన, అమ్మాయి ముచ్చట యాది చేస్తు... నన్ను బాధ పెట్టకు, అంటు నీకు ఎన్నిసార్లు చెప్పాను” ఆర్ద్రంగా అంటూ కంచం ముందు నుండి లేచాడు.

గతం ఎప్పుడు గాయంగానే సల్పుతుంది, వర్తమానాన్ని, భుజాన మోసుకొంట కాలం ఎల్ల దీస్తున్నాడు యాదగిరి. ఆనాడు అమ్మాయికి జరిగిన సంఘటన వెంటాడే నీడలా క్షణక్షణం గుర్తుకొస్తుంటే, యాదగిరి నరాలన్ని ఉద్రేకంగా పొంగిపోతుంటాయి.



# కుక్కల బండి

ఆర్. పుల్లాచారి

ఆవేశంగా పిడికిలి బిగించుకొంటుంది. దాంతో ఎవరిని శిక్షించాలో అర్థం కాని, నిస్సహాయతలో తన తలను తానే కొట్టుకుంటూ ఏడుస్తుంటాడు.

ఆలోచనలకు ఆక్సిడెంట్ జరిగినట్టుగా రెస్టారెంట్ ముందు హుండ్యాయి కారు హారన్ కొడుతు ఆగింది. అందులో నుండి ఖరీదైన దంపతులు, హుందాగా దిగుతుంటే, యాదగిరి చేతిలోని లాఠీని చంకలో పెట్టుకొని సెల్యూట్ చేశాడు, వాళ్ల కన్నా ముందు వెళ్లి రెస్టారెంట్ అద్దాల డోర్ తెరచి లోపలకు స్వాగతించాడు. దంపతులు బింకంగా తలపంకిస్తు లోపలకు వెళ్లారు. వాళ్ల కారు డ్రైవరుకు పార్కింగ్ ప్లేస్ చూపించి వచ్చి స్టూల్ మీద కూర్చున్నాడు.

రెస్టారెంట్ ముందు తాను చేసే డ్యూటీ ఇదే, అయినప్పటికీ, ముక్కు మొహం తెలియని మనుష్యులకు సెల్యూట్ చేయడం కొంత ఇబ్బందిగానే ఉంది, కాని ఇంట్లోని ఆర్థిక ఇబ్బందుల ముందు, ఇదేం అంత పెద్దది కాదని మనసుకు సర్దిచెప్పుకుంటాడు. జేబులో ఉన్న చిన్న ఫోన్ గట్టిగానే మోగుతుంటే, అసహనంగా లిఫ్ట్ చేశాడు.

మీరు యాదగిరి గారేనా? అవతలి వ్యక్తి కంగారుగా అడిగాడు

"అవునండి ! నేనే యాదగిరిని" మీరు ఎవరు?

నేను మీ అబ్బాయి 'కిట్టు' చదువు కొంటున్న, కార్పొరేట్ స్కూల్ ప్రిన్సిపాల్ ను

"సర్... సర్ ... చెప్పండి...."

మీరు వెంటనే మా స్కూల్‌కు రావాలి ! ప్లీజ్ త్వరగా వచ్చేయండి ! ఆందోళన నిండిన స్వరంతో ప్రిన్సిపాల్ అర్థించాడు

ఆ మాటలు విన్న యాదగిరి మనసును ఏదో శంకతో కూడిన భయం చుట్టుముట్టింది, గుండె వేగం పెరిగింది, సైకిల్‌పై వెళ్లాలన్న ధ్యాస కూడ లేకుండా స్కూల్ వైపు పరుగు అందుకున్నాడు. పది నిమిషాల్లో స్కూల్ గేట్ ముందుకు వచ్చాడు.

అక్కడ కొద్ది క్షణాల క్రితం, ఏదో బీభత్సం జరిగినట్టుగా అక్కడి వాతావరణం ఉంది. చాలా మంది గుమికూడి హాహాకారాలు చేస్తున్నారు. అందరిని తోసుకొని వెళ్ళాడు, ప్రిన్సిపాల్ చేతిలో "కిట్టు" రకసిక్తమై సోయి లేకుండా ఉన్నాడు.

"కిట్టు" ఏమయిందిరా నీకు ఏమయింది" అంటు గావు కేకలతో స్కూల్ అంతా ప్రతిధ్వనించేలా ఏడుస్తున్నాడు.

"పాపం, ఆడుకుంటున్న పసిపిల్లవాడి మీద పిచ్చికుక్కలు దాడి చేసి, కండ కండలుగా పీకి ప్రాణాలు తీశాయి కదారా ! అంటున్నారు కొందరు. "కుక్కలను తరముండి, చంపండి" అంటు గుంపులో నుండి కుక్కల వెంట కర్రలు పట్టుకొని పరుగెడు తున్నారు మరికొందరు.

యాదగిరి చెవుల్లో ఆ మాటలు, అగ్నిపర్వతాలు బద్ధలైన్నట్టు వినిపిస్తున్నాయి, భూకంపం వచ్చి మట్టి పెళ్లలు ఎగిరి గుండెను తాకుతున్నట్లు అనిపిస్తుంది

ప్రిన్సిపాల్ చేతుల్లో రక్తం ముద్దలో ఉన్న "కిట్టు" శవాన్ని చూసి నోట మాట ఆగిపోయి, నిర్వేదంగా చూస్తు యాదగిరి మ్రానుపడి పోయాడు. స్కూల్ సిబ్బంది అందరు యాదగిరిని ఓదార్చుతు మొహం మీద నీళ్లు చిలకరిస్తున్నారు.

అప్పుడే హారన్ల మారు మోగిస్తు, పోలీస్ వ్యాన్ వచ్చి ఆగింది, యస్.ఐ, పోలీసులు దిగి సంఘటన వివరాలు వాకబు చేస్తున్నారు.

మరో రెండు నిమిషాల్లో నగర పాలక సంస్థ వాళ్ల కార్లు, వ్యాన్ వచ్చి ఆగాయి.

ఎలా తెలిసిందో ఏమో! నడుంకు కొంగు బిగించుకొని పరుగెత్తు కుంటు వచ్చిన కమలమ్మ, నెత్తి నోరు బాదుకుంటు "కిట్టు" శవం మీద కప్పిన రక్తం గుడ్డను తీసింది. నోట మాట రాక ఒళ్లంతా చెమటలు పట్టి మ్రాను పడిపోయింది. ఒక మహిళ కమలమ్మ మొహం మీద నీళ్లు చిలకరిస్తూ తన భుజం మీద ఆన్చుకొని, అదిమి పట్టుకొంటు ఓదార్చుతుంది. కమలమ్మ మెల్లిగా కళ్లు తెరచి భోరుమంటూ గుండెలు బాదుకోసాగింది, "కిట్టు–కిట్టు" అంటు పెడబొబ్బలు పెడుతుంటే అక్కడ చేసిన వారందరి మనసులు బాధతో ద్రవించి పోతున్నాయి.

అక్కడ గుమిగూడిన జనాన్ని పోలీసులు దూరంగా చెదరగొట్టారు, నగరపాలక సంస్థ కార్లో నుండి దిగిన అధికారులు ప్రిన్సిపాల్‌ను, సంఘటన పూర్వపరాలు అడిగి తెలుసుకుంటున్నారు. మరో పక్క యస్, ఐ. పంచనామా రాసుకోవడానికి ప్రిన్సిపాల్ మీద ప్రశ్నల్ని సంధిస్తున్నాడు.

"పిల్లవాణ్ని కరచిన కుక్కలు మీ స్కూల్ కాంపౌండ్‌లోకి తరచు వస్తుంటాయా? "

"లేదండి ఎప్పుడు రావు ! ఈరోజే హఠాత్తుగా వచ్చి బాబు మీద దాడి చేశాయి, మేము గమనించి పరుగెత్తుకుంటూ వచ్చి వాటిని తరిమాం. అయినా కుక్కల్లా కాకుండా సింహాల్లా ఎగబడుతూ, పిల్లవాణ్ని చంపేంత వరకు విడిచిపెట్టలేదండీ" అంటూ

అందులో పని చేస్తున్న టీచర్స్, ప్రత్యక్ష సాక్షులు బాధగా చెప్పారు.

“ఆశ్చర్యంగా ఉందే..! ఇంత స్వైర విహారం చేసిన కుక్కలు పిచ్చివా? లేక రోడ్డు మీద తిరిగే కుక్కలని అనుకోవాలా? అయినా మా మున్సిపాలిటీ సిబ్బంది, రోజు కాలనీల్లో తిరుగుతునే ఉంటారుగా. ఇలాంటి కుక్కల్ని గమనించలేదా? ”అంటూ వస్తున్న సందేహాల్ని తేల్చుకోలేక పోతున్నారు ఆఫీసర్లు.

ముందు వస్తున్న రెండు కార్లు హారన్ కొడుతుంటే, వాటి వెనుక బుగ్గ కారులో నాయకుడు వచ్చాడు హుటాహుటిన. సంఘటన స్థలంలో బీభత్సాన్ని చూసి,విచలితుడయి పోయాడు.

“అబ్బాయి తల్లి తండ్రులు వచ్చారా?” అడిగాడు.

“బాబును చూస్తూ దుఃఖ భరించలేక ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లి పడిపోతే మేమే ఆ చెట్టు కింద కూర్చో పెట్టాం సర్” చెప్పారు స్కూల్ సిబ్బంది.

నాయకుడు ఫోన్ చేసి అధిష్టానంతో ఐదు నిమిషాలు మాట్లాడాడు. ఏ మాట ఎవరికి వినిపించలేదు.. కాని ఇక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది, అన్నమాట మాత్రం అందరికి వినిపించింది.

“సరే, సరే, అలాగే చేస్తాను’ అంటు నాయకుడు ఫోన్ జేబుల్లో పెట్టుకుని, నగరపాలక అధికారులు, పోలీసు వారు వెంట నడుస్తుంటే, చెట్టు కింద ఏడుస్తున్న యాదగిరి, కమలమ్మ దగ్గరకు వెళ్లాడు.

“మిమ్మల్ని ఓదార్చడానికి నాకు మాటలు రావడం లేదు, జరిగింది, ఏదో జరిగింది. దురదృష్ట సంఘటన ఎలా జరిగిందో, సమగ్రంగా తెలుసుకోవ డానికి దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేస్తాము. మీకు అండగా నిలుస్తాయి.అంతేకాదు మీ కడుపు కోతకు ఐదు లక్షల రూపాయలు తక్షణ సహాయంగా అందిస్తా” అంటు యాదగిరి తల నిమురుతూ అభయ మిచ్చాడు. మున్సిపల్ అధికారులను ఉద్దేశించి, “మీరు ఈ క్షణం నుండి ఆ కుక్కలను పట్టుకోండి. అందులో పిచ్చి కుక్కలను గుర్తించండి. ఈ కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన తీసుకొని నగరం లోని గల్లిగల్లిల్లో ఉన్న కుక్కల్ని పటుకోండి. సిటీకి దూరంగా వాటి కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయండి. కుక్కల వల్ల ఈ లాంటి సంఘట నలు పునరావృతం అయితే, మిమ్మల్ని సస్పెండ్ చేయ డానికి కూడ వెనుకాడం” అంటూ హెచ్చరించాడు.

“లాల్చీ జేబులో చేతులు పెట్టుకొని రెండు నోట్ల కట్టలు తీసి, మీ కొడుకు అంత్యక్రియలకు ఇవి ఉంచుకోండి” అంటూ అందించబోయాడు యాదగిరి వలవల ఏడుస్తుంటే, ‘‘మాకు మా కొడుకు కావాలి, మా కొడుకు కావాలి అంటు” కమలమ్మ పెద్దగా ఏడ్వసాగింది.

“మున్సిపల్ అధికారులు సహాయంగా ఉంటారు. యస్.ఐ గారు, మీరు వెంటఉండి కార్యక్రమాలు ముగించండి’’ అంటూ ఆదేశాలు జారీచేసిన ప్రజాప్రతినిధి బుగ్గ కారు ఎక్కి వెళ్లి పోయాడు.

ఆస్పత్రిలో చేయాల్సిన పనులన్నింటిని యస్.ఐ దగ్గరుండి, మున్సిపల్ అధికారుల సహాయంలో కమలమ్మ యాదగిరి చేతుల మీదుగా దహన క్రియలను మధ్యాహ్నం వరకు పూర్తి చేయించారు. యాదగిరి దంపతులను వాహనంల్లో తీసుకువచ్చి ఇంట్లో దించారు. అప్పటికే యాదగిరి ఇంటి ముందు కాలనీ వాసులు, చుట్టు పట్ల కాలనీ ప్రజలందరు పెద్ద ఎత్తున గుమిగూడారు.

“యాదగిరి కమ్మలమ్మల దంపతులకు కలిగిన కడుపు కోత మరెవరికి జరగవద్దు. నగరమంతా కుక్కలు స్వైరవిహారం చేస్తుంటే, అధికారులు ఏం చేస్తున్నట్టు? కర్కశంగా పసిపిల్లవాణ్ని పీక్కు తింటుంటే చూస్తూ ఎందుకూరుకున్నారు?” అంటు అధికారులను నిలదీశారు గుంపులోని జనాలు ఉక్రోషంతో.

“పసిప్రాణానికి ఖరీదు కట్టి చేతులు దులుపు కొంటే సరిపోతుందా? పసి ప్రాణం తిరిగి వస్తుందా? అవన్నీ అధికారులు చెప్పాల్సిందే” అని ఒక్క గొంతుక వినపించింది.

తనకు మద్దతుగా తరలి వచ్చిన నగర ప్రజలను, దాటుకుంటు యాదగిరి ఒంట్లోని బలాన్నీ అంతా కూడ దీసుకొని ఇంట్లోకి వెళ్లి గోడకు వేలాడుతున్న పదేండ్ల బిడ్డ ఫొటో పట్టుకొని బయటకు వచ్చాడు. రెండు జడలకు రిబ్బన్లు చుట్టుకొని చిరునవ్వుతో దిగిన తన ముక్కు పచ్చలారని తన కూతురు ఫొటోను గుండెలకు హత్తుకొంటూ వలవల ఏడ్చాడు.

కాలనీ ప్రెసిడెంట్ హనుమాండ్లు, ఆ ఫొటోను చూస్తూ కంటతడి పెట్టుకున్నాడు “ఒరే! యాదగిరి ఆనాడు నీ బిడ్డకు కూడ అన్యాయమే జరిగిందిరా అప్పుడు కూడ మేమంతా ఏ చేయలేక పోయాం రా !” అంటూ కౌగలించుకొన్నాడు యాదగిరి గుండె దిటవు చేసుకొని పెదవి విప్పాడు.

“రెండేండ్ల క్రితం జరిగిన పైశాచికత్వం మీకు గుర్తుండే ఉంటుంది, నా భార్య కమలమ్మకు తోడుగా కూరగాయల మార్కెట్లో కాయకూరలు అమ్మేది నా బిడ్డ. దాని మీద ఎన్నో రోజులుగా కామంతో కన్నేసిన రాబందులు సందేళలోనే మార్కెట్లోని ఓ మూలకు లాక్కు వెళ్లి ఒకరు, ఇద్దరు, ముగ్గురు లెక్కకు మించి హత్యాచారం చేసి, దాని చావుకు కారణమయ్యారు. అప్పుడు ఈ అధికారులు స్పందించారు...వెంటనే వచ్చారు. నాకు, మా కంటుంబానికి భరోసాగా నిలబడతామన్నారు. దాని చావుకు నష్టపరిహారం చెల్లించారు.

ఈరోజు ఆరు సంవత్సరాల నా కొడుకును పిచ్చి కుక్కలు,ఊరకుక్కలు క్రూరంగా, ఘోరంగా కండ కండలుగా పీక్కుతిన్నాయి, ఇందుకు కూడా నష్టపరిహారం చెల్లిస్తామంటున్నారు. మా గర్భశోకాలకు నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకున్నారు.

నేడు పసికందుపై దాడి చేసిన కుక్కలను పట్టుకొని, కుక్కల బండిలో వేసుకొని పునరావాస కేంద్రాలకు తరలిస్తారట, వాటి సంతతి పెరగకుండా వైద్యం చేయిస్తారట.

ఆడపిల్ల మీద దార్షీకంగా, అత్యాచారం చేసిన కాముక కుక్కల్ని, ఊరకుక్కల్ని, గుంజుకువెళ్లి కుక్కల బండిలో వేసుకొని వెళ్లండి. నిర్బంధించండి మానవ మృగాలు కుక్కల్లా పెరగ కుండా ఎలాంటి ఆపరేషన్ చేస్తారో చేయండి. ఆ కుక్కలు, ఈ కుక్కలు తిరిగి జనావాసాల్లోకి రాకుండా చూడండి ! మా కడుపు కోతలకు పరిహారాలు కాదు...పరిష్కారాలు చూపండ. మమ్మల్ని బతకనివ్వండి, మీరు చేతనైతే వ్యవస్థను మార్చండి”

దుఃఖంతో బొంగురుబోయిన గొంతుతో పొగిలి పొగిలి ఏడుస్తున్న యాద గిరిని పొదివి పట్టుకొంది శోక మూర్తిలా కమలమ్మ,

తరలి వచ్చిన నగర ప్రజలు భావోద్వేగాలతో భాషకు అందనంత మౌనంగా ఖిన్నులై నిలుచుండిపోయారు.

యాదగిరి కమలమ్మ దంపతులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్ప లేని అధికారుల మెల్లిగా అక్కడి నుండి వెళ్లిపోయారు. ★

ఆడపిల్ల మీద దార్ష్టీకంగా, అత్యాచారం చేసిన కాముక కుక్కల్ని, ఊరకుక్కల్ని, గుంజుకువెళ్లి కుక్కల బండిలో వేసుకొని వెళ్లండి. నిర్బంధించండి మానవ మృగాలు కుక్కల్లా పెరగ కుండా ఎలాంటి ఆపరేషన్ చేస్తారో చేయండి. ఆ కుక్కలు, ఈ కుక్కలు తిరిగి జనావాసాల్లోకి రాకుండా చూడండి ! మా కడుపు కోతలకు పరిహారాలు కాదు...పరిష్కారాలు చూపండి. మమ్మల్ని బతకనివ్వండి, మీరు చేతనైతే వ్యవస్థను మార్చండి”





# ద్రవిడవాదానికి దళిత సవాల్

“ఆమె కథ, అందులోని ఆమె ధైర్యం బ్యాండిట్ క్వీన్‌కు ఏమీ తక్కువ కాదు’ అన్నారు ప్రముఖ దర్శకుడు శేఖర్ కపూర్ ఒక సందర్భంలో. ఆమె పేరు చిత్రలేఖ. ఫూలన్‌దేవి బందిపోటు కావచ్చు. ఆమె కరుడగట్టిన పెత్తందారుల మీద కత్తి కట్టింది. ఆ పెత్తందారులను అణచి, శ్రమజీవులకు రాజ్యం అప్పగిస్తామని శతాబ్దాలుగా ప్రపంచాన్ని మోసగిస్తున్న, దగా చేస్తున్న కమ్యూనిస్టుల మీద చిత్రలేఖ పోరాడింది. కమ్యూనిస్టుల మాటలు, సిద్ధాంతం మానవత్వానికి వ్యతిరేకమని దశాబ్దాలుగా అంతా చెబుతున్న వాస్తవానికి చిత్రలేఖ తాజా ఉదాహరణ. శ్రమజీవుల కోసమే తమ పార్టీ అంటారు. శ్రమజీవుల కోసం త్యాగాలూ, బడుగుల హక్కుల కోసం చావడాలూ ఇవన్నీ ఇటీవలి కాలపు కమ్యూనిస్టులకు మాత్రం నచ్చదు. అందుకు బదులుగా కార్మికులని పీడించడం, సంఘాల పేరుతో వెలి వేయడాలు యథేచ్ఛగా చేస్తారు. పార్లమెంటరీ రాజకీయాలని నమ్ముకునే వన్నె తగ్గిన కమ్యూనిస్టు పార్టీలు, రక్తాన్ని మాత్రమే ఇష్టపడే మావోయిస్టు గ్రూపులు మొత్తంగా చేసేది ఇదే. ఇన్ఫార్మర్ల పేరుతో మావోయిస్టులు గిరిజనులను చంపుతారు. ప్రజాకోర్టులలో కాళ్లూ చేతులూ నరుకుతూ ఉంటారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలైతే తమకు ఎదురు చెబితే సహించరు. వెలేస్తారు, వేధిస్తారు. ఇందుకు మంచి ఉదాహరణ చిత్రలేఖ జీవితం.

కేరళలో కమ్యూనిస్టు పార్టీ గడచిన యాభయ్, అరవై ఏళ్లుగా అలనాటి జమిందారీ పోకడలకు ఏమాత్రం తీసిపోకుండా, పెత్తందారీ శైలిలో వీరంగం వేస్తూనే ఉంది. ఎందరినో బలి తీసుకుంది. ఆర్‌ఎస్‌ఎస్ మీద అగ్రకులాల పార్టీ అనీ, హిందూత్వ పార్టీ అని ముద్ర వేసి ఎందరినో చంపారు కమ్యూనిస్టులు. అయితే చిత్రలేఖ అగ్రకులంలో పుట్టలేదు. పైగా ఆమె దళిత హక్కుల సాధన ఉద్యమంలో పనిచేశారు. కేవలం ఆటో రిక్షా నడుపుకుని జీవించారు. అయినా అచ్చంగా రెండు దశాబ్దాల పాటు ఆమె సీపీఎంతో అక్కడ, అంటే కన్నూర్ ప్రాంతంలో పోరాడింది.

సీపీఎంతో చిత్రలేఖ పోరాటం 2004 మొదలయింది. అది కూడా ఎదట్ట పేరుతో ఉన్న ఆటో రిక్షా స్టాండ్ దగ్గర చోటు దగ్గర ఆమె పోరాటం ప్రారంభించారు. కార్మికులు, శ్రమజీవులు అంటే సీపీఎంకు ఎంత ప్రేమో ఆ వెంటనే వెల్లడైంది. ఆ ఆటో స్టాండ్ వద్ద ఆమె ఒకరోజు సీఐటీయూ (సీపీఎం అనుబంధం కార్మిక సంఘం. ఇది కేరళలో చేసే అకృత్యాలకు అంతే ఉండదు) సభ్యులతో గొడవ పడింది. ఆ తరువాత ఆమె ఆటోను ‘గుర్తు తెలియని వ్యక్తులు’ దహనం చేశారు. 2013లో మళ్లీ గుర్తు తెలియని వ్యక్తులే ఆమె ఆటోను తగలబెట్టారు. ఆమె మీద, ఆమె భర్త మీద ఎన్నోసార్లు కమ్యూనిస్టులు భౌతికదాడులు చేశారు.

ఆమె సీపీఎంతో పోరాటం కోసమే ఒక వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అది కులాంతర వివాహం. శ్రీకాంత్ అనే వడకార కులానికి చెందిన యువకుడు అతడు. కులాంతర వివాహాల గురించి ధణుతి ఎగిపోయేటట్టు ఉపన్యాసాలు ఇచ్చే సీపీఎం (విస్తృతార్థంలో కామ్రేడ్లు) ఈ వివాహం తరువాత ఆమె మీద మరింత కక్ష పెంచుకున్నారు. తననీ, తన భర్తనీ వారి వారి కులాల నుంచి వెలి వేయించారు. ఇది చిత్రలేఖ స్వయంగా ఒక సందర్భంలో వెల్లడించారు. శ్రీకాంత్, చిత్రలేఖ ఎదట్టా స్టాండ్ కేంద్రంగానే ఆటోలు తిప్పుకుని బతికేవారు. అయితే ఏవో కారణాలు చూపించి ఆ స్టాండ్‌లో ఆమె ఆటో నిలపరాదని సీఐటీయూ ఫత్వా జారీచేసింది. దీనితో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు సారాంశం, ‘కులం కారణంగా సీఐటీయూ తనను వేధిస్తున్నది’ అనే. కులం పేరుతో అవమానిస్తున్నారని కూడా ఫిర్యాదు చేశారామె. ఆ ఫిర్యాదు తరువాత ఆమె మీద దాడి మరింత పెరిగింది. ఆ క్రమంలోనే 2005 డిసెంబర్‌లో ఆమె ఆటోను దగ్ధం చేశారు. దీనితో కన్నూర్‌లో చిత్రలేఖ సాగిస్తున్న సీపీఎం వ్యతిరేక పోరాటం ఒక్కసారిగా రాష్ట్ర ప్రజలందరి దృష్టికి వెళ్లింది. సీపీఎం దళిత వ్యతిరేకత, మహిళ అన్న కారణంగా ఆమెకు కొన్ని వర్గాల నుంచి మద్దతు లభించింది. ఆమె పోరాటాన్ని చూసిన వారు చేసిన ధన సహాయంతో మళ్లీ ఒక ఆటో కొనుగోలు చేసి దానికి ‘మేయిలమ్మ’ అని పేరు పెట్టారు. అయితే కమ్యూనిస్టుల పగ అంటే పాము పగకు ఏమాత్రం తక్కువ కాదన్న సంగతి తెలిసినదే కదా! అయినా ఆటో స్టాండ్‌లో ఆమె ఆటోను చేరకుండా అడ్డుకున్నారు. ఆఖరికి ఆమె స్వగ్రామం నుంచి కూడా చిత్రలేఖను బహిష్కరించారు. ‘కింది’ కేడర్ కూడా బాగా ఎక్కువ కదా! అందుకే ఇది కూడా సులభంగా జరిగింది. దీనితో చిత్రలేఖ తనకు ఉన్న జీవించే హక్కును గుర్తించాలని కోరుతూ కన్నూర్ కలెక్టరేట్ ఎదుట 122 రోజులు నిరసన దీక్ష చేశారు. దీక్షా శిబిరంలో ఆమె పెట్టిన పోస్టర్ మీద ఉన్న అక్షరాలు, ‘సీపీఎం కులోన్మాదం మీద పోరాటం’. అయినా ఎలాంటి ఫలితం దక్కలేదు. దీనితో మరొక 47 రోజులు రాష్ట్ర సచివాలం ఎదుట నిరసన చేపట్టారు.

మొత్తానికి పదేళ్ల పోరాటం తరువాత 2015లో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం ఏర్పడి, ఊమన్ చాందీ ముఖ్యమంత్రి అయ్యారు. చిత్రలేఖకు నివేశన స్థలం కేటాయించారు. అలాగే ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం కూడా ప్రభుత్వం ప్రకటించింది. మళ్లీ వామపక్ష కూటమి అధికారంలోకి వచ్చింది. సీపీఎం తన కక్షను మరచిపోలేదు. ముందుటి ప్రభుత్వం చిత్రలేఖకు ఇచ్చిన సదుపాయాలను రద్దు చేసేసింది. అంటే పినరయి విజయన్ ప్రభుత్వం ఈ దుశ్చర్యకు పాల్పడింది. చిత్రలేఖ కూడా పోరాట పటిమను వీడకుండా న్యాయ పోరాటానికి దిగింది. కోర్టు జోక్యంతో ఇంటి నిర్మాణం పూర్తయింది.

2016లో ఆమె అరువిక్కార అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేశారు. బీఎస్‌పీ టికెట్ ఇచ్చింది. తరువాత చిత్రలేఖ పోరాటం వెండితెరకు కూడా ఎక్కింది. 2023లో విడుదలైన హిగైత సినిమా ఆమె జీవితం, పోరాటం ఆధారంగా నిర్మించినదే. 2018లో బ్రిటిష్ చిత్రానువాదకుడు ఫ్రాసెర్ స్కాట్ కూడా చిత్రలేఖ జీవితం మీద సినిమా ఆరంభించారు.

ఆమె ఇటీవల పాంక్రియాటిక్ కేన్సర్‌కు గురయ్యారు. అదేం చిత్రమో కేరళ ప్రభుత్వ ఆసుపత్రి కూడా చిత్రలేఖ ఎవరో తెలిశాక వైద్యం నిరాకరించింది. కొడియేరిలోని మలబార్ కేన్సర్ సెంటర్ వైద్యం చేయడానికి నిరాకరించిందని కుటుంబ సభ్యులు చెప్పారు. ఇంత పోరాటం తరువాత అక్టోబర్ 5 మధ్యాహ్నం చిత్రలేఖ కన్నుమూశారు. భర్త శ్రీకాంత్. కొడుకు మను, కూతురు మేఘా వారి సంతానం. చిత్రలేఖ వయసు 47 ఏళ్లు.

చిత్రలేఖ నిజంగానే యోధురాలు. ★

ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన నాగరికత కలిగిన, అనేక శతాబ్దాలు అత్యంత శక్తిమంతంగా మనుగడ సాగించిన భారతదేశం హఠాత్తుగా అనేక ఆక్రమణలను, దాడులను ఎందుకు ఎదుర్కోవలసి వచ్చింది? మొదట ఇస్లామిస్టులు, తర్వాత వచ్చిన బ్రిటిషర్లు ఎవరైనా కానీ ఎంతో ప్రాచీన విజ్ఞానం కలిగిన మనను ఎలా ఓడించగలిగారు? అన్న సందేహం ఈ కాలపు యువతకు కలగడం సహజమే. ఈ పరిణామాల వెనుక అరుచికరమైన వాస్తవాలు కొన్ని ఉన్నాయి. అనేకమంది చరిత్రకారులు రకరకాల కోణాలలో ఇందుకు కారణాలను వెతికారు. ఇందులో విలువల పతనం నుంచి యుద్ధ వ్యూహాల వైఫల్యం, అనైక్యత వరకూ అనేకం ఉన్నాయి. సనాతన ధర్మపాలన చేయకపోవడం ప్రధానమైన కారణంలా కనిపిస్తోంది.

# హిందూ ఐక్యతే ఆయుధం



"హిందువులు ధర్మానికీ ,దేశానికీ ముంచుకొస్తున్న మహోపద్రవాన్ని సరిగా గుర్తించరు. ఉమ్మడి గత్తరను ఉమ్మడిగా ఎదుర్కోవడం అందరికీ క్షేమం అన్న ఆలోచన వారికి కలగదు. స్పర్ధలు, వైరాలు, అహంకారాలు పక్కనబెట్టి విశాల దృష్టితో సహకరించుకోవడం తమకే మంచిది అన్న వివేకం లోపించడం ఎంత వినాశకరమో శతాబ్దాల చరిత్ర పదేపదే నిరూపించినా వారు మారరు. ప్రాప్తకాలజ్ఞత చూపరు. శతాబ్దం వేరు... రాజ్యాలు వేరు.. రాజుల పేర్లు వేరు కానీ శత్రువు ఒక్కడే, యుద్ధ పర్యవసానం ఒక్కటే."

పై వాక్యాలు ప్రముఖ సీనియర్ జర్నలిస్టు, రచయిత ఎంవిఆర్ శాస్త్రి తాజా రచన "వెయ్యేళ్ల ధర్మయుద్ధం" పుస్తకంలోనివి. హిందూ రాజులు శతాబ్దాలుగా చేసిన వీరోచిత పోరాటాల నేపథ్యంలో అప్పటి పరిస్థితులపై తన విశ్లేషణగా ఆయనపై వాక్యాలు ఉటంకించారు. హిందువులను జాగృతం చేసేందుకు ఆయన వెలువరించిన చారిత్రక రచనల్లో భాగంగా దీనిని ప్రస్తుతం పాఠకుల ముందుకు తెచ్చారు. ఈ పుస్తకం చదవాల్సిన ఆవశ్యకత గురించి ప్రత్యేకంగా సమీక్షించాల్సి ఉంది. అయితే ఆయన పేర్కొన్న పై వాక్యాలు చూస్తుంటే నాకు ఇప్పటి మనదేశ పరిస్థితికి అవి అద్దంపట్టేలా వున్నాయని అనిపించి చిన్న మార్పులతో వాటిని ఇక్కడ ప్రస్తావించాను.

**అనైక్యత వల్ల దేశం అన్యమతస్తుల చేతుల్లోకి?**

అప్పట్లో మనదేశం ఎక్కడికక్కడ స్వతంత్ర రాజ్యాలుగా విడిపోయి ఐక్యత లేకపోవడం వల్ల భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చిందని చరిత్ర చెబుతోంది. అయితే ఇప్పటి ఈ ఆధునిక కాలంలో మనది విశాల భారతదేశంగా ఒకటిగా కనబడుతున్నా నిజానికి హిందువుల్లో ఐక్యత లేకపోవడంతో మళ్లీ మనదేశం క్రమంగా అన్యమతస్తుల చేతుల్లోకి వెళుతోందని స్పష్టంగా అర్థమవుతోంది. రాబోయే రెండు మూడు దశాబ్దాలలో మనది ముస్లిం రాజ్యంగా మారుతుందనే ప్రమాదకర సంకేతాలు వెలువడుతున్నాయి. అదెలాగంటే ఇంటా, బయటా మోహరించి ఉన్న దేశ వ్యతిరేక శక్తులన్నీ కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకుని మన దేశాన్ని ముస్లిం దేశంగా మార్చేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. మన దురదృష్టం కొద్దీ అందుకు ఆస్కారం ఇస్తోంది అనేక శాఖలుగా విడిపోయి ఉన్న మన హిందువులే కారణం కావడం విచారకరం.

అదేలాగంటే వివిధ కుల సంఘాలుగా, రాజకీయ పార్టీలుగా, కమ్యూనిస్టులుగా, హేతువాదులుగా, నాస్తిక వాదులుగా, అనేక ఇజాలుగా హిందువులు చీలిపోయి ఉన్నారు. ఇతర మతాలలో కూడా ఆ విభేదాలు వుండవా అంటే ఒకరకంగా ఉన్నా మత సంబంధమైన అంశం తెరపైకి వచ్చే టప్పటికి వారంతా ఒక్క తాటిపైకి వచ్చేస్తారు. అదే వారి బలం. ఎన్నికలప్పుడు ఓటర్లుగా ఆ ప్రభావం శక్తిమంతంగా చూపుతారు. అందుకే మన రాజకీయపార్టీలు వారిని తమకు అనుకూలంగా మార్చుకోవడానికి మైనారిటీ బుజ్జగింపుల అస్త్రాన్ని బయటికి తీస్తారు.

**సెక్యులరిజం ముసుగులో హిందువుల పట్ల వివక్ష**

సెక్యులర్ నినాదంతో ఏకపక్షంగా పక్షపాత రాజకీయాలకు పాల్పడతారు. ఏడు దశాబ్దాలకు పైగా స్వతంత్ర భారతంలో జరుగుతున్నది ఇదే. మన భారత దేశం అనే మహా హిందూ వృక్షాన్ని ఎడారి మతాలైన ముస్లిం, క్రైస్తవ మతాల చెరో పక్కనుంచి తొలిచేస్తున్నాయి. ముస్లిం సంస్థలు, ఎవ్వరూ ఏమనుకున్నా పర్వాలేదని, దేనికీ భయపడేది లేదని వివిధ రకాల జీహాదులు, హలాల్‌లు, వక్ఫ్ బోర్డు పేరుతో విజృంభిస్తూ హిందూమహా వృక్షాన్ని పైకి కనబడేలా నరుక్కొస్తున్నారు. ఇక మతమార్పిడుల పేరుతో క్రైస్తవులు చాపకింద నీరులా హిందూ మతాన్ని వేళ్లనుంచి కొరికేస్తూ వస్తున్నారు. ఇదో దొంగదాడి. ప్రపంచ వ్యాప్తంగా తమ మత రాజ్యాలుగా వాళ్లకి వందల సంఖ్యలో దేశాలు ఉన్నా ఒకే ఒక అతి పెద్ద హిందూ దేశమైన భారత్‌ను కూడా వాళ్ల మత రాజ్యంగా మార్చేయాలని తహతహలాడిపోతున్నారు. సెక్యులర్ అనే ఒక్క పదాన్ని అడ్డంపెట్టుకుని, అసలు ఆ భావన ఏ మాత్రం లేని ఆ అబ్రహం మతాలతో మన హిందువుల్లోని దుష్టులు కొందరు చేతులుకలిపి మన దేశానికి తీరని ద్రోహం చేస్తున్నారు. ఆ రెండు మతాల్లో సవాలక్ష అనాచారాలున్నా అవేమీ వీళ్లకి పట్టవు. ఇంతకు ముందు చెప్పినట్లు మన హిందూ దేశమనే మహా వృక్షాన్ని పై కొమ్మలనుంచి ఒకళ్లు, కింది వేళ్ల నుంచి ఇంకొకరు నాశనం చేస్తుంటే తాము కూర్చున్న కొమ్మని తామే నరుక్కున్నట్లు కొందరు హిందూ అంధులు స్వీయ వినాశనానికి పాల్పడుతున్నారు. ఆ విషయంపై హెచ్చరిస్తే హిందూ మతోన్మాదం

అంటూ మొదటికే తెగనాడుతున్నారు.

ముస్లింలు తాము ముసల్మానులుగా చెప్పుకోవడానికి, తమ ఆహార్యాన్ని ప్రదర్శించడానికి ఏమాత్రం సంకోచించరు. అలాగే క్రైస్తవులు తాము ఆ మతం వారిగా వ్యక్తం చేసుకోవడానికి వెనుకాడరు. పైగా అది తాము తమ మతానికి ఇచ్చే ప్రాధాన్యంగా, గౌరవంగా చెప్పుకుంటారు. వారి మత చిహ్నాలను, వస్త్రాలను ధరించడానికి ప్రదర్శించడానికి ఉత్సాహంగా ముందుకు వస్తారు. బెంగుళూరులో జరిగిన హిజాబ్ ఉదంతమే అందుకు ఓ చిన్న ఉదాహరణ. అప్పుడు కుహనా సెక్యులరిస్టులు ఎవరికీ అక్కడ మతం కనబడదు. హిందువుల విషయంలో తిలకధారణ దగ్గరనుంచి, కాషాయ వస్త్రధారణ వరకు వాళ్లకు మన మతోన్మాదమే కనబడుతుంది. అందుకే



మతం మారిన వాళ్లతో ముందుగా బొట్లు తుడిపించేస్తారు. తాము ఏ సంస్కృతిలో పుట్టారో ఆ సంస్కృతినే చిన్నచూపు చూసే జాతి మనదేశంలోనే కనబడుతుంది. స్వదేశాన్నే కించపరిచే జాతి వ్యతిరేక శక్తులు అధికంగా ఉన్న దేశం ఏదయినా ఉందంటే అది భారతదేశమే అని చెప్పాల్సి రావడం మన దౌర్భాగ్యం.

**ఎంత దార్శనికత..! ఎంత స్పష్టత..!!**

ఇక్కడ ఇస్లామిస్టుల మతోన్మాదాన్ని, దార్శనికతను మనం గమనించాలి. వారు ఎంతో వ్యూహాత్మకంగా ఆచితూచి ప్రణాళికలను రూపొందించుకుంటూ అమలు చేస్తూ వస్తున్నారు. ఎస్‌డీపీఐ అన్న ఇస్లామిక్ సంస్థ ఏరకమైన లక్ష్యాలను, వాటికి కాలపరిమితులను పెట్టుకుందో గమనించినవారికి ఆశ్చర్యం కలుగక మానదు.

**ఎస్‌డిపిఐ లక్ష్యాలు**

*1. 2031లో కేరళ పాలనా పగ్గాలు చేపడతాం*

*2. 2040 కల్లా ఆరెస్సెస్‌ని నిర్మూలిస్తాం*

*3. 2047 లో యావత్ భారతదేశ పాలన మా చేతుల్లోకి*

*4. 2050, జనవరి 1 ఉదయాన్నే.. భారత దేశాన్ని ఇస్లామిక్ రిపబ్లిక్‌గా ప్రకటిస్తాం.*

ఇదో ప్రమాద హెచ్చరిక. ఈ ఉగ్రవాద సంస్థ కుట్ర, లక్ష్యం దిశగానే వారు అడుగులు వేస్తున్న వైనం మనకు స్పష్టంగా ప్రతి రాష్ట్రంలోనూ కనిపిస్తుంది. ముస్లిం సంస్థ అసలు లక్ష్యం ఇదే భారత్‌ని ముస్లిం దేశంగా మార్చాలన్నదే. ఈ నేపథ్యంలో హిందువులు మేల్కొని వాస్తవాలు తెలుసుకోవాలి.

సర్వే జనాః సుఖినోభవంతు అనే హితోక్తిని అనుసరించడం మన సంస్కారం, ధర్మంలో భాగం. అయినా ఈదేశంలో మత సహనం, భావప్రకటనా స్వేచ్ఛ లేవంటూ మనమీదే దుష్ప్రచారం చేస్తుంటారు. ప్రపంచంలో ఏ దేశంలో లేనంత స్వేచ్ఛను, సౌకర్యవంతమైన జీవితాలను ఇక్కడ అనుభవిస్తున్న అన్యమతాలవారు ఈ దేశంలో ఏదో అన్యాయానికి గురయిపోతున్నట్లు గగ్గోలు పెడుతున్నారు. పుట్టుకతో హిందువులే అయినా కుహనా మేధావుల రూపంలో దేశమంతా వ్యాపించి ఉన్న దేశ వినాశకారులు కొందరు కూడా వారితో గొంతుకలుపుతున్నారు. తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టడం అంటే ఇదే.


**హిందువులలో కదలిక**

దశాబ్దాలుగా ఇలాంటివి చూసి, చూసి ఇప్పుడిప్పుడే హిందువుల్లో చైతన్యం పెరుగుతోంది. అందుకే ఇప్పుడిప్పుడే హిందూ గొంతుకలు బలంగా విచ్చుకుంటు న్నాయి. అనాదిగా వస్తున్న సాంప్రదాయకమైన ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్‌లే గాకుండా ఇప్పుడు మీడియాలో ముఖ్యంగా సోషల్ మీడియాలో కూడా క్రమంగా వాటి సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఇండియా టుడే, నేషనల్ లిస్ట్ హబ్, రిఫ్లెక్షన్స్, భక్తి వన్ తదితర అనేక యుట్యూబ్ చానల్స్‌తో బాటుగా జర్నలిస్టు సాయి, లలిత్ కుమార్, హమార ప్రసాద్, శివశక్తి పేరుతో సగ్గున కరుణాకర్, గోవింద సేవ పేరుతో సత్యభామ, ఇక తన ప్రత్యేక హాస్యస్ఫోరక శైలిలో రాధ మనోహర్ దాస్ ఇలా ఎంతోమంది ఎక్కడికక్కడ హిందూ భావజాల వ్యాప్తికి, ధర్మ పరిరక్షణకు అలుపెరుగని పోరాటలు చేస్తున్నారు. తాజాగా తిరుమల లడ్డూ విషయంగా చెలరేగిన వివాదంలో ఒక పార్టీ అధినేతగా ఉన్న పవన్ కళ్యాణ్ సనాతన ధర్మపరిరక్షణకు ప్రతినిధిగా తన గళాన్ని స్పష్టంగా వినిపించారు. వివిధ పార్టీలలో హిందూ రాజకీయ నేతల్లో కూడా కొంచెం కదలిక తెచ్చేందుకు ఇది తొలి అడుగు అవుతుందనే ఆశ పొడచూపుతోంది. ఎందుకంటే గత అనుభవాలరీత్యా శత్రువు వచ్చి మనల్ని కబళించేవరకూ చూస్తూ ఊరుకోకుండా ముందస్తు జాగ్రత్తగా మనం అప్రమత్తం అవడం మంచిది.

కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు... అది చక్రంలా తిరుగుతుంటుంది. ప్రస్తుతం హిందువులను మేల్కొలిపే సమయం కలిసి వచ్చినట్లుంది. అందుకే, మేధావులు, జర్నలిస్టులు, రాజకీయనాయకులు కూడా ఒక స్పష్టతతో హిందువులను కలిపేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవలి కాలంలో ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇచ్చిన 'బటేంగేతో కటేంగే' (అనైక్యతతో ఉంటే ఓటమిపాలవుతాం) నినాదం ఇవాళ్టికే కాదు రేపు కూడా గుర్తు పెట్టుకోవలసిన నినాదం. కనుక, ఈ స్ఫూర్తితో ఐక్యంగా ముందుకు కదలడం హిందువుల కర్తవ్యం. జాగో హిందూ...

**జయహో భారత్.**

**– డి.స్వాతి,** విజయవాడ



# స్వాతంత్ర్య పోరాటం- మాంసాహారులు



దినేశ్ గుండూరావ్

ఒకటి వాస్తవం. భారత జాతీయ కాంగ్రెస్ ఆంగ్లేయులని భారతదేశం నుంచి పంపించిందన్న ఒక మాట ఉన్నా, వారి భావజాలాన్ని మాత్రం గుండెలలో భద్రంగా దాచుకుందనే చెప్పుకోవాలి. ఆ క్రమంలోనే భారతదేశ చరిత్రలో, ముఖ్యంగా స్వతంత్ర పోరాట చరిత్రలో గాంధీ-నెహ్రూ కుటుంబాల పాత్రను ఒక మెట్టుపైన నిలిపి ఉంచడానికి కాంగ్రెస్ నాయకులు ఎంత నీచానికైనా ఒడిగడుతూ ఉంటారు. అది ఆ పార్టీ "యువ"నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలో కూడా పుష్కలంగా కనిపిస్తుంది. ఆ క్రమంలోనే నిజమైన స్వాతంత్ర్య సమరయోధులనీ, త్యాగధనులనీ, మహనీయులనీ దారుణంగా కించపరుస్తూ ఉంటారు. శీలహననం చేస్తూ ఉంటారు. ఇప్పుడు కర్ణాటక మంత్రి, కాంగ్రెస్ ప్రముఖుడు దినేశ్ గుండూరావ్ అలాంటి నీచత్వానికే పాల్పడ్డారు. స్వాతంత్ర్య వీరసావర్కర్ మాంసాహారి అంటున్నాడు దినేశ్. వినాయక్ దామోదర్ సావర్కర్ మాంసాహారం తీసుకోవడమే కాకుండా, గోవధను వ్యతిరేకించలేదని కూడా దినేశ్ కనుగొన్నారు. ఇదంతా 'గాంధీ హత్య: నాథూరామ్ గాడ్సే ఎదుగుదల, అతడి దృష్టిలో భారతదేశం' అన్న గ్రంథ ఆవిష్కరణ సభలో దినేశ్ ఇలా ఆపద్ధర్మ చరిత్రకారుని అవతారం ఎత్తారు. గాంధీ జయంతి సందర్భంగా ఆ పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మరునాడే దినేశ్ వ్యాఖ్యల మీద రగడ ఆరంభమైంది. దీనితో బీజేపీ, శివసేనపార్టీలవారు, వీర సావార్కర్ మనుమడు రంజిత్ సావార్కర్ కూడా మండిపడ్డారు. పనిలో పనిగా ముస్లింలీగ్ నాయకుడు, పాకిస్తాన్ సృష్టికర్త మహమ్మదలీ జిన్నాను కూడా వివాదంలోకి లాగా రాయన. జిన్నా పందిమాంసం తిన్నాడన్నది దినేశ్ ఆరోపణ.

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ దేశ భక్తులను కించపరిచి ఓట్లు దండుకునే ప్రయత్నంలో ఉంటుంది. సావార్కర్ హిందుత్వ సిద్ధాంతకర్త కాబట్టి వీలైప్పుడల్లా నిందలు వేస్తూ శీలహననం చేయడానికి చూస్తూనే ఉంటుంది. ఇందుకు పార్టీలో అణాకానీ నాయకులకు అవకాశం ఇస్తూ ఉంటుంది. అటు

# మా జనాభా పెరిగింది.. ఇక బీజేపీకి సెలవే!



బానిసరాజుల పాలన, మొగల్ వంశీకుల పాలన ఇప్పటికీ ఈ దేశంలోని ముస్లింలు తలుచుకుంటూనే ఉన్నారు. అందులోను సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు అయితే వాళ్ల మధ్య యుగాల నాటి ముస్లిం పరిపాలన మళ్లీ వచ్చేసినట్టే మాట్లాడుతూ ఉంటారు. 'ముస్లిం జనాభా పెరుగుతున్నది. మీ (బీజేపీ) పాలన ముగిసిపోబోతున్నది. ముస్లింల సంఖ్య పెరుగుతోంది. మేం అధికారంలోకి వస్తాం. మొగల్స్ ఈ దేశాన్ని 850 ఏళ్లు పాలించారు. కాబట్టి వాళ్లు పాలించలేరు. దేశాన్ని భస్మీపటలం చేస్తున్నవాళ్లు తప్పనిసరిగా గుర్తించవలసిన అంశం ప్రజలు మేల్కొన్నారు.' ఇదీ మాజీ మంత్రి, ప్రస్తుతం సమాజ్‌వాదీ పార్టీ తరపున అమ్రోహి ఎమ్మెల్యేగా ఉన్న మహబూబ్ అలీ అన్న మాటలు. బిజ్నోర్ అనేచోట జరిగిన బహిరంగ సభలో అతడు ఈ మాటలు అన్నాడు. మొన్న జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ప్రజలు గట్టి పాఠం చెప్పారు. 2027లో జరిగే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలోను వాళ్లకి గుణపాఠం తప్పదు అన్నాడాయన. మహబూబ్ అలీ వంద కోట్ల మంది హిందువులను ఇలా బెదిరించినా ఒక్క ఇండీ కూటమి నాయకుడు నోరెత్తడం లేదేమని బీజేపీ నాయకుడు సునీల్ దేవధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎమ్మెల్యే వాగుడుకు తమ సమాధానం ఏమిటో సమాజ్‌వాదీ పార్టీ చెప్పాల్సి ఉందని మరొక బీజేపీ నాయకుడు సుబ్రత్ పాథక్ అన్నారు. అఖిలేశ్ యాదవ్ హిందువులను విడగొట్టే ప్రయత్నంలో హడావిడిగా ఉన్నారా అని పాథక్ ప్రశ్నించారు. అఖిలేశ్ ఆ పనిలోనే ఉంటే ఆ వర్గం (ముస్లింలు) ఆశయం నెరవేరుతుందని ఆయన చెప్పారు. అయితే, దేశం మారిపోయిందని, నరేంద్ర మోదీని హిందువులు ప్రధానిగా ఎంపిక చేసి పంపారన్న వాస్తవం అఖిలేశ్ గమనించాల్సి ఉంటుందని పాథక్ గుర్తు చేశారు. మొదట మహబూబ్ అలీ వంటి మతోన్మాదుల చేత వాగించడం, తరువాత ఆ ప్రకటనలతో తమకు సంబంధం లేదని తప్పించుకోవడం కాంగ్రెస్‌కీ, దాని మిత్రపక్షం సమాజవాదీ పార్టీకి అలవాటే. ★



ఎన్నికలు, వాటి విశ్లేషణలు క్రమం తప్పకుండా అధ్యయనం చేసేవారికి ప్రశాంత కిశోర్ ఎవరో పరిచయం చేయనక్కరలేదు. ఆయన దేశంలోనే ప్రఖ్యాత ఎన్నికల విశ్లేషకుడు. తరువాత ఎన్నికల వ్యూహకర్త అవతారం ఎత్తారు. ఇప్పుడు ఆయనే స్వయంగా ఒక రాజకీయ పార్టీ స్థాపించారు. అదే జన్ సురాజ్ పార్టీ. కానీ ఆయన తనను నాయకునిగా ప్రకటించుకోలేదు.

అక్టోబర్2న పాట్నాలోని పశు వైద్యకళాశాల మైదానంలో పార్టీ ఆవిర్భావ కార్యక్రమం జరిగింది. గాంధీ జయంతికి రాజకీయ పార్టీని ప్రారంభించి, రాష్ట్రంలో ఉన్న మద్య నిషేధాన్ని అధికారంలోకి వచ్చిన గంటలోగా ఎత్తివేస్తామని చెప్పడం భారతదేశ చరిత్రలో అపురూపమే మరి! పార్టీకి కార్యక్రమానికి సంబంధించి ఐదు సూత్రాల ప్రణాళికను ఆయన ప్రకటించారు. నిజానికి ఈ పార్టీ పేరు ప్రకటించడం లాంఛనమే. తన పార్టీ రెండేళ్ల నుంచి క్షేత్రస్థాయిలో పని చేస్తూనే ఉన్నదని ప్రశాంత కిశోర్ చెప్పారు. అయితే ఇటీవలనే కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ఆమోదం లభించింది. వచ్చే నెలలో బిహార్ శాసనసభకు జరిగే నాలుగు ఉప ఎన్నికలలో తమ అభ్యర్థులు ఉంటారని ప్రశాంత్ కిశోర్ వెల్లడించారు. 2025లో జరిగే బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో తమ పార్టీ పూర్తి స్థాయిలో పోటీలో ఉంటుందని చెప్పారు. ఇప్పటికే మీ పార్టీ బీజేపీతో పొత్తులో ఉందంటూ వార్తలు వస్తున్నాయని విలేకరులు అడగగానే ఆయన

## – శాకాహారులు..

హిందూత్వాన్నీ, ఇటు స్వాతంత్ర్య సమరాన్ని జమిలిగా అవమానిస్తూ ఉంటుంది. 'సావార్కర్ చిత్పవన్ బ్రాహ్మణుడే అయినప్పటికీ మాంసాహారిగానే ఉన్నారు. ఆయన గోవధను వ్యతిరేకించలేదు' అని చెప్పారు దినేశ్. ఆ విషయంలో సావార్కర్ చాలా ఆధునికునిగా ఆలోచించాడనీ, కానీ హిందూత్వకు సంబంధించి ఆయన ఉన్మాది అని కూడా దినేశ్ వాక్రుచ్చారు. జిన్నా కూడా కరుడుగట్టిన మతాభిమానే అయినా, సావార్కర్‌కూ, జిన్నాకూ మధ్య చాలా తేడా ఉందని దినేశ్ పరమ సత్యాన్ని జాతి ముందు ఉంచే ప్రయత్నంచేశారు. జిన్నా మద్యపానంతో పాటు, పందిమాంసం కూడా తీసుకున్నాడని దినేశ్ చెప్పారు. కాంగ్రెస్‌లో ప్రతి అంగుష్టమాత్రుడు సావార్కర్ వంటి మేరునగధీరుడిని విమర్శిస్తూ ఉంటాడు. ఆ మహనీయుడి గురించి కాంగ్రెస్ నేతలతో సహ సాధారణ కార్యకర్తల వరకు తెలిసింది ఏమీ



సావార్కర్



జిన్నా

లేదనిపిస్తుంది. భారత స్వతంత్ర సమరంలో పాల్గొన్నందుకు రెండు జీవితకాలాల శిక్ష పడిన ఏకైక యోధుడు సావార్కర్ ఒక్కరేనన్న సంగతి కాంగ్రెస్ కనీసం గుర్తు పెట్టుకోవాలని బీజేపీ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది విమర్శించారు. దేశాన్నీ, ప్రజలనూ విడదీసి పబ్బం గడుపుకోవాలన్నదే కాంగ్రెస్ శాశ్వత వ్యూహమని సావార్కర్ మనుమడు రంజిత్ ఆరోపించడంలో వాస్తవం ఉంది. సావార్కర్ స్వయంగా తాను మాంసాహారం తీసుకున్నానని, తాను నాస్తికుడినని ఎన్నోసార్లు ప్రకటించారని ఆ విషయం తెలియని కాంగ్రెస్ నాయకులు ఏదో కొత్త విషయం జాతి ముందు ఉంచుతున్నట్టు కుప్పిగంతులు వేస్తున్నారని త్రివేది విమర్శించారు. ఆరోజుల్లో ఇంగ్లండ్ వెళ్లిన (బారెట్లా తదితర డిగ్రీల కోసం) మాంసం తినడం అనివార్యంగా ఉండేది. వచ్చిన తరువాత ప్రాయశ్చిత్తం చేసుకునేవారు. టంగుటూరి ప్రకాశం పంతులుగారి జీవిత చరిత్ర చదివితే ఈ విషయం తెలుస్తుంది. అయినా సావార్కర్ మాంసాహారం తిన్నారని చెప్పడం వెనుక మర్మం ఏమిటి? అది నీచపు ఆహారపు అలవాటు అనా? అదే అయితే కాంగ్రెస్ నాయకురాలు, ఇటలీ వనిత అటు ఇటలీలోను, ఇటు భారత్‌లోను ఏం భోంచేస్తారో కూడా చెబితే బాగుంటుంది. లేదంటే మాంసాహారం నీచమన్నదే దినేశ్ ఉద్దేశమని అనుకోవాల్సి వస్తుంది. దినేశ్ ప్రేరణతో ఎవరైనా భారత స్వాతంత్ర్య పోరాటంలో శాకాహారులు–మాంసాహారులు అన్న అంశం మీద లోతైన పరిశోధన మొదలు పెడితే అవసరం వచ్చినప్పుడు ఉపయోగపడుతుంది. ★

# ప్రాచీన భాష హోదా జాబితాలో ఇంకో ఐదు

అస్సామీస్, బెంగాలీ, మరాఠీ, పాళీ, ప్రాకృత భాషలకు ప్రాచీన హోదా కల్పించడానికి సెప్టెంబర్ 3న జరిగిన కేంద్ర మంత్రిమండలి సమావేశంలో ఆమోదం లభించింది. సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షత వహించారు. తమిళ భాషకు ప్రాచీన హోదా కల్పించినప్పుడు, అక్టోబర్ 12, 2004లో ఇలాంటి సంప్రదాయాన్ని ప్రవేశపెట్టారు. తమిళం ప్రాచీన భాష హోదా తెచ్చుకున్న తరువాత సంస్కృతం, తెలుగు, కన్నడ, మలయాళ, ఒరియా భాషలకు కూడా ఆ హోదా కల్పించారు. సంపద్వంతమైన భారతీయ సంస్కృతి నాగరికతల పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, అలాగే ప్రాంతీయ భాషల వైభవానికీ, ప్రచారానికీ కూడా తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని ఎక్స్ వేదికగా దేశ ప్రజలకు తెలియచేశారు. కొత్తగా ఐదు భాషలకు ఆ హోదా కల్పిస్తూ కేంద్ర మంత్రిమండలి నిర్ణయం తీసుకోవడం



ఆనందాయకమని కూడా ఆయన వ్యాఖ్యానించారు. ఇలా అందమైన భాషలకు ప్రాచీన హోదా లభించడం అంటే మన భాషా వైవిధ్యం ఎంతటిదో తెలుస్తుందని ఆయన అన్నారు. పాళీ, ప్రాకృత భాషలు భారతీయ సంస్కృతికీ, నాగరికతలకు కేంద్ర బిందువుల వంటివని మోదీ అన్నారు. ఇవి ఆధ్యాత్మికతకు, తత్త్వశాస్త్రాలకు, మర్యాదకు పెట్టింది పేరని కూడా ఆయన అన్నారు. వీటిని గౌరవించుకోవడం అంటే, ఈ రెండు భాషలు భారతీయ ధర్మం, నాగరికత, చరిత్రలపై అవి వేసిన చెరగని ముద్రను గౌరవించు కోవడమేనని మోదీ అన్నారు. కొత్తగా మరొక ఐదు భాషలకు ప్రాచీన హోదా ప్రకటించడం పట్ల మమతా బెనర్జీ, ఏకనాథ్ షిండే, దేవేంద్ర ఫడ్నవీస్, హిమంత బిశ్వశర్మ, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సహా పలువురు రాజకీయ రంగ ప్రముఖులు కూడా సంతోషం వ్యక్తం చేశారు. ★

# ఎన్నికల వ్యూహకర్త రాజకీయ పార్టీ

ప్రతిపక్షాన్ని తీవ్ర స్థాయిలో విమర్శించారు. జన్‌సురాజ్ పార్టీలో ఆర్ఎస్ఎస్, మైనారిటీలు కూడా భాగస్వాములేనని జవాబిచ్చారు. బిహార్ విద్యావ్యవస్థను సమూలంగా క్షాళన చేయవలసి ఉంటుందని, ప్రపంచంలోనే అత్యంత పటిష్టమైన విద్యావ్యవస్థగా తీర్చిదిద్దడానికి రూ 5. లక్షల కోట్లు అవసరమవుతాయని ఆయన అన్నారు. విద్య, ఉద్యోగ కల్పన తమ పార్టీ ప్రధాన అజెండాగా ఉంటుందని చెప్పారు. తమను అధికారంలోకి తెచ్చిన గంటలోనే రాష్ట్రంలో మద్యం మీద ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తామని ఆయన చెప్పారు. మద్యం ద్వారా ప్రభుత్వానికి రూ. 20,000 కోట్లు ఆదాయం వస్తుందని, అది విద్యకు కేటాయిస్తామని చెప్పారాయన. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలన్న శుష్క నినాదాలు అవసరం లేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న బ్యాంకులు ఇతర రాష్ట్రాలలో పెట్టుబడులు పెడుతున్నాయని, ఆ కారణంగానే ఇక్కడి వారు వేరే రాష్ట్రాలలో పనులు చేసుకుని బతుకుతున్నారని కూడా ఆరోపించారాయన. జన్‌సురాజ్ పార్టీ అధ్యక్షునిగా వివిధ వర్గాలకు చెందిన వ్యక్తులు సంవత్సరానికి ఒకరి వంతున పని చేస్తారు. ఆ క్రమంలోనే తొలిసారి మనోజ్ భారతి అనే దళితున్ని అధ్యక్షునిగా ప్రకటించారు. ఖరగ్‌పూర్ ఐఐటీలో చదివిన భారతి విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి. ఇండోనేషియా, ఉక్రెయిన్, బేలారస్ వంటి దేశాల భారత దౌత్య కార్యాలయాలలో పనిచేశారు. ఆయన దళితుడు కాబట్టి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షునిగా ఎన్నుకోలేదనీ, ఆయన ప్రతిభతోనే ఆ పదవికి వచ్చారని ప్రశాంత్ కిశోర్ వివరించారు. ★

"అత్యుత్తరస్యాం దిశ హిమాలయో నామ నగాధిరాజః"
"ఉత్తరం యత్ సముద్రశ్య... హిమాద్రిశ్చైవ దక్షిణం
వర్షం తత్ భారతం... నామ – భారతీయత్ర సంతతః"
"నమస్తే సదావత్సలే మాతృభూమే
త్వయా హిందు భూమే సుఖంవ్ వర్ధితోహమ్"
"పరమ్ వైభవన్ నేతు మేతత్ స్వరాష్ట్రమ్"

# భారతీయ జ
# మానవాళికి

వేలాది సంవత్సరాలుగా రుషులు, మునులు, ఆధ్యాత్మికవేత్తలు, మేధావులతో పాటు పండిత పామర జనం కూడా కీర్తించిన పుణ్యభూమి ఇది. అయితే 12 వందల సంవత్సరాల విదేశీ ఆక్రమణల కారణంగా ఈ జాతి తన అస్థిత్వాన్ని, ఆత్మను విస్మరించి నిర్జీవమైనదిగా మనుగడ కొనసాగించింది. లక్షలాది మంది దేశభక్తుల త్యాగాల ఫలితంగా 77 సంవత్సరాల క్రితం మనకు స్వాతంత్ర్యం లభించింది. ఇప్పుడిప్పుడే స్వదేశీ, స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నాం. అసలు, సిసలైన భారతీయ సంస్కృతిని గుర్తించి మన దేశాన్ని తిరిగి విశ్వగురువుగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నాం.

ఇటువంటి తరుణంలో మర్యాదా పురుషోత్తముడు శ్రీరాముడు జన్మించిన 'అయోధ్య, సాకేతపురి'లో సెప్టెంబర్ 27 నుంచి 29వ తేదీవరకు మూడురోజులు జరిగిన విశేష జాతీయ సదస్సు విలక్షణమైన 'భారతీయ జ్ఞానపరంపర'ను మనకు గుర్తుచేసింది.

భారతీయ ఇతిహాస్ అనుసంధాన పరిషత్– ఐసిహెచ్ఆర్, న్యూఢిల్లీ అఖిల భారతీయ ఇతిహాస్ సంకలన యోజన సంయుక్త ఆధ్వర్యంలో అయోధ్య పట్టణంలో ఈ సదస్సు జరిగింది. దేశం నలుమూలల నుంచి వచ్చిన ఇతిహాస సంకల యోజన ప్రాంత స్థాయి కార్యకర్తలు, ఆయా రంగాలలో నిపుణులైన ఆచార్యులు, జ్యేష్ఠ చరిత్రకారులు, పరిశోధకులు ఈ సదస్సులో పాల్గొన్నారు. వేలాది సంవత్సరాలుగా మానవాళికి మార్గదర్శనం చేస్తున్న 'భారతీయ జ్ఞాన పరంపర'ను గుర్తు చేసారు. పవిత్రమైన అయోధ్య పట్టణంలో విలక్షణమైన సదస్సు జరిగిందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

సెప్టెంబర్ 27న జరిగిన ప్రారంభ సమావేశంలో ఐసీహెచ్ఆర్ సభ్యుడు ప్రొఫెసర్ ఆనంద్‌సింగ్ సదస్సు లక్ష్యాన్ని వివరిస్తూ భారతీయ సంస్కృతి, చరిత్ర అజరామరమైనదని, మన దేశంలో ఎన్ని విదేశీ దాడులు జరిగినా మన సంస్కృతి విచ్ఛిన్నం కాలేదని పేర్కొన్నారు. సంపూర్ణ మానవ జీవన వికాసం, సర్వప్రాణి సంరక్షణ లక్ష్యంగా భారతీయ సంస్కృతి కొనసాగిందని అన్నారు. 'హిందూ రాష్ట్రీయతా', 'హిందుత్వ', 'హిందూ' ఈ పదాలు అన్ని భారతీయ సంస్కృతి అస్తిత్వాన్ని తెలియజేస్తున్నాయని అన్నారు. వేదాలలో 'రాష్ట్రీయ' అంటే ఏమిటో నిర్వచనం ఉందని స్పష్టం చేశారు.

**జ్ఞానంతోనే ఆనందం**

అఖిల భారత ఇతిహాస సంకలన యోజన సంఘటనా కార్యదర్శి డాక్టర్ బాలముకుంద్ పాండే కీలకోపన్యాసం చేస్తూ సుఖం ఉన్నచోటే దుఃఖం కూడా ఉంటుందని వాటికి అతీతంగా 'సత్' 'చిత్' 'ఆనందం' కోసం మానవుడు ప్రయత్నించాలని సూచించారు. సత్యమైన చరిత్ర ఆధారంగా పాఠ్యాంశాల బోధన జరగాలని, ధర్మం సమాజాన్ని రక్షిస్తుందని అన్నారు. 1835 సంవత్సరంలో వచ్చిన మెకాలే విద్యావిధానం మన సంస్కృతిని, జాతీయ ఆత్మను విధ్వంసం చేసి సమాజాన్ని ఆంగ్ల మానసపుత్రులుగా మార్చడానికి ప్రయత్నించిందని అన్నారు. 'సురాజ్', 'స్వరాజ్', 'స్వతంత్రతా' దిశగా మన దేశం అడుగులు వేస్తోందని, చరిత్రకారులు మూలాలను శోధించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని పిలుపునిచ్చారు.

**విశ్వగురువు భారత్**

ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తరప్రదేశ్ మాజీ ఉపముఖ్యమంత్రి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ దినేష్‌శర్మ మాట్లాడుతూ భారత్‌ను విశ్వగురువుగా తీర్చిదిద్దడానికి చరిత్రకారులు కృషి చేయాలని సూచించారు. భారతీయ దృష్టి కోణంతో చరిత్రను పునఃలిఖించి బోధించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.

విశిష్ట అతిథిగా హాజరైన అయోధ్యలోని హనుమత్ నివాస్ మహంత్ మిథిలేష్ నందిని శరణ్ మాట్లాడుతు, ప్రపంచంలోని మొదటి గ్రంథం వాల్మీకి రామాయణంలో మానవ జీవన వికాసానికి అవసరమైన లక్షణాలను ప్రస్తావించారని గుర్తు చేశారు.

అయోధ్య పట్టణ మేయర్ గిరిష్ త్రిపాఠి, ఐసీహెచ్ఆర్ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఆనంద్ జమ్‌ఖేడ్‌కార్, అయోధ్యలోని అవధ్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ప్రతిభా గోయల్, సారిత్ మహా విద్యాలయ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు దీప్‌చందర్ వర్మ తదితరులు ప్రసంగించారు.



# ...జ్ఞానసంపద ఆదర్శం




సెప్టెంబర్ 28వ తేదీన రెండోరోజు సదస్సులో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ సహ సర్‌కార్యవాహ డాక్టర్ కృష్ణగోపాల్ మార్గదర్శనం చేశారు. మన దేశం అత్యంత ప్రాచీనమైనదని, వేల సంవత్సరాల చరిత్రలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నామని తెలిపారు. "ఇస్లాం, క్రైస్తవం ప్రపంచంలోని అనేక దేశాలపై దాడులు చేసి ఆయా సంస్కృతులను నాశనం చేశాయి. అయితే సంఘర్షణ సమయంలో కూడా భారతీయ సంస్కృతి జీవించి ఉండటం గొప్ప విజయం. ఇస్లాం స్వభావం అందరినీ తమ మతంలోకి తేవాలన్న ప్రయత్నం. ఆంగ్లేయులు, ఫ్రెంచ్, పోర్చుగీసువారు మన దేశాన్ని ఆక్రమించుకున్నారు. వేలాదిమందిని మతం మార్చారు. ఫలితంగా మనం మూల స్వభావాన్ని కోల్పోయాం. స్వాతంత్ర్యం లభించి 77 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ వాస్తవమైన చరిత్రను తెలుసుకోలేక పోతున్నాం. ఆరువేల సంవత్సరాలకు పూర్వం సృష్టే లేదని క్రైస్తవులు వాదిస్తారు. మనది 'మహాకాల' దృష్టి. మనం వేల సంవత్సరాల గురించి ఆలోచిస్తాం. 432 కోట్ల ప్రాచీన చరిత్రమనది. విదేశీ చారిత్రక దృష్టి మన చట్రంలో ఇమడదు. ఐదువేల సంవత్సరాలకు పూర్వమే వ్యాకరణం ఉంది.

అందరి సంక్షేమం కాంక్షించే సమయం మనది. మానవీయ జీవన వికాసం ఒకే జ్ఞానం – ఒకే సంస్కృతి, వైవిధ్యంలో ఏకాత్మత, పరస్పర ప్రేమ, ఆత్మీయభావం వలన సంస్కృతి లక్షణాలు, వేదకాలం నుంచి స్వాతంత్ర్యం వచ్చినంతవరకు మనది ఒకే సంస్కృతి. ఈ సంస్కృతి పరిరక్షణ జరగాలి. చరిత్రకారులు సమాజానికి సంబంధించిన అన్ని రంగాల గురించి అధ్యయనం చేసి వాస్తవాలను, సత్యాన్ని వెలుగులోకి తేవాలి" అని డాక్టర్ కృష్ణగోపాల్ ఉద్బోధించారు.

మూడు రోజులపాటు ఎనిమిది సాంకేతిక సదస్సులలో ఆయా అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. వేదాలు, ఉపనిషత్తులు, మహాకావ్యాలు, ఆయుర్వేదం, యోగ, జ్ఞానం, ధాతు విజ్ఞానం, గణితం, ఖగోళశాస్త్రం, నీటిపారుదల వ్యవస్థ, భారతీయ కళలు, సంగీతం, నాట్యశాస్త్రం, వాస్తు, రామాయణం, మహాభారతం, భారతీయ ధర్మం, దర్శనం, ప్రకృతి, బ్రహ్మాండం, భారతీయ విద్యా ప్రణాళిక, పాలనా వ్యవస్థ, ప్రజాస్వామ్య ప్రక్రియ తదితర అంశాలపై చరిత్రకారులు పత్రాలు సమర్పించారు. 200 మంది ప్రతినిధులు పాల్గొన్న ఈ సదస్సుప్రాంగణం మర్యాదా పురుషోత్తముడు శ్రీరామచంద్రుని గుణగానంతో ప్రతిధ్వనించింది.

**అద్భుతమైన అనుభూతి**

ప్రయాగరాజ్‌లోని త్రివేణీ సంగమంలో గంగామాత దర్శనం, అనంతరం అయోధ్యలోని అద్భుత ఆలయ ప్రాంగణంలో బాలరాముని సందర్శనం, సరయూ నది హారతి, తిరుగు ప్రయాణంలో కాశీ విశ్వేశ్వరుని దర్శనం, గంగామాత హారతి.. భారతీయ జ్ఞాన పరంపరకు ప్రేరణనిచ్చే పవిత్ర పుణ్యక్షేత్రాల సందర్శనతో అద్భుత అనుభూతిని పొందగలిగాం. అయోధ్య ఉద్యమంతో సంబంధం కల్గిన పత్రికా రచయితగా స్ఫూర్తిని, ప్రేరణను పొందటం ఎంతో తృప్తిని మిగిలించింది.



**ప్రారంభోత్సవంలో ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఇతిహాస సంకలన యోజన సంఘటనా కార్యదర్శి డా. బాలముకుందపాండే, ఉత్తరప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి డా. దినేశ్‌శర్మ, మహంత్ మిథిలేశ్ మహరాజ్ (అయోధ్య). రెండవరోజు సదస్సులో మార్గదర్శనం చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ సహ సర్‌కార్యవాహ డా. కృష్ణగోపాల్**



**వేదుల నరసింహం**
**సీనియర్ జర్నలిస్ట్**
**(అయోధ్య నుంచి)**

# కథ

“బ్రేకింగ్ న్యూస్. కశ్మీరులో ఆర్మీ వాహనంపై ఉగ్రవాదుల దాడి. నలుగురు ఆర్మీ జవాన్లు, ఇద్దరు ఆర్మీ ఆఫీసర్ల మృతి. మరణించిన ఆఫీసర్లలో హైదరాబాద్‌కు చెందిన తెలుగు వ్యక్తి ఉన్నాడని సమాచారం లభించింది. ఇద్దరు ఉగ్రవాదులు ఎదురు కాల్పుల్లో మరణించగా ఒక ఉగ్రవాది తప్పించుకున్నట్లు వార్త. సైనిక బృందాలు అతని కోసం కశ్మీర్‌లోని దాడి జరిగిన ప్రాంతంలో అన్ని ప్రదేశాలను గాలిస్తున్నారు. శ్రీనగర్‌లో, మరి కొన్ని ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు”.... తెలుగు టీవీ చానెల్‌ను మార్చి, తను పని చేసే ఇంగ్లీష్ చానెల్ ను క్లిక్ చేసింది యామిని. అక్కడ కూడా ఉగ్రవాద దాడి గురించే చూపిస్తున్నారు.

సెల్ ఫోన్ మోగితే తీసి చూసిన యామినికి బాస్ పేరు కనబడింది. “యస్ సర్ ! చెప్పండి”... అంది.


“నీ కశ్మీర్ ప్రయాణానికి ఫ్లయిట్ టికెట్స్ బుక్ చేస్తారు. సెక్యూరిటీ వల్ల కొన్ని పనులు వెంటనే జరగవు. అవకాశాన్ని కల్పించుకుని, టెర్రరిస్ట్ దాడి జరిగిన ప్రాంతాన్ని, చుట్టు పక్కల ప్రదేశాలను లైవ్‌లో చూపించండి. వీలైతే ఆర్మీ ఆఫీసర్ విజయ కుమార్ వాళ్ల అమ్మగారిని ఇంటర్వ్యూ చేసి, ఇంటెలిజెన్స్ వైఫల్యం, ప్రభుత్వ నిర్లక్ష్యం గురించి ఆవిడతో మాట్లాడండి. మన అజెండా గురించి మీకు బాగా తెలుసు. నేను చెప్పక్కర్లేదు. విజయ కుమార్ తల్లి బాధలో ఎమోషనల్‌గా ఉంటారు కాబట్టి ఆలోచించకుండా మాట్లాడటం సహజం. రెచ్చగొడితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడతారు. ఆవిడ కశ్మీర్‌కు రావొచ్చు. రాకపోతే, కశ్మీర్‌లో మీ పని ముగిశాక హైదరాబాద్ లో ఇంటర్వ్యూ చేయండి. వాళ్లు తెలుగు వాళ్లు కాబట్టి మీకు అడ్వాంటేజ్ అవుతుంది. మనకు ఇదొక గోల్డెన్ ఛాన్స్. ప్రెస్ కోసం లోకల్‌గా ఉండే కారును, డ్రైవర్‌ను మీకు ఏర్పాటు చేస్తున్నాను”...

“థాంక్యూ సర్! థాంక్యూ సో మచ్!”... ఉత్సాహంగా అంది యామిని. “ఓకే! సీ యూ ఇన్ లైవ్ టెలీ కేస్ట్”.... బాస్ కాల్ కట్ అయ్యాక యామిని సూట్ కేస్ సర్దుకోసాగింది. బాస్ మాటలు గుర్తొచ్చి నవ్వుకుంది. ఆత్మవిశ్వాసం ఇంకా పెరిగినట్లు అనిపించింది. తన ఇంగ్లీష్ భాష, ఉచ్చారణ, జర్నలిజం చదువు, జాతీయ ఇంగ్లీష్ ఛానల్‌లో యాంకర్‌గా, న్యూస్ ప్రెజెంటర్‌గా ఎదిగేందుకు బాగా దోహదం చేశాయి. ఏ ముఖ్యమైన ఈవెంట్, సంఘటన జరిగినా తనే కవర్ చేయాలి. డబ్బు ముందు సిద్ధాంతాలు పనికి రావు. రాజకీయ నాయకులతో పరిచయాలు, దేశంలో గుర్తింపు, బోలెడంత డబ్బు ....ఇంకేం కావాలి. మర్నాడు కశ్మీర్



# అగ్నిపథం

హైమాభార్గవ్



కు బయల్దేరింది యామిని.

* * *

అభ్యంతరాలు ఎదురైనా, ప్రెస్ కవరేజ్ కాబట్టి, టెర్రరిస్ట్ దాడి జరిగిన ప్రాంతాన్ని, చుట్టు పక్కల ప్రదేశాలను చూపుతూ, ఇంటెలిజెన్స్ శాఖను విమర్శిస్తూ, ప్రభుత్వ వైఫల్యాన్ని తన దైన శైలిలో ఖండిస్తూ షూటింగ్ ముగించింది యామిని. తనను హోటల్ లో దింపిన డ్రైవర్ కి డబ్బిచ్చి, మర్నాడు ఏ సమయానికి రావాలో చెప్పింది.

* * *

"గుడ్మార్నింగ్ యామినీ! బ్రేక్ ఫాస్ట్ అయ్యాక ఇద్దరం విజయ కుమార్ ఇంటికి వెళ్దా... అతని తమ్ముడు ఇక్కడే ఆర్మీలో ఆఫీసర్గా ఉన్నారు.వాళ్ల అమ్మ గారు రెండు నెలల నుండి ఇక్కడే ఉన్నారట. కొన్ని ఫార్మాలిటీస్ అయ్యాక ఈ రోజు సాయంత్రం వాళ్లు హైదరాబాద్ వెళ్తారు" అన్నాడు యామిని సహోద్యోగి రిత్విక్ బెనర్జీ. అతని ఫోన్ రాగానే గబగబ తయారైంది యామిని.

సెక్యూరిటీ చెక్ అయ్యాక యామిని, రిత్విక్, వీడియోగ్రాఫర్... విజయ కుమార్ ఇంట్లోకి వెళ్లారు. అతని తమ్ముడు అర్జున్ అంగీకారం తీసుకుని విజయ కుమార్ ఇంటిని, ఆతని ఫోటోలను, భార్యాబిడ్డల ఫోటోలను వీడియో తీస్తూ లైవ్ ప్రసారం చేశారు.

యామిని విజయ కుమార్ తల్లి పద్మావతి పక్కన కూర్చుని ఓదార్పుగా మాట్లాడింది. ''నో ఇంటర్వ్యూ''... కఠినంగా అన్నాడు అర్జున్. "ఫర్వాలేదు మాట్లాడనీ".. అంది పద్మావతి.

"టెర్రరిస్ట్ దాడిలో మీ అబ్బాయి చనిపోయాడు. మీరెలా ఫీల్ అవుతున్నారు?" అంది యామిని.

''ఇదేం ప్రశ్న? ఎలా ఉంటుందో మీకు తెలియదా? వాళ్ల దాడిలాగే ఉంది మీ టీవీ వాళ్లు"... గంభీరంగా అంది పద్మావతి.

"సారీ అండీ! దేశం కోసం త్యాగం చేసే ఆర్మీకే రక్షణ లేదు. ఈ ఇంటెలి జెన్స్ వైఫల్యం, ప్రభుత్వ వైఫల్యాన్ని చూస్తుంటే మీకు బాధగా లేదా?"

"ముందు మీ మాటలు వెనక్కి తీసుకోండి. పగలు, రాత్రి అనే భేదం లేకుండా ఇంటెలిజెన్స్ వాళ్లు పని చేయబట్టి, దేశపు సరిహద్దులను, దేశాన్ని మన సైన్యం కాపాడబట్టే ప్రజలందరూ ప్రశాంతంగా నిద్ర పోతున్నారు. ఇది ప్రభుత్వ వైఫల్యం కాదు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించిన వారిది తప్పు"... గంభీర స్వరంతో అంది పద్మావతి.

"అమాయకులైన ప్రజలను తీవ్రవాదులుగా ముద్ర వేస్తున్నారు" అంది యామిని.

"అమాయకులా? అలాంటి వారిని ఎవరూ ఏమీ చెయ్యరు. ప్రాణాలు తీసే వాళ్ళు అమాయకులు కారు.అలా భ్రమిస్తే అది అజ్ఞానమే".

"సైనికుల మీద ఉగ్రవాద దాడి గురించి మీ స్పందన చెప్పాలని నా అభ్యర్ధన. ఈ సమయంలో అడగడం భావ్యం కాకపోయినా ఈ సమయాన దేశం మీ వంటి తల్లుల వైపు బాధగా చూస్తోంది. మీ సమాధానం వారికి ఓదార్పు నిస్తుంది"... అంది యామిని.

"ఒక సైనికుడి తల్లిగా నేను నిగ్రహంతో ఉండక తప్పదు. ఉగ్రవాద దాడిని అందరం ఖండించాలి. నా కొడుకుతో బాటు మరి కొందరి బిడ్డలు మరణించడం బాధాకరం. నా కొడుకు వీర మరణం పొందాడు. దేశసేవలో మరణించడం దేశానికే గర్వ కారణం''.. కన్నీటిని తుడుచుకుంటూ అంది పద్మావతి.

"మీ కుటుంబం గురించి చెప్పండి"... టాపిక్ మారుస్తూ అంది యామిని.

"మా మామగారు స్వాతంత్ర్య సమరయోధులు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు లాహోర్ జైలులో ఉన్నారు. దేశ విభజన జరిగిన సమయంలో జరిగిన సంఘటనలను స్వయంగా చూశారు. వాటి గురించి మాకు చెప్పేవారు. తన బిడ్డలకు దేశభక్తిని నూరిపోశారు. మావారు సైన్యంలో చేరితే చాలా సంతోషించారట. మా మావయ్య గారు ఐదేళ్ల క్రితం మరణించారు. మా వారు ఈ మధ్యనే పోయారు. బాగా చదువుకున్న మా పిల్లలు సైన్యంలో చేరాలని అనుకున్నారు. విజయ్ భార్య, నా కోడలు కూడా సైన్యంలో చేరింది"... కన్నీటిని నిగ్రహించుకుంటూ అంది పద్మావతి.

ఆవేశంతో మాట్లాడి, ప్రభుత్వాన్ని విమర్శించే టప్పుడు పద్మావతి ఆవేదనను బాగా హైలైట్ చేసి, ప్రభుత్వ విధానాన్ని తెలివిగా విమర్శించాలనుకున్న యామినికి నిరాశ కలిగింది. పద్మావతితో ఇంటర్వ్యూను ముగించాలని నిశ్చయించుకుంది.

"ఒక సైనికుడి కన్నతల్లిగా మీరు సమాజానికి ఇచ్చే సందేశం ఏమిటి?" అంది.

“మన దేశంలో ప్రజలు ఎప్పుడూ సైనికులను ఆదరిస్తూ ఉంటారు. అందుకు వారికి నా కృతజ్ఞతలు. సమాజానికి నాలాంటి వాళ్లు సందేశం ఇస్తే వినిపించుకునే వారు ఉన్నారా? అనేది అనుమానమే. స్వాతంత్ర్యం రాక ముందు ప్రజలలో ఉన్న దేశభక్తి ఇప్పటి సమాజంలో లేదు. భారత్, పాకిస్థాన్ క్రికెట్ మేచ్ జరిగేటప్పుడు ఉండే దేశభక్తి మిగతా సమయంలో ఎందుకు ఉండదు? అందరూ తమను తాము వేసుకోవలసిన ప్రశ్న అది. దేశభక్తి కేవలం భారతీయ సైన్యానికి సంబంధించినది కాదు. దేశంలోని ప్రతి ఒక్కరికీ సంబంధించిన విషయం అది.

“ప్రజలే సమాజాన్ని సంస్కరించి, కాపాడాలి. ఇంకా నీతివంతంగా, బాధ్యతా యుతంగా ఉంటే దేశం ఇంకా అభివృద్ధి చెందుతుంది కదా! దేశం గురించి ఆలోచించే వారి సంఖ్య తక్కువగా ఉంటే సమాజం, దేశం ఎలా ఉంటాయనేది ఎవరికైనా అర్థం అవుతుంది. ఎవరి బాధ్యతను, ఎవరి పనిని వారు సక్రమంగా చేస్తే సమస్య ఏముంటుంది? రక్తాన్ని గడ్డ కట్టించే చలిలో సైతం సైనికులు రాత్రి, పగలు తమ కర్తవ్యాన్ని మర్చిపోకుండా ఉండబట్టి మనందరం ధైర్యంగా నిద్రపోతాము.



“అయితే ప్రజలు ఏం చేయాలంటారు? వాళ్ల చేతిలో ఏముంది? వాళ్లే కష్టాలు పడుతున్నారు కదా…” అంది యామిని.

“ప్రజలే సమాజాన్ని సంస్కరించి, కాపాడాలి. ఇంకా నీతిమంతంగా, బాధ్యతా యుతంగా ఉంటే దేశం ఇంకా అభివృద్ధి చెందుతుంది కదా! దేశం గురించి ఆలోచించే వారి సంఖ్య తక్కువగా ఉంటే సమాజం, దేశం ఎలా ఉంటాయనేది ఎవరికైనా అర్థం అవుతుంది. ఎవరి బాధ్యతను, ఎవరి పనిని వారు సక్రమంగా చేస్తే సమస్య ఏముంటుంది?

రక్తాన్ని గడ్డ కట్టించే చలిలో సైతం సైనికులు రాత్రి, పగలు తమ కర్తవ్యాన్ని మర్చిపోకుండా ఉండబట్టి మనందరం ధైర్యంగా నిద్ర పోతాము. దేశ రక్షణలో సైనికులు తమ ప్రాణాలను లెక్క చేయరు. అలాంటి త్యాగాలు మనం చేయక పోయినా ఫర్వాలేదు. ఆఫీసుల్లో, తాము పని చేసే చోట నిజాయతీగా, కాస్త బాధ్యతతో పని చేస్తే చాలు కదా!

మా మామగారి వంటి దేశభక్తుల త్యాగంతో స్వాతంత్ర్యం వచ్చింది. దాన్ని నిలబెట్టుకుని, దేశాన్ని కాపాడాలనుకునే స్పృహ ప్రజల్లో ఉండాలి. అదుంటే చాలు. సైన్యం మాట్లాడకుండా తన కర్తవ్యాన్ని మౌనంగా చేస్తుంది. అందరూ మాటల్లో కాకుండా చేతల్లో ఆదర్శాన్ని చూపించాలి. సంస్కృతిని, సమాజాన్ని కాపాడ వలసింది ప్రజలే”…. అంది పద్మావతి.

“మీరు ఉద్యోగం చేస్తున్నారా?” ఆసక్తిగా అడిగింది యామిని.

“ఒకప్పుడు నేను జర్నలిస్ట్‌ను. మంచి పత్రికలకు వ్యాసాలు రాసేదాన్ని. ఎన్నో ఆర్టికల్స్ రాశాను. యాజమాన్యం మారాక, సిద్ధాంతాలు మారాక రాయడం మానేశాను”…. అంది పద్మావతి.

ఇంకా ఏదో అడగబోతున్న యామినితో “నేను చెప్పవలసింది చెప్పాను. సెలవు”….అంటూ చేతులు జోడించిన పద్మావతికి “థాంక్స్” చెప్పి, తను ఊహించినట్లు జరగలేదని మనసులో తిట్టుకుంటూ, ఆ ఇంటి నుండి బైట పడింది యామిని. రిత్విక్ బెనర్జీ, వీడియో గ్రాఫర్ ఆమెను అనుసరించారు.

విజయకుమార్ ఇంటి నుండి బైటికి రాగానే, యామినికి, ఆ ప్రాంతమంతా సెక్యూరిటీ వాళ్లు, మిలిటరీ వాళ్లు గుంపులుగా కనబడ్డారు. విజయ కుమార్ ఇంటికి అతని మృతదేహం రాలేదు కదా! ఎందుకు ఇంత సెక్యూరిటీ ఉంది? ….ఆశ్చర్యపోతూ, తన కార్ డ్రైవర్‌కు ఫోన్ చేసింది యామిని. రింగవుతున్నా డ్రైవర్ ఫోనెత్తడం లేదు. చిరాగ్గా కారు వైపు నడిచింది యామిని. ఆమెను అర్జున్ ఆపేశాడు.

“ఎందుకు నన్నాపుతున్నారు? మా డ్రైవర్ ఫోనెత్తడం లేదు. అందుకే కారు దగ్గరకు వెళ్తున్నాను.”…విసుగ్గా అంది.

“అలా చూడండి”…అన్నాడు అర్జున్.

తమ డ్రైవర్‌ను పెడ రెక్కలు విరిచి పట్టుకుని, అతని ముఖం కనబడకుండా చేసి, తీసుకెళ్తున్న సెక్యూరిటీ వాళ్లను చూసి అవాక్కయ్యింది యామిని.

“మా డ్రైవర్‌ను ఎందుకు అరెస్ట్ చేశారు? దిస్ ఈజ్ టూ మచ్ ”… అంది కోపంగా.


“అతను మీకు డ్రైవర్ గా అలాట్ అయిన వ్యక్తి కాదు. అతని తమ్ముడు. టెర్రరిస్ట్. దుబాయ్‌లో ఉద్యోగం దొరికిందని అందరినీనమ్మించాడు. డ్రైవింగ్ లైసెన్స్ ఉండటంతో ఎవరికీ అనుమానం కలగ లేదు. ఇంటెలిజెన్స్ సమాచారం వచ్చాక,అతనికి అనుమానం కలగకుండా ఇప్పటి వరకు ఎదురు చూసి, తప్పించు కోకుండా జాగ్రత్త పడి, అరెస్ట్ చేశారు. ఇన్వెస్టిగేటింగ్ జర్నలిస్టులు కనిపెట్ట లేరు. ఇంటెలిజెన్స్ వాళ్లు కనిపెట్టారు”…వ్యంగ్యంగా అన్నాడు అర్జున్.

అతని మాటలకు అవాక్కయిన యామినికి భయంతో ఒళ్లు జలదరించింది.

తన పక్కనే టైమ్ బాంబును పెట్టుకుని తిరిగిందా? ఒకవేళ ఇంటెలిజెన్స్ వాళ్లకు తన గురించి తెలిసిందనే అనుమానం వచ్చి ఉంటే ఆ డ్రైవర్ ఏం చేసేవాడు? కారు సహా తనను తాను పేల్చుకునే వాడా? లేక తనను కిడ్నాప్ చేసి, ప్రభుత్వంతో బేరం పెట్టేవాడా?

ఉద్వేగంతో, భయంతో వణికి పోయిన యామినికి స్పృహ తప్పింది. అంబులెన్స్‌లో ఆమెతో పాటు ఆమె సహోద్యోగి రిత్విక్ బెనర్జీ.

అగ్నిపథంలో నడిచే సైనికులు యథాప్రకారం తమ విధులకు హాజరు కాసాగారు. ★



తొమ్మిదవ ఐసీసీ మహిళా టీ-20 ప్రపంచకప్‌కు దుబాయ్ వేదికగా తెరలేచింది. హర్మన్ ప్రీత్ కౌర్ నాయకత్వంలోని భారతజట్టు తొలి టైటిల్ కోసం ఉరకలేస్తోంది. ప్రపంచకప్ ట్రోఫీ సాధించడం ద్వారా ఇప్పటికే విశ్వవిజేతగా నిలిచిన భారత పురుషుల జట్టు సరసన నిలవాలన్న పట్టుదలతో ఉంది.



# భారత మహిళలకు ప్రపంచ కప్ చిక్కేనా?

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా ప్రారంభమైన 2024 ప్రపంచ కప్ టోర్నీలో ప్రపంచ మహిళా క్రికెట్‌లోని మొదటి పది అగ్రశ్రేణి జట్లు టైటిల్ పోరులో తమ అదృష్టం పరీక్షించుకొంటు న్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా పురుషులతో సమానంగా మహిళా విజేత జట్లకు ప్రైజ్ మనీ ఇవ్వాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి నిర్ణయిం చింది. గతంలో కంటే ప్రస్తుత విజేతలకు 225 శాతం అదనంగా నగదు బహుమతి ఇవ్వనుంది. విశ్వవిజేత జట్టుకు 20 లక్షల 34వేల డాలర్లు, రన్నరప్ జట్టుకు 8 లక్షల డాలర్ల ప్రైజ్ మనీ అందచేస్తారు. ప్రమాణాలలో పురుషులజట్లతో పోటీపడలేక పోతున్న మహిళాజట్లకు మాత్రం సమాన అవకాశాలను, ప్రోత్సాహకాలను కల్పించ డానికే ఐసీసీ ప్రాధాన్యమిస్తోంది.

**హాట్ ఫేవరెట్ గా ఆస్ట్రేలియా...**

2009 నుంచి 2023 వరకూ జరిగిన మొదటి ఎనిమిది ప్రపంచ కప్ టోర్నీలలో ఆరుసార్లు విజేతగా నిలిచిన ఏకైకజట్టు ఆస్ట్రేలియా మాత్రమే. గత నాలుగు ప్రపంచ కప్ టోర్నీలలో వరుసగా ఫైనల్స్ చేరుతూ వచ్చిన ఆస్ట్రేలియా మరోసారి హాట్ ఫేవరెట్ హోదాలో టైటిల్ వేటకు దిగుతోంది. రికార్డుస్థాయిలో 7వ ప్రపంచ టైటిల్‌కు గురిపెట్టింది. 2009లో ప్రారంభమైన ఈ టోర్నీ పరంపరలో భాగంగా ఇప్పటికే కంగారూ మహిళాజట్టు 2010, 2012, 2014, 2018, 2020, 2023 సంవత్సరాలలో విజేతగా నిలిచింది. 2009లో ఇంగ్లండ్, 2016లో వెస్టిండీస్ జట్లు విశ్వవిజేతలుగా నిలిస్తే..2009, 2010 టోర్నీలలో న్యూజిలాండ్, 2020 ప్రపంచ కప్‌లో భారత్ రన్నరప్ స్థానాలతో సరిపెట్టుకొన్నాయి.




కృష్ణారావు చొప్పరపు

సీనియర్ జర్నలిస్ట్, 84668 64969


**ఆశల పల్లకిలో భారత్....**

హర్మన్ ప్రీత్ కౌర్ నాయకత్వంలోని భారతజట్టు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్ లాంటి మేటిజట్లకు సవాలు విసురుతోంది. గత ఎనిమిది ప్రపంచ కప్ టోర్నీలలో భారత్‌కు నాలుగుసార్లు సెమీ ఫైనల్స్ (2009, 2010, 2016, 2023), ఓసారి (2020) ఫైనల్స్‌కు చేరిన ఘనత ఉంది. మాజీ చాంపియన్లు ఇంగ్లండ్, వెస్టిండీస్‌తో పాటు న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక జట్లు సైతం అత్యంత ప్రమాదకరమైన ప్రత్యర్థులుగా కనిపి స్తున్నాయి. షెఫాలీవర్మ, స్మృతి మందన, జెమీమా రోడ్రిగేజ్, హర్మన్ ప్రీత్ కౌర్, రేణుక సింగ్‌లాంటి ప్రపంచ మేటి ప్లేయర్లు భారతజట్టులో కీలక సభ్యులుగా ఉన్నారు.

**గ్రూపులీగ్ కమ్ నాకౌట్ తరహాలో పోరు..**

మొత్తం 10 జట్లను రెండు గ్రూపులుగా విభజించి.. గ్రూపు రౌండ్ రాబిన్ లీగ్ కమ్ సెమీఫైనల్స్ నాకౌట్ విధానంలో పోటీలు నిర్వహిస్తున్నారు. గ్రూపు-ఏ లీగ్‌లో ప్రపంచ చాంపియన్ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక జట్లతో భారత్ పోటీ పడనుంది. అక్టోబర్ 20న జరిగే టైటిల్ పోరుతో సహా మొత్తం 12 మ్యాచ్ లకు దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం, మిగిలిన 11 మ్యాచ్‌లకు షార్జా ఇంటర్నేషనల్ స్టేడియం ఆతిథ్యమిస్తున్నాయి. అక్టోబర్ 17న దుబాయ్, అక్టోబర్ 18న షార్జా వేదికలుగా సెమీఫైనల్స్ నిర్వహిస్తారు. అంతేకాదు.. ఒకేరోజున రెండు ప్రపంచ కప్ (బాంగ్లాదేశ్- స్కాట్లాండ్, శ్రీలంక-పాకిస్తాన్ జట్ల) మ్యాచ్‌లకు వేదికగా నిలవడం ద్వారా షార్జా స్టేడియం సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పనుంది. టీ-20 క్రికెట్ చరిత్రలోనే 200 అంతర్జాతీయ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చిన తొలి స్టేడియంగా రికార్డుల్లో చేరనుంది.

**ప్రపంచ కప్ కోసం స్పోర్టివ్ పిచ్‌లు...**

బ్యాటర్లకు, బౌలర్లకు సమానంగా ఉపకరించే విధంగా పిచ్‌లను రూపొందించారు. అయితే.. పురుషుల ప్రపంచ కప్‌తో పోల్చిచూస్తే.. మహిళల ప్రపంచ కప్‌లో తక్కువ నిడివి కలిగిన బౌండరీ లైన్లతో పోటీలు నిర్వహిస్తున్నారు. పురుషుల మ్యాచ్ ల్లో 70 నుంచి 80 మీటర్ల బౌండ్రీ లైన్లు ఉంటే.. మహిళలకు కేవలం 50 నుంచి 60 మీటర్ల బౌండ్రీ లైన్లే ఉంచి మ్యాచ్‌లు నిర్వహించడం విశేషం.

వివిధ జట్ల తరపున పోటీకి దిగుతున్న విశ్వవిఖ్యాత టీ-20 ప్లేయర్లలో సోఫీ ఇకెల్ స్టెన్, బెత్ మూనీ, హేలీ మాథ్యూస్, చమరీ అటపట్టు, షెఫాలీవర్మ, స్మృతి మందన, జెమీమా ఉన్నారు. మహిళా ప్రపంచ కప్‌లో 20 ఓవర్లలో ఓ జట్టు సాధించిన అత్యధిక స్కోరు 3 వికెట్లకు 195 (దక్షిణాఫ్రికా) పరుగులు కాగా.. అత్యల్పస్కోరు 14.4 ఓవర్లలో 46 పరుగులకు ఆలౌట్ (బాంగ్లాదేశ్ )గా రికార్డులు ఉన్నాయి. అత్యధిక వ్యక్తిగత స్కోరు ఆస్ట్రేలియా కెప్టెన్ మెగ్ లానింగ్ (65 బంతుల్లో 126 పరుగులు) పేరుతో ఉంది. టీ-20 ప్రపంచ కప్‌లో శతకం బాదిన భారత ఏకైక బ్యాటర్ హర్మన్ ప్రీత్ కౌర్ (2018 ప్రపంచ కప్) మాత్రమే.

**మూడుజట్లకే ప్రపంచవిజేత యోగం....**

పురుషుల విభాగంలో తొలిసారి 2007లో ఐసీసీ టీ-20 ప్రపంచకప్‌ను నిర్వహించగా, మహిళల విభాగంలో తొలిసారిగా 2009లో తొలి టీ-20 ప్రపంచ కప్‌ను నిర్వహించారు. ప్రారంభ ప్రపంచ కప్‌లో ఇంగ్లండ్ విజేతగా నిలిస్తే.. ఆ తర్వాత వరుసగా మూడుసార్లు (2010, 2012, 2014లో) ఆస్ట్రేలియా తొలి హ్యాట్రిక్‌తో కప్పు చేజిక్కించుకొంది. 2016లో భారత్ వేదికగా జరిగిన ప్రపంచ కప్‌లో వెస్టిండీస్ సరికొత్త చాంపియన్‌గా అవతరించడం ద్వారా కంగారూ ఆధిపత్యానికి గండి కొట్టింది. ఆ తర్వాత నుంచి ఆస్ట్రేలియా మరోసారి (2018, 2020, 2023లో) వరుసగా మూడు టోర్నీలు నెగ్గి డబుల్ హ్యాట్రిక్ పూర్తి చేయగలిగింది. 2020 ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచిన భారత మహిళల జట్టు ప్రస్తుత టోర్నీలో మాత్రం ఆరునూరైనా టైటిల్ నెగ్గితీరాలన్న లక్ష్యంతో ఉంది. భారత అదృష్టం ఎలా ఉందో మరి! ★

# భైంసాలో హిందూ యువకుల అక్రమ అరెస్టు పట్ల నిరసన





నిరసన ప్రదర్శన, పోలీసులకు వినతిపత్రం అందజేస్తున్న హిందూధర్మరక్ష సమితి నాయకులు

ఓ వర్గాన్ని సంతృప్తిపరిచేందుకు పోలీసు అధికారులు హిందువులపై అక్రమ కేసులు పెడుతున్నారని హిందూ ధర్మపరిరక్షణ సమితి నాయకులు ఆరోపించారు. హిందూ ధర్మపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భైంసాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, కులసంఘాలు, వ్యాపారవేత్తలు, డాక్టర్లు, వైద్యులు, మహిళలు, విద్యార్థులు అక్రమ అరెస్టును ఖండిస్తూ, తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. హిందువులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలనే డిమాండ్‌తో అక్టోబర్ 4వ తేదీన వెంకటేశ్వర ఆలయం నుండి పోలీస్‌స్టేషన్ వరకు ప్రదర్శనగా వెళ్లి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.


గ్రామీణ ప్రాంతానికి చెందిన హిందూ మైనర్ బాలికను ఒక ముస్లిం యువకుడు భైంసాలో తన అసలు గుర్తింపు చెప్పకుండా (లవ్‌జిహాద్) అత్యాచారం చేసిన సంఘటనలో నిందితుడిని కుభీర్ పోలీస్టేషన్లో అప్పచెప్పారు. ఈ క్రమంలో హిందూ యువకులు నిందితునిపై చేయి చేసుకున్నారనే ఫిర్యాదు రావడంతో భైంసా పోలీసులు ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో హిందూ యువకుల ఇంటిని చుట్టుముట్టి ఇంట్లో మహిళలను భయ భ్రాంతులకు గురిచేసి, అరెస్టు చేశారంటూ ప్రదర్శన కారులు తీవ్ర ఆరోపణలు చేశారు.

లవ్‌జిహాద్ పేరుతో ముస్లిం యువకులు హిందూ అమ్మాయిలపై జరుపుతున్న అత్యాచారాలను ఆపే ప్రయత్నంలో భావోద్వేగానికి లోనై హిందూ యువకులు చేయి చేసుకున్నంత మాత్రాన, ఆ ఘటనపై హత్యాయత్నం సెక్షన్లతో కేసు నమోదు చేయడాన్ని వారు ప్రశ్నించారు. హిందువులపై పెట్టే ప్రతి చిన్న కేసును భైంసా పోలీసులు హత్యాయత్నం కేసులుగా నమోదు చేసే అలవాటును మానుకోవాలని స్పష్టం చేశారు.

భైంసాలో హిందువులకు పోలీసుల ద్వారా న్యాయం జరగడం లేదని, ప్రతిసారీ ఎదుటిపక్షంవారు చెప్పిన విధంగా నడుచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం హిందూ యువకులపై అక్రమ కేసులను ఎత్తి వేయాలని, లవ్‌జిహాద్ కేసు నిందితునికి నేరప్రవృత్తి, ఇతర నేరస్తులతో గల సంబంధాలపై విచారణ చేయాలని భైంసా ఏఎస్పీ అవినాశ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఎఎస్పీ అవినాశ్‌కుమార్, సీఐ గోపీనాథ్ ఈ కేసులో నేర తీవ్రతనుబట్టి పూర్తి పరిశీలన, విచారణ చేసిన తర్వాతనే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇకపై ఎలాంటి పక్షపాతం లేకుండా శాంతిభద్రతలు కాపాడు తామని తెలిపారు. ★

## భాగ్యనగర్‌లో విజయదశమి ఉత్సవాలు



**సికింద్రాబాద్ :** ఆర్.ఎస్.ఎస్. సికింద్రాబాద్ విభాగ్‌లోని మారేడుపల్లి నగర్ షెనాయిగ్రౌండ్‌లో విజయదశమి ఉత్సవం అక్టోబర్ 6న జరిగింది. ముఖ్యఅతిథిగా మానేపల్లి రామారావు (మానపల్లి జ్యువెలర్స్ చైర్మన్,శ్రీ స్వర్ణగిరి ఆలయ నిర్మాణకర్త – భువనగిరి), వక్తగా ఆర్.ఎస్.ఎస్. తెలంగాణ రాష్ట్ర కార్యవాహ కాచం రమేశ్ పాల్గొన్నారు. కార్యక్రమానంతరం నగర వీధులలో స్వయంసేవకులు పథసంచలన్ చేశారు. ఈ ఉత్సవంలో 1,134మంది స్వయంసేవకులు పాల్గొన్నారు.

**మల్కాజ్‌గిరి భాగ్ :** అక్టోబర్ 6న మల్కాజ్‌గిరిలో జరిగిన విజయదశమి కార్యక్రమంలో క్షేత్రసేవాప్రముఖ్ ఎక్కాచంద్రశేఖర్ వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ సనాతన ధర్మ తత్వము, వేద జ్ఞానసారము, మన ఋషి మునుల దివ్య ప్రభోదము మన పూర్వీకుల స్ఫూర్తి ప్రేరణాదాయకమయిన ఆదర్శ జీవనసారం. సంస్కారము, త్యాగము, సమర్పణ, సేవ ఈ సుగుణాల వికాసం ద్వారానే కలిగే సుస్థిరమైన శాంతి స్థాపనకై నిత్యశాఖ ఆధారంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సమాజంలో అంతర్భాగంగా నిరంతరమూ పనిచేస్తూనే ఉంటుందన్నారు.

మొత్తం1393 (స్వ.సే.ల సంఖ్య : 1113 గణవేష : 681 మహిళలు : 187 బాల బాలికలు: 93) స్వయంసేవకులు పాల్గొన్నారు. ఉపన్యాసం తరువాత వీధులలో స్వయంసేవకులు పథసంచలన్ చేశారు.



# రైతులు క్షమించేందుకు సిద్ధంగా లేరు

**– భారతీయ కిసాన్ సంఘ్ అఖిల భారతీయ ప్రధాన కార్యదర్శి మోహిన్ మోహన్ మిశ్ర**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు శాసనసభ ఎన్నికల సందర్భంగా వరంగల్ పట్టణంలో వరంగల్ డిక్లరేషన్ పేరిట రైతులకు ఎన్నో హామీలు ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఇష్టారీతిన నియమ నిబంధనలు పెట్టి, కొన్ని హామీలను మాత్రమే అమలు చేస్తూ రైతులను మోసగించడానికి ప్రయత్నం చేస్తున్నది. వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీల సాధనకు రైతులను సమాయత్తం చేసి, సంఘటిత పరుస్తూ భారతీయ కిసాన్ సంఘ్ అక్టోబర్ 5న కామారెడ్డి జిల్లాలో రైతులతో రాష్ట్ర మహాసభ నిర్వహించింది.

ఈ మహాసభలో ముఖ్యవక్తగా పాల్గొన్న భారతీయ కిసాన్ సంఘ్ అఖిల భారతీయ ప్రధాన కార్యదర్శి మోహిన్ మోహన్ మిశ్ర మాట్లాడుతూ దేశంలో రాజకీయ పార్టీలన్నిటికీ రైతు సమస్యలను రాజకీయం చేసే కొత్త ఒరవడి మొదలైందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పేరుతో ఆందోళన చేస్తూ వారికి నష్టం చేసే ధోరణి పెరిగిందని బాధను వ్యక్తం చేశారు. గత కేంద్ర ప్రభుత్వాల హయాంలో రైతుల పేరుతో వారికి వచ్చే సబ్సిడీలను కంపెనీలకు పంచుతూ, రుణమాఫీల పేరుతో బ్యాంకులను బతికించాయని, భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఎన్నోసార్లు పోరాడితే, జీఎస్‌టీ వచ్చిన తర్వాత ఆ పరిస్థితుల్లో పూర్తి మార్పు వచ్చిందని తెలిపారు. బడ్జెట్‌లో రైతు సమస్యల పరిష్కారానికి ఇచ్చే మొత్తంలో సబ్సిడీ కొరకు కేటాయించాల్సిన బడ్జెట్‌ను పెంచడానికి ప్రభుత్వంపై భారతీయ కిసాన్ సంఘ్ ఒత్తిడి చేస్తుందని తెలిపారు. ఈ రోజు రైతులు తన ఉత్పత్తులను అమ్మడానికి ఎక్కడికి వెళ్లినా పన్నుల రూపంలో ఎంతో కొంత ధనాన్ని వెచ్చించాల్సిన దారుణమైన పరిస్థితి కనిపిస్తుందని, తాము తోటలో పండించిన పంటను, కూరగాయలను అమ్మడానికి గ్రామస్థాయిలో, మండల స్థాయిలో, పట్టణ స్థాయిలోని మార్కెట్‌కు వచ్చినప్పుడు అక్కడ ఉన్న వ్యవస్థలు ఏదో ఒక రూపంలో రైతులను వేధిస్తూ డబ్బులు వసూలు చేస్తుండడం ఎంతో విస్మయానికి గురి చేస్తుందన్నారు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి మనం పండించిన పంటను అమ్మడానికి వెళ్ళినప్పుడు పన్నులు కట్టే పరిస్థితిపై రైతులు సంఘటితంగా పోరాడాలని మార్గ నిర్దేశం చేశారు.

రైతులు వ్యవసాయం చేయకపోతే దేశంలో ఆహార ఉత్పత్తుల సంక్షోభం ఏర్పడే పరిస్థితి ఉన్నప్పటికీ రైతులకు విత్తనాలు ఉచితంగా ఇవ్వాల్సింది పోయి, రైతుల వద్ద విత్తనాల కొరకు అత్యధికంగా డబ్బులు వసూలు చేస్తున్న కంపెనీలకు వత్తాసు పలకడం కూడా మానుకోవాలన్నారు. ఈ దేశంలో ప్రతి ఏడాదీ రైతులు సుమారుగా రూ. 6 లక్షల కోట్లు విత్తనాలకు ఖర్చు చేస్తున్నట్టు వివరించారు.

రైతులకు అన్ని రకాల విత్తనాలను ఉచితంగా సరఫరా చేయాలని, దేశం సుభిక్షంగా ఉండాలంటే ఈ నిర్ణయం ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని, అదేవిధంగా ప్రతి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు ఉచిత విత్తనాలను ఇవ్వాలని మనవి చేశారు. మద్దతు ధర విషయంలో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న పద్ధతి వల్ల పంట పండించడానికి ఎక్కువ ఖర్చు చేస్తున్న రైతులకు నష్టం జరుగుతుందని, మద్దతు ధర విషయంలో స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విషయాలను పునః సమీక్షించి ప్రాంతాలవారీగా, రాష్ట్రాల వారీగా మద్దతు ధరను ప్రతి పంటకు నిర్ణయించాలని ఈ విషయంపై కూడా భారతీయ కిసాన్ సంఘ్ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు.

రైతుల విషయంలో నిస్వార్థంగా పోరాడే అతిపెద్ద సంఘం భారతీయ కిసాన్ సంఘ్ అని, దేశంలోని 650 జిల్లాలలో జిల్లా కమిటీలు, లక్ష గ్రామాల్లో గ్రామ కమిటీలు ఉన్న ఏకైక సంఘం భారతీయ కిసాన్ సంఘ్ అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులను మూర్ఖులుగా భావించే రాజకీయ నాయకులు, రాజకీయ వ్యవస్థ మనుగడలో ఉందని, రైతులను పట్టించుకోని ఏ ప్రభుత్వాన్ని కూడా రైతులు ఉపేక్షించరనీ, ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన అన్ని హామీలను అమలు పరచాలని లేదంటే సంఘటితంగా పోరాడి అన్ని హామీలను సాధించుకుంటారని హెచ్చరించారు.

ప్రస్తుతం రైతులు క్షమించడానికి సిద్ధంగా లేరని, గత ప్రభుత్వం అవలంబించిన రైతు వ్యతిరేక విధానాల వల్ల ఓడిపోయిన విషయం గ్రహించాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచిస్తూ ఈ తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**నూతన కార్యవర్గం**

మహాసభలలో వచ్చే మూడు సంవత్సరాలకు రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షుడిగా జోగినిపల్లి శ్రీరంగారావు, ప్రధాన కార్యదర్శిగా అంబీర్ ఆనంద్ రావు ఇతర కార్యకారిణి వ్యవస్థను సభాముఖంగా ఎన్నుకున్నారు. జోగినిపల్లి శ్రీరంగారావు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలంగాణ వ్యాప్తంగా గ్రామ కమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీలు ఏర్పాటుచేసి నిరంతరం రైతులపక్షాన నిలబడతామని హామీ ఇచ్చారు. ఈ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యులు, అన్ని జిల్లాల, మండలాల గ్రామాల కమిటీ సభ్యులు, రైతులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మహాసభలను దిగ్విజయం చేసినందుకు కామారెడ్డి జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ కమిటీ వారందరికీ కృతజ్ఞతలు తెలియచేసింది. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సహాయం చేసిన అందరికీ రాష్ట్ర కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. ★






# బాల జాగృతి

## తెలుసుకుందాం

## వేదనారాయణస్వామి ఆలయం నాగలాపురం



సోమకాసురడనే రాక్షసుడు బ్రహ్మదేవుని వద్ద వేదాలను అపహరించి సముద్రంలో దాచినపుడు, శ్రీమహావిష్ణువు మత్స్యావతారం దాల్చి సముద్ర గర్భమున సోమకాసురుని సంహరించి వేదాలను తెచ్చి ఈ స్థలంలోనే బ్రహ్మకిచ్చినట్లు ఈ స్థల పురాణం పేర్కొంటోంది. శ్రీకృష్ణ దేవరాయలు వేదనారాయణుడి ఆలయాన్ని అద్భుత శిల్పకళతో నిర్మించారు. ఏటా మార్చి 23, 24, 25 వ తేదీలలో సూర్య పూజోత్సవం వైభవంగా జరుగుతుంది. ఈ ఆలయం 1967 సెప్టెంబర్ 24న టీటీడీ అధీనంలోనికి వచ్చింది.

## కథ | చీమ - పావురం!



రామాపురం అనే ఊరిలో గోదావరి నది ఒడ్డున ఉన్న మర్రి చెట్టుపై ఒక పావురం నివసించేది.

ఆ చెట్టుకింద ఉంటున్న చీమలతో దానికి మంచి స్నేహం కుదిరింది.

ఓ ఏడాది గోదావరికి వరద రావడంతో చీమలపుట్ట మొత్తం ప్రవాహంలో కొట్టుకుపోయింది.

ఆహారం తేవడానికి వెళ్లి అప్పుడే ఇంటికి వచ్చిన తల్లి చీమ.. నీటిలో కొట్టుకుపోతున్న పిల్లలను చూసి గుండెలవిసేలా ఏడ్చింది.

చీమ కష్టాన్ని చూసిన పావురం రివ్వున ఎగిరి ఒక ఆకును కోసి నీటిలో కొట్టుకుపోతున్న పిల్ల చీమల దగ్గరలో వేసింది.

ఆ ఆకుపై ఎక్కిన చీమలు తమ ప్రాణాన్ని కాపాడుకున్నాయి.

ఇది గడిచిన కొన్ని రోజులకు పక్షులను వేటాడుతూ వస్తున్న

## పద్యము

పరహితమైన కార్యమతి భారతముతోడిదియైన పూను స
త్పురుషుడు లోకము ల్పొగడ, పూర్వమునం దొక రాలవర్షమున్
కురియగ చొచ్చినన్ గదిసి గొబ్బున గోజన రక్షణార్థమై
గిరి నొక కేలనెత్తెనట కృష్ణుడు ఛత్రము భాతి భాస్కరా!

**భావం :** లోకులకు హితాన్ని కలిగించే పని ఎంత కష్టమైనది అయినా మంచివాడు పూనుకుంటాడు. పూర్వం రాళ్ల వర్షం కురిసినప్పుడు గోవులను, గోపాలకులనూ రక్షించటానికి కృష్ణుడు కొండనే ఎత్తి గొడుగుగా పట్టాడు.

## శ్లోకము

సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్య మప్రియం
ప్రియంచ నానృతం బ్రూయాత్
ఏష ధర్మః సనాతనః

**భావం :** సత్యం చెప్పాలి. ప్రియంగా చెప్పాలి. అప్రియమైన సత్యం చెప్పరాదు. ప్రియమైనప్పటికీ అసత్యం చెప్పరాదు. ఇది సనాతన ధర్మం.

## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| నాగార్జున సాగర్ | పోచంపాడు |
| శ్రీరాంసాగర్ | నందికొండ |
| ప్రకాశం బ్యారేజీ | ధవళేశ్వరం |
| సింగూరు ప్రాజెక్ట్ | విజయవాడ |
| సర్ ఆర్థర్ కాటన్ | మెదక్ |

**సమాధానాలు :** నాగార్జున సాగర్–నందికొండ; శ్రీరాంసాగర్–పోచంపాడు; ప్రకాశం బ్యారేజీ–విజయవాడ; సింగూరు ప్రాజెక్ట్–మెదక్; సర్ ఆర్థర్ కాటన్–ధవళేశ్వరం.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### వీర్ నారాయణ్ సింగ్



ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సోనాఖాన్‌కు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. 1857 నాటి స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించారు. ఉద్యమంలో భాగంగా అనేకసార్లు అరెస్ట్ కూడా అయ్యారు. ఒక సందర్భంలో జైలు నుంచి తప్పించుకొని 500 మందితో సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసి బ్రిటిష్ వారిపై పోరాటం చేశారు. 1857 డిసెంబర్ 10న రాయ్‌పూర్‌లోని జైస్తంభ చౌక్‌లో ఈయనను బ్రిటిష్ అధికారులు ఉరి తీశారు.

## జనరల్ నాలెడ్జ్

1. అడవుల్లో గిరిజనులు చేసే వ్యవసాయాన్ని ఏమని పిలుస్తారు?
2. వాహనాల్లో ఉపయోగించే డిస్క్ బ్రేక్‌ని ఎవరు కనిపెట్టారు?
3. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఏ నియోజక వర్గం నుంచి ఎంపీగా ప్రాతినిథ్యం వహిస్తున్నారు?

**సమాధానాలు :** 1. పోడు వ్యవసాయం; 2. ఎఫ్. లాన్‌చెస్టర్; 3. సికింద్రాబాద్.



వేటగాడు చీమ కంటపడ్డాడు.

చెట్టుపై ఉన్న పావురాన్ని చూసిన వేటగాడు దానిపై విల్లు ఎక్కుపెట్టాడు.

చీమ ఎంత పిలిచినా పావురానికి వినిపించలేదు. చివరకు చీమ ప్రాణాలకు తెగించి వేటగాడి కాలును గట్టిగా కుట్టింది.

ఆ నొప్పితో వేటగాడు అరవడంతో.. పావురం రివ్వున ఎగిరిపోయింది. వేటగాడు చీమను నలిపి చంపేశాడు.

దీనిని గమనించిన పావురం తన కోసం ప్రాణం విడిచిన ప్రాణమిత్రుడైన చీమకు మనసులోనే కృతజ్ఞత చెప్పుకుని.. ఆ చీమ పిల్లలకు తానే ఆహారం అందించి పెద్ద చేసింది. ★

## మెదడుకు మేత

కాళ్లు, చేతులు లేని అందగత్తెకు బోలెడు దుస్తులు.. ఏమిటది?

**జవాబు :** ఉల్లిపాయ

## మంచిమాట

**సానుకూల ఆలోచనలు ఉన్నవారికి ఆనందం నీడలా వెంటే ఉంటుంది!**

– గౌతమ బుద్ధుడు



# వారఫలాలు

14-20 అక్టోబర్ 2024




సింహంభట్ల సుబ్బారావు

6300674054


**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ఆత్మీయుల అభిమానం పొందుతారు. ఆలోచనలు కార్యరూపంలో పెడతారు. పలుకుబడి మరింత పెరుగుతుంది. దైవారాధనలో పాల్గొంటారు. గృహం,వాహనాలు కొనుగోలు. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి. పారిశ్రామికవేత్తలకు సంతోషకర సమాచారం. విద్యార్థులు, క్రీడాకారులకు అవకాశాలు పెరుగుతాయి. 19,20 తేదీలలో అనారోగ్యం. హనుమాన్ చాలీసా పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

కొన్ని కార్యక్రమాలు నిదానంగా పూర్తి చేస్తారు. శుభ కార్యాలకు ప్రణాళిక సిద్ధం చేస్తారు. బంధువులు, స్నేహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఇంటి నిర్మాణయత్నాలు కలసివస్తాయి. వ్యాపారులకు కొత్త భాగస్వాములు జతచేరతారు. ఉద్యోగులు మార్పులకు సిద్ధంగా ఉండాలి. పారిశ్రామికవేత్తలకు కొత్త ఆశలు చిగురిస్తాయి. క్రీడాకారులకు సంతోషకర సమాచారం. 16,17తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. ఆంజనేయ దండకం పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ధ్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

కొన్ని సమస్యలను అత్యంత నేర్పుగా పరిష్కరించుకుంటారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉల్లాసంగా గడుపుతారు. అదనపు ఆదాయం సమకూరి ఊరట చెందుతారు. ఆరోగ్య పరంగా చికాకులు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారులు లాభాలలో పయనిస్తారు. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి. రాజకీయవేత్తల యత్నాలు సఫలం. 14.15తేదీల్లో మానసిక ఆందోళన. విష్ణుధ్యానం చేయండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ఆదాయం కొంత నిరాశ పర్చినా అవసరాలకు లోటు ఉండదు. కొన్ని కాంట్రాక్టులు దక్కించుకుంటారు. ఒక ప్రకటన నిరుద్యోగులకు ఊరట. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులకు భాగస్వాములతో వివాదాలు సర్దుబాటు కాగలవు. ఉద్యోగులు విశేష గుర్తింపు. కళాకారులకు అవకాశాలు దక్కుతాయి. క్రీడాకారులు, వైద్యుల యత్నాలు సఫలం. 16,17 తేదీలలో బంధువులతో తగాదాలు. నృసింహస్తోత్రాలు పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

సమాజంలో గౌరవం పెరుగుతుంది. రాబడి పెరిగి అవసరాలు తీరతాయి. శుభకార్యాలపై దృష్టి సారిస్తారు. స్థిరాస్తి వివాదాలనుంచి బయటపడతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులకు గతం కంటే కొంత మెరుగైన లాభాలు. రాజకీయవేత్తలకు మనశ్శాంతి. పదవులు దక్కవచ్చు. 17,18తేదీలలో వృథా ఖర్చులు. అనుకోని ప్రయాణాలు. కనకధారా స్తోత్రాలు పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. ఆస్తి వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. వాహనాలు, ఆభరణాలు కొంటారు. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు కొంత తగ్గవచ్చు. కళాకారులకు సమస్యలు నుంచి ఉపశమనం. పరిశోధకులు, రచయితలకు ముఖ్య సమాచారం అందుతుంది. 18,19 తేదీల్లో శారీరక రుగ్మతలు. సోదరులతో కలహాలు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

కుటుంబంలో సమస్యలు పరిష్కరించుకుంటారు. ముఖ్య కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. ఆలోచనలు తక్షణం అమలు చేస్తారు. కుటుంబంలో శుభకార్యాల హడావిడి. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వాహనాలు కొనుగోలు. వ్యతిరేకులను కూడా ఆకట్టుకుంటారు. వ్యాపారులకు లాభాలు. 15,16తేదీల్లో శారీరక రుగ్మతలు. స్నేహితులతో కలహాలు. విష్ణు ధ్యానం చేయండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

ఉద్యోగాన్వేషణలో విజయం సాధిస్తారు. భూవివాదాలు పరిష్కరించుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. కొత్త నిర్ణయాలతో ముందుకు సాగుతారు. వ్యాపారులు క్రమేపీ పుంజుకుంటాయి. ఉద్యోగులు ఉన్నత పోస్టులు పొందుతారు. వైద్యులు, రచయితల యత్నాలలో పురోగతి ఉంటుంది. 14,15 తేదీల్లో బంధువిరోధాలు. మానసిక ఆందోళన. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. విద్యార్థులు కోరుకున్న అవకాశాలు దక్కించుకుంటారు. దేవాలయాల సందర్శన. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులు ఒత్తిడుల నుంచి బయటపడతారు. రచయితలు, కళాకారులకు నూతనోత్సాహం. 17,18 తేదీలలో ఆరోగ్య, కుటుంబ సమస్యలు. దూరప్రయాణాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

ఆదాయం తగ్గి ఇబ్బంది పడతారు. చేపట్టిన కార్యక్రమాలలో ప్రతిబంధకాలు ఏర్పడవచ్చు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని కష్టసుఖాలు పంచుకుంటారు. ఆస్తుల వ్యవహారాలలో వివాదాలు నెలకొంటాయి. అనారోగ్య సూచనలు. వ్యాపారులకు కొత్త సమస్యలు నెలకొనే సూచనలు. ఉద్యోగులకు ఒత్తిడులు. కళాకారులకు కొన్ని అవకాశాలు చేజారతాయి. 16,17 తేదీల్లో శుభవార్తా శ్రవణం. ధనలబ్ధి. వాహనయోగం. దేవీస్తుతి మంచిది.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ఆదాయం పెరిగి ఉత్సాహంగా గడుపుతారు. ముఖ్యమైన కార్యక్రమాలలో అనూహ్యంగా విజయం సాధిస్తారు. అత్యంత చాకచక్యంగా కొన్ని సమస్యలు పరిష్కరించుకుంటారు. వాహన, గృహయోగాలు. వివాహ, ఉద్యోగయత్నాలు అనుకూలిస్తాయి. వ్యాపారులు మునుపటి కంటే ఎక్కువ లాభాలు అందుకుంటారు. 19,20లలో మానసిక అశాంతి. కుటుంబంలో ఒత్తిడులు. ఆదిత్యహృదయం పఠించండి

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

సమాజంలో పరపతి పెరుగుతుంది. స్నేహితుల నుంచి ఆశ్చర్యకరమైన విషయాలు తెలుసుకుంటారు. చిన్ననాటి విషయాలు జ్ఞప్తికి తెచ్చుకుంటారు. బంధువుల సలహాలు స్వీకరిస్తారు. వ్యాపారాలు కొంతమేర లాభిస్తాయి. ఉద్యోగులకు అనుకూల పరిస్థితులు. కళాకారులు పడిన శ్రమ ఫలిస్తుంది. క్రీడాకారులు, పరిశోధకులకు ఉత్సాహవంతంగా ఉంటుంది. 15,16లల్లో మానసిక అశాంతి. కుటుంబంలో చికాకులు. అన్నపూర్ణాష్టకం పఠించండి.

# పదరసం-485

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | | 3 | | 4 | | |
| | | | | 5 | | | | | 6 |
| 7 | | | 8 | | 9 | | | | |
| | | | | | | | 10 | 11 | |
| | 12 | | | | | | | | |
| 13 | | | | | | | 14 | | |
| | | 15 | | 16 | | | | | |
| 17 | | | 18 | | | | 19 | | 20 |
| | | | | | 21 | | | | |
| | | 22 | | | | | | | |

## ఆధారాలు

**అడ్డం**

1) కచ్చితంగా, మొహమాటం లేకుండా (3)

3) వాడుక భాషలో వాచాలత్వం (4)

5) ఖైదు (2)

7) ప్రతినిమిషం బాగా లేదు (4)

9) అటు నుంచి వచ్చిన నలుపు (3)

10) తిరగబడ్డ వేళ, కాలం (3)

12) ఈయన శిష్యులకథ చాలా ప్రసిద్ధి (6)

13) వృద్ధురాలు (2)

14) కలిసిపోవడం (3)

16) సైనికుడు (3)

17) తుంటరి (4)

21) ఇతరులపై ఆధారపడి బతికేజీవి (5)

22) తహతహ, ఉత్సుకత (4)

**నిలువు**

1) వేచిచూడడం (4)

2) తలక్రిందులైన రొట్టె (3)

3) వైకుంఠపాళికి మరో పేరు (10)

4) జాలి గొల్పునది (4)

6) నేలచదును, అదిచేసే పనిముట్టు (3)

8) పటాపంచలైన సందేహం (4)

11) చక్కెరవ్యాధి (4)

12) నీళ్ళగాబు, తొట్టె (2)

13) దేవేంద్రుని రాజధాని (5)

15) తలగుడ్డ (2)

18) ఒకజాతి తొనలపండు పైకొచ్చింది (3)

19) ఆదరం (3)

20) కూరిమి, ప్రేమ (3)

## పదరసం - 484 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| తా[1] | త్కా | లి | కం[2] | | | జి[3] | గి | బి[4] | గి |
| ళ | | | ప[5] | రీ | క్షి | త్తు | | చ్ఛం | |
| ప[6] | రి | వా[7] | రం | | | ల | | | తి[8] |
| త్రా | | టా | | స[9] | | మూ[10] | ళ | వి | క |
| లు[11] | తే[12] | | ర[13] | హ | దా | రి | | | మ |
| | కు[14] | ట్ర | | కా | | | నా[15] | లు[16] | క |
| యా[17] | వ | | ప[18] | రం | ప | ర[19] | | రా | |
| వ | | రా[20] | ట | | | మ | | కా | |
| న్మం | | | కా | | వే[21] | ణీ | సం | హా | రం |
| ది[22] | న | క | రు | డు | | యం | | హా | |

సి ని మా

దర్శకుడు శ్రీను వైట్లకు వినోదాత్మక చిత్రాల రూపకర్తగా పేరుంది. 'ఆనందం, వెంకీ, ఢీ, రెడీ, దూకుడు' వంటి సూపర్ హిట్ చిత్రాలను ఆయన అందించారు. అయితే కొంతకాలంగా సక్సెస్ రేస్‌లో వెనకబడిన శ్రీను వైట్ల ఎనిమిదేళ్ల తర్వాత 'విశ్వం' మూవీతో తన అదృష్టం పరీక్షించుకున్నారు. ఇక హీరో గోపీచంద్ పరిస్థితి కూడా అదే. సూపర్ హిట్ అనే మాట విని చాలా కాలమైంది. అయితే ఏడాదికి ఒకటో రెండో సినిమాలు చేస్తూ కెరీర్‌ను నెట్టుకొస్తున్నారు. 'మైనస్ ఇంటూ మైనస్ ఈజ్ ఈక్వల్ టూ ప్లస్' అనే ఫార్ములాను నమ్మి బహుశా నిర్మాత విశ్వ ప్రసాద్ వీరిద్దరి ఫస్ట్ కాంబినేషన్‌లో 'విశ్వం' మూవీ నిర్మించారు. మరి ఆ ఫార్ములా వీరి విషయంలో నిజం అయ్యిందో లేదో తెలుసుకుందాం.



# రొటీన్ ఫార్ములా స్టోరీతో సాగిన విశ్వం

భారతదేశాన్ని ఛిన్నాభిన్నం చేయడానికి వచ్చిన పాకిస్తాన్ ఉగ్రవాది జలాలుద్దీన్ ఖురేషీ (జిషుసేన్ గుప్తా)తో చేతులు కలిపిన బాచిరాజు (సునీల్) కేంద్ర మంత్రి, తన అన్నయ్య సీతారామరాజు (సుమన్)ను హత్య చేస్తాడు. ఆ సంఘటనను చిన్నారి దర్శన (బేబీ ఇయల్) చూస్తుంది. దాంతో ఆమెను చంపడానికి ఖురేషీ, బాచిరాజు మనుషులు ప్రయత్నిస్తుంటారు. అదే సమయంలో వచ్చిన గోపి (గోపీచంద్) ఆ పాపను, ఆమెతో పాటు ఉండేవారిని రక్షిస్తాడు. తాను బిల్డర్ బుల్ రెడ్డి కొడుకునని, తన తండ్రి ద్వారా అపార్ట్ మెంట్ కొనుక్కుని నష్టపోయిన వారిని ఆదుకోవడానికి దుబాయ్ నుంచి వచ్చానని చెబుతాడు. బుల్‌రెడ్డి కట్టించిన టవర్స్‌లోనే ఉండే మ్యాంగో శ్యామ్ (నరేష్) కూతురు సమీర (కావ్యాథాపర్) గోపీతో ప్రేమలో పడుతుంది. వీరి ప్రేమను అంగీకరించలేని ఆమె తల్లిదండ్రులు వేరే సంబంధం చేయడానికి ప్రయత్నిస్తుంటారు. అసలు గోపీ ఎవరు? ఎందుకు ఆ పాపను రక్షించడానికి వచ్చాడు? బాచిరాజుతో కలిసి జలాలుద్దీన్ ఖురేషీ ఈ దేశంలో అసలు ఏం చేయాలనుకున్నాడు? గతంలోనే పరిచయం ఉన్న గోపీ, సమీర ఒక్కటి అయ్యారా?లేదా? అనేదే సినిమా కథ.

దారుణంగా జరిగిన హత్యను ఓ వ్యక్తి చూడడం, దాంతో ఆ వ్యక్తిని చంపడానికి విలన్‌లు ప్రయత్నించడం, మధ్యలో హీరో అడ్డుపడి ఆ వ్యక్తిని కాపాడటం అనే పాయింట్‌తో గడిచిన కొన్నేళ్లలో వందలకొద్ది సినిమాలు వచ్చాయి. ఈ సినిమా బేసిక్ పాయింట్ కూడా అదే. టెర్రరిస్టులు చేసే హత్యను చూసిన ఓ చిన్నారిని హీరో ఎలా కాపాడాడు అనేదే! పాత కథను తీసుకున్నప్పుడు దాన్ని వీలైనంత కొత్తగా చూపించాల్సి ఉంటుంది. కానీ ఈ కథను రాసుకున్న శ్రీను వైట్ల, స్క్రీన్‌ప్లేలో ఆయనకు సహకారం అందించిన గోపీ మోహన్ ఇద్దరూ అలాంటి ప్రయత్నం ఏమీ చేయలేదు. కాకపోతే... శ్రీను వైట్ల మార్క్ కామెడీతో సినిమాను నెట్టుకు రావాలని చూశారు.


బుల్‌రెడ్డి కొడుకునంటూ టవర్స్‌లోకి అడుగుపెట్టిన గోపీ... అక్కడ నానా బాధలు పడుతున్న తన బాబాయ్ జాలిరెడ్డి (పృథ్వీ)ని కాపాడే విధానం, ఆ తర్వాత అతను రెచ్చిపోయే సన్నివేశాలు ప్రథమార్థంలో బోలెడంత రిలీఫ్ ఇస్తాయి. ఇక ద్వితీయార్థంలో గోవా నుండి హైదరాబాద్ మధ్య సాగే రైల్ జర్నీ కూడా అలాంటిదే. దాదాపు అరగంట పాటు సాగే ఈ ఎపిసోడ్ 'వెంకీ' సినిమాలోని రైల్ ఎపిసోడ్‌ను గుర్తు చేస్తుంది. ఆ స్థాయిలో కాకపోయినా... ప్రేక్షకులకు కాస్తంత వినోదాన్ని అందించే ప్రయత్నమైతే దర్శకుడు చేశాడు. ఫస్ట్ హాఫ్‌లోని పృథ్వీ కామెడీ సీన్స్, సెకండ్ హాఫ్‌లోని 'వెన్నెల' కిశోర్ రైల్ ట్రాక్ తీసేస్తే సినిమాలో చెప్పుకోదగ్గ అంశమేదీ లేనట్టే.


నటీనటుల విషయానికి వస్తే గోపీచంద్‌కు ఇలాంటి పాత్రలు చేయడం మామూలే. ఇంతకంటే గొప్ప యాక్షన్ సీన్స్ కూడా అతను చేశాడు. కాకపోతే ఇందులో హింస పతాక స్థాయిలో ఉంది. హీరోయిన్ కావ్య థాపర్ ఫిల్మ్ స్టైలిస్ట్ గా నటించింది. ఎప్పటిలానే స్కిన్ షో చేయడానికి తాపత్రయపడింది. ఒకప్పటి బాలనటుడు భరత్ హీరోయిన్ అసిస్టెంట్‌గా నటించాడు. ఇటలీలో కావ్య, భరత్ మధ్య సాగే సంభాషణలు ఎంటర్ టైనింగ్‌గా ఉన్నాయి. సినిమాల్లోని కాస్ట్యూమ్ డిజైనర్స్ నిర్మాతలను ఎలా బురిడీ కొట్టిస్తారో సరదాగా చూపించారు. హీరోయిన్ తల్లిదండ్రులుగా నరేశ్, ప్రగతి నటించారు. ప్రతినాయకుడిగా జిషు సేన్ గుప్తా, అతనికి సాయం చేసే పాత్రలో సునీల్ కనిపిస్తారు. ఇతర ప్రధాన పాత్రల్ని బేబీ ఇయల్, బెనర్జీ, ముఖేష్ రుషి, శ్రీకాంత్ అయ్యంగార్, రాహుల్ రామకృష్ణ, పృధ్వీరాజ్, విటీవీ గణేశ్, వంశీకృష్ణ, గుండు సుదర్శన్, ప్రవీణ్ తదితరులు పోషించారు. ఇంకా అనేకమంది కమెడియన్స్ సినిమాలో అక్కడక్కడా కనిపిస్తారు, నవ్వించే ప్రయత్నం చేశారు. చిన్నారి దర్శన తల్లిదండ్రులుగా కిక్ శ్యామ్, అనీషా ఆంబ్రోస్ నటించారు. తెరమీద కనిపించేది కొద్దిసేపే అయినా అనీషా తన నటనతో మెప్పించింది. పలు చిత్రాల్లో హీరోయిన్‌గానూ నటిస్తున్న ప్రియ వడ్లమాని తన ఇమేజ్‌కు పూర్తి భిన్నమైన యాక్షన్ రోల్‌లో మెరుపులా మెరిసింది.


సాంకేతిక నిపుణుల్లో చెప్పుకోవాల్సింది కె.వి.గుహన్ సినిమాటోగ్రఫీ గురించి. ప్రతి ఫ్రేమ్‌ను ఆయన అందంగా చూపించే ప్రయత్నం చేశారు. గోపీమోహన్, భాను-నందు, ప్రవీణ్ వర్మ తమ రచనతో అలరించారు. చైతన్ భరద్వాజ బాణీలు ఆశించిన స్థాయిలో లేవు. నేపథ్య సంగీతం ఫర్వాలేదనిపిస్తుంది. గోపీ చంద్‌తో తాను తీసిన 'రామబాణం' ఆశించిన స్థాయిలో ఆడకపోయినా నిర్మాత టి.జి. విశ్వప్రసాద్ మరోసారి అతనితో సినిమా నిర్మించే సాహసం చేశారు. ఈ చిత్రానికి మరో నిర్మాతగా వేణు దోనేపూడి వ్యవహరించారు. రొటీన్ ఫార్ములా స్టోరీతో...ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్ మీద బేస్ అయ్యి 'విశ్వం'ను రూపొందించారు శ్రీను వైట్ల. ఆ కామెడీ, యాక్షన్ సీన్స్‌తో ప్రేక్షకులు కనెక్ట్ అయితే సినిమా ఫర్వాలేదనిపించుకుంటుంది. లేదంటే ఇటు గోపీచంద్, అటు శ్రీను వైట్ల ఇద్దరూ మరికొంత కాలం విజయం కోసం ఎదురు చూడక తప్పదు.


– అరుణ
సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్


# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు

















వెల : ₹.90/- | వెల : ₹.390/- | వెల : ₹.220/- | వెల : ₹.360/- | వెల : ₹.200/-



















వెల : ₹.360/- | వెల : ₹.300/- | వెల : ₹.200/- | వెల : ₹.90/- | వెల : ₹.100/-




వెల : ₹.250/- | వెల : ₹.799/- | వెల :₹.495/- | వెల : ₹.549/- | వెల : ₹.399/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 49


# G. PULLA REDDY
## DEGREE & P.G. COLLEGE

(Affiliated to Osmania University)

**MEHDIPATNAM,** HYDERABAD - 28

**Ph : 23513154**

**English Medium** Estd 1994 **Co-Education**

(A College Striving for Excellence in Quality Education)

### COURSES OFFERED

**B.Sc** (M.S.Cs) (M.P.Cs) (M.E.Cs)

**B.B.A**

**B.Com** (Computers Applications) (General)

**M.Sc** (Mathematics) (Physics)

**WE HAVE :** ✦ Well Equipped Labs & Library ✦ Qualified & Experienced Faculty ✦ Well Furnished Classrooms ✦ Campus Placements

For Details contact office between *10.00 A.M. & 5.00 P.M*

**PRINCIPAL**